RNI.No.TELTEL/2000/00272

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam

ASHISH MEDIA SERVICES (AMS)

You can download news from our 'AMS News Agency'

Logon to our website and registar.

www.ashishmediaservices.blogspot.com

Contant No. :9247698676

# వుదయం

Simultaneously published from Hyderabad, Adilabad, Khammam, Karimnagar, Guntur & Warangal

**రిపోర్టర్లు కావలెను...**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తిగల, అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.

- సిరికొండ అగస్టిన్
BA. L.L.B., M.C.J.
వుదయం ఎడిటర్

సెల్: 9247698676

సంపుటి : 28 ‖ సంచిక :132 ‖ హైదరాబాద్ ‖ శుక్రవారం,జూన్ 20, 2025 ‖ VOODAYAM Telugu Daily ‖ వెల : రూ. 3.00 ‖ పేజీలు : 12


# కలహాల కమలం?



- ముందుకు సాగని కార్యాచరణ
- అధికార పీఠాన్ని దక్కించుకోవడమే టార్గెట్‌గా అడుగులు వేస్తున్న కమలదళం వ్యూహాలు అంతగా వర్కౌట్ అవ్వడం లేదా?
- కొత్త కొత్త కార్యక్రమాలతో ప్రజల్లోకి వెళ్లాలన్న ఆలోచనలు..
- కార్యరూపం దాల్చడంలో ఎదురు దెబ్బలు తగులుతున్నాయా?
- అందుకే ఇప్పుడు కాషాయ నేతలు సరికొత్త స్ట్రాటజీతో ప్రజల ముందుకు వస్తున్నారా?


హైదరాబాద్

తెలంగాణలో అధికార పీఠాన్ని దక్కించుకోవడమే టార్గెట్‌గా అడుగులు వేస్తున్న కమలదళం వ్యూహాలు అంతగా వర్కౌట్ అవ్వడం లేదా? కొత్త కొత్త కార్యక్రమాలతో ప్రజల్లోకి వెళ్లాలన్న ఆలోచనలు.. కార్యరూపం దాల్చడంలో ఎదురు దెబ్బలు తగులుతున్నాయా? అందుకే ఇప్పుడు కాషాయ నేతలు సరికొత్త స్ట్రాటజీతో ప్రజల ముందుకు వస్తున్నారా? అసలు తెలంగాణ బీజేపీలో ఏం జరుగుతుందో చూద్దాం. ప్రతి రోజు ప్రజలకు అందుబాటులో ఒక ప్రజా ప్రతినిధి. పులిని చూసి ఇంకేదో వాత పెట్టుకున్నట్టు ఉంది ప్రస్తుత బీజేపీ వ్యవహారం.. బీజేపీ భరోసా పేరుతో ప్రజలకు అండగా నిలవాలని.. ప్రజల నుంచి వారి సమస్యలపై ఫిర్యాదులు తీసుకోవడం మొదలుపెట్టింది. రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో ప్రతి రోజు ఒక ప్రజా ప్రతినిధి ప్రజలకు అందుబాటులో ఉంటూ.. ప్రజల నుంచి ఫిర్యాదులు సేకరించడం ప్రారంభించారు. దీనికి తగ్గట్టుగానే ఆ పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు. ఉదయనీ 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పార్టీ కార్యాలయంలో - మిగతా3లో




## 15 రోజుల్లోగా ఓటర్ ఐడీ కార్డుల డెలివరీ

- కార్డు(ఎపిక్)ను ఓటర్లకు చేరవేసే విషయంలో ఎన్నికల సంఘం కీలక నిర్ణయం
- ప్రస్తుతం ఈ కార్డుల డెలివరీకి నెల రోజులకుపైగా సమయం
- నూతన ప్రామాణిక నియమావళిని ఎన్నికల సంఘం రూపొందించింది.



## ఇంగ్లీషులో మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయి

- కేంద్ర మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు
- అటువంటి సమాజం ఏర్పడే రోజులు ఎంతో దూరంలో లేవు
- మన దేశ భాషలే మన సంస్కృతికి రత్నాలు
- మన భాషలే లేకుంటే మనం నిజమైన భారతీయులుగా ఉండలేం.



## అమెరికా వీసా ఓ 'ప్రివిలేజీ' మాత్రమే.. 'హక్కు' కాదు

- ఎవరైనా చట్టాన్ని ఉల్లంఘిస్తే ఆ వీసాను రద్దు చేసే అవకాశం
- భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం స్పష్టం చేసింది.
- స్టూడెంట్ లేదా పర్యటక వీసాపై వెళ్లేవారు మాదకద్రవ్యాలు తీసుకోవడం లేదా అమెరికా చట్టాలను ఉల్లంఘిస్తే భవిష్యత్తులో అమెరికా వీసాకు అనర్హులవుతారు

# బనకచర్లను అడ్డుకోండి

- తెలంగాణ ప్రయోజనాలకు విరుద్ధంగా ప్రాజెక్టు ప్రతిపాదన
- జీడబ్ల్యూడీటీ, రాష్ట్ర పునర్విభజన చట్టం ఉల్లంఘనలకు పాల్పడుతున్న ఆంధ్రప్రదేశ్
- గోదావరిలో 1000, కృష్ణాలో 500 టీఎంసీల జలాల వినియోగానికి బ్లాంకెట్ ఎన్‌వోసీ ఇవ్వండి
- తొలి నుంచి కూడా గోదావరి - బనకచర్ల ప్రాజెక్ట్‌ను తెలంగాణ ప్రభుత్వం వ్యతిరేకిస్తూ వస్తోంది
- బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణం జరిగితే తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతుంది
- కేంద్రమంత్రి సీఆర్ పాటిల్‌ను కలిసిన సీఎం రేవంత్



న్యూఢిల్లీ

ఢిల్లీ కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో తెలంగాణ ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గురువారం భేటీ అయ్యారు. గోదావరి బనకచర్ల అనుసంధాన ప్రాజెక్ట్‌పై ఫిర్యాదు చేయనున్నారు. బనకచర్ల విషయంలో ఏపీ ప్రభుత్వం ముందుకు వెళ్లకుండా కట్టడి చేయాలని అని కోరనున్నారు. గోదావరి - బనకచర్ల లింకు ప్రాజెక్టుకు సంబంధించిన ఫీజుబులిటీ రిపోర్టును తక్షణమే తిరస్కరించాల్సిందిగా కేంద్ర మంత్రికి మంత్రి ఉత్తమ్ లేఖ రాసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ అడ్డుకోవడంతో పాటు ప్రాజెక్టుకు సంబంధించిన టెండర్లు నిలువరించాలని కేంద్రానికి తెలంగాణ సీఎం, మంత్రి ఉత్తమ్ విజ్ఞప్తి చేయనున్నారు. ఈ సమావేశానికి తెలంగాణ అధికారులు, ఎంపీలు మల్లు రవి, రఘువీర్ రెడ్డి హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలకు విరుద్ధంగా - మిగతా3లో



## నీళ్ల విషయంలో రేవంత్‌రెడ్డికి బాధ్యతలేదు

- తెలంగాణకు ద్రోహం చేస్తోన్న రేవంత్‌రెడ్డిని ఏం చేసినా తప్పు లేదు
- తెలంగాణకు నీళ్ల విషయంలో రేవంత్‌రెడ్డిది బాధ్యతారాహిత్యమే
- రేవంత్‌రెడ్డి లెక్క తాము అడ్డదారిలో రాలేదు.. ఉద్యమం నుంచి వచ్చిన వాళ్లం
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణకు ద్రోహం చేస్తోన్న రేవంత్‌రెడ్డిని ఏం చేసినా తప్పు లేదని అన్నారు. తెలంగాణకు నీళ్ల - మిగతా3లో

## రాహుల్ ఒత్తిడితోనే కేంద్రం కులగణనకు అంగీకరించింది



- రాబోయే తరానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ దిక్సూచి
- రాహుల్‌గాంధీ ఆలోచన మేరకే కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం తెలంగాణలో సీఎం రేవంత్‌రెడ్డి సర్కారు కులగణన చేసింది
- మంత్రి పొన్నం ప్రభాకర్



## ఐటీ ఉద్యోగుల నెత్తిన మరో పిడుగు?!

- త్వరలో ఐటీ రంగంలో పనిగంటలు పెరుగుతున్నట్లు తెలుస్తోంది
- ఆ దిశగా సిలికాన్ వ్యాలీ ఆఫ్ ఇండియా బెంగళూరులో తొలి అడుగు
- ఐటీ సెక్టార్‌లో పని గంటలను పెంచే యోచనలో కర్ణాటక ప్రభుత్వం?

## సాగు యోగ్యమైన భూములన్నింటికీ రైతు భరోసా

- ఐదు ఎకరాల వరకు ఉన్న 4.43లక్షల వేల మందికి రైతుభరోసా నిధులు జమ
- రాష్ట్రవ్యాప్తంగా 19.82 లక్షల ఎకరాలకు రూ.1,189.43 కోట్లు జమ
- ఎకరాలతో సంబంధం లేకుండా సాగు యోగ్యమైన అన్ని భూములకు రైతు భరోసా సాయం
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



హైదరాబాద్

అన్నదాతల ఖాతాల్లో రైతుభరోసా నిధుల జమ కొనసాగుతోంది. ఇవాళ ఐదు ఎకరాల వరకు ఉన్న 4.43లక్షల వేల మందికి రైతుభరోసా నిధులు జమ చేసినట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 19.82 లక్షల ఎకరాలకు రూ.1,189.43 కోట్లు ఇవాళ జమ చేసినట్లు చెప్పారు. తొమ్మిది రోజుల్లో అర్హులైన రైతులందరికీ రైతుభరోసా వేసే లక్ష్యంతో నిధులు విడుదల చేస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఇప్పటి వరకు 62 లక్షల 47వేల మంది రైతులకు ఒక కోటి 6 లక్షల ఎకరాలకు - మిగతా3లో

# సంపాదకీయం

## మొబైల్ యాప్‌లతో జ్ఞానార్జన

స్మార్ట్‌ఫోన్లు ఒకప్పుడు పుస్తకాలంత సర్వసాధారణంగా మారిన ఈ యుగంలో, మొబైల్ లైబ్రరీ యాప్‌లు ఒక శక్తివంతమైన మార్పుగా ఆవిర్భవించాయి. జ్ఞానసంపదను నేరుగా మన జేబుల్లోకి తీసుకొస్తున్నాయి. ఈ డిజిటల్ వేదికలు ఎప్పుడైనా, ఎక్కడైనా యాక్సెస్ చేయగలిగే సామర్థ్యంతో ఉన్నాయి. మనం సాహిత్యం, పరిశోధన లేదా ఏ ఇతర అభ్యాసంతో ఎలా సంబంధం కలిగి ఉంటామో అలాగే మార్చివేస్తున్నాయి. ఇకపై లైబ్రరీ అనే స్వరూపం, ఉనికి భౌతిక గోడలకు మాత్రమే పరిమితం కాకుండా, ఒక్క ట్యాప్‌తో ఎనలేని పుస్తకాలు, ఆడియో బుక్‌లు, అనేక విద్యా సంబంధిత వనరులను పాఠకులు అన్వేషించవచ్చు. ఈ సాంకేతికత, సాహిత్య సమ్మేళనం కేవలం సౌలభ్యం మాత్రమే కాదు. ఇది జ్ఞానానికి ప్రజాస్వామ్య యాక్సెస్‌ను ప్రోత్సహించే లక్షణం. జీవితకాల అభ్యాస సంస్కృతిని పెంపొందించే విప్లవం. మొబైల్ లైబ్రరీ యాప్‌ల ఆకర్షణ, వాటి అసమానమైన యాక్సెసిబిలిటీలో ఉంది. సాంప్రదాయ లైబ్రరీలు నిర్దిష్ట పని గంటలు, ప్రత్యేక స్థలాలలో పనిచేస్తాయి. కానీ ఈ యాప్‌లు 24/7 అందుబాటులో ఉంటాయి. బిజీగా ఉన్న ప్రొఫెషనల్స్, విద్యార్థులు, పరిశోధకులు, సాధారణ రీడర్స్ రాత్రి, పగలు సమయంలో చదివే వారి షెడ్యూళ్లకు అనుగుణంగా ఎప్పుడంటే అప్పుడు అందుబాటులో ఉంటాయి. రద్దీగా ఉన్న రైలులో ప్రయాణిస్తున్నా లేదా డాక్టర్ కార్యాలయంలో వేచి ఉన్నా, ఒక లైబ్రరీ యాప్ ఖాళీ క్షణాలను జ్ఞాన సమృద్ధి అవకాశాలుగా మార్చగలదు. ఉదాహరణకు, ఓవర్‌డ్రైవ్ అభివృద్ధి చేసిన 'లిబ్బీ యాప్', స్థానిక పబ్లిక్ లైబ్రరీ కార్డ్‌తో ఈ-బుక్‌లు, ఆడియోబుక్‌లను అరువుగా తీసుకోవడానికి అనుమతిస్తుంది. న్యూయార్క్‌లోని ఒక పాఠకుడు సబ్‌వేలో ప్రయాణిస్తూ 'చిమమండా ఎన్‌గోజీ అడిచీ' నవలను చదవగలడు, అదే సమయంలో భారతదేశంలోని గ్రామీణ ప్రాంతంలోని ఒక విద్యార్థి తన ఫోన్‌లో విద్యా జర్నల్‌లను యాక్సెస్ చేయగలడు. భౌగోళిక, ఆర్థిక అంతరాలను తగ్గిస్తూ సాధారణ సౌలభ్యానికి మించి, మొబైల్ లైబ్రరీ యాప్‌లు భౌతిక లైబ్రరీల సేకరణలకు సమానమైన, కొన్ని సార్లు వాటిని అధిగమించే విస్తృత వనరులను అందిస్తాయి.

'హూప్లా', 'స్క్రిబ్డ్' వంటి ప్లాట్ ఫారమ్‌లు బెస్ట్‌సెల్లర్‌లనుండి అస్పష్టమైన విద్యాగ్రంథాల వరకు 'కామిక్స్', 'షీట్ మ్యూజిక్', 'పాడ్‌కాస్ట్‌ల'తో సహా మిలియన్ల కొద్దీ శీర్షికలను అందిస్తాయి. ఈ వైవిధ్యం విభిన్న ఆసక్తులు, అభ్యాస శైలులను తీరుస్తుంది. సాధారణ పాఠకుల నుండి పరిశోధకుల వరకు అందరికీ విలువైనది ఏది కావాలో దానిని అడిగిందే తడవుగా 'అక్షయ పాత్ర లా అందిస్తుంది. ఉదాహరణకు చరిత్ర పరీక్షకు సిద్ధమవుతున్న ఒక ఉన్నత పాఠశాల విద్యార్థి జోస్టర్ యాప్ ద్వారా ప్రాథమిక మూల డాక్యుమెంట్‌లను డౌన్‌లోడ్ చేయగలడు. అదే సమయంలో ఒక తల్లిదండ్రులు లాంగ్ డ్రైవ్ సమయంలో తమ బిడ్డను అలరించడానికి 'లిబ్బీ'పై పిల్లల ఆడియోబుక్‌ను స్ట్రీమ్ చేయవచ్చు. అందుబాటులో ఉన్న కంటెంట్ విస్తృత సమగ్రతను ప్రోత్సహిస్తుంది. ఈ యాప్‌లను విద్య, వినోదానికి అనివార్య సాధనాలుగా మారుస్తుంది. అంతేకాకుండా మొబైల్ లైబ్రరీ యాప్‌లు భౌతిక పుస్తకాలు అందించలేని ఫీచర్ల ద్వారా చదివే అనుభవాన్ని మెరుగుపరుస్తాయి.

అనుకూలీకరించదగిన టెక్ట్ సైజులు, సర్దుబాటు చేయగల బ్యాక్‌గ్రౌండ్ రంగులు, అంతర్నిర్మిత నిఘంటువులు దృష్టి లోపం లేదా భాషా అడెక్కులు ఉన్న పాఠకులకు యాక్సెసిబిలిటీని ప్రోత్సహిస్తాయి. 'కిండిల్', 'గూగుల్ ప్లే బుక్స్' వంటి యాప్‌లు పాఠకుల అభిరుచులకు తగిన భాగాలను హైలైట్ చేయడానికి, నోట్స్ తీసుకోవడానికి, వారి పురోగతిని ఫోన్, ట్యాబ్ లేదా ఈ-రీడర్‌లలో సమకాలీకరించడానికి అనుమతిస్తాయి. సజావుగా చదివే అనుభవాన్ని సృష్టిస్తాయి. ఆడియోబుక్ ఫీచర్లు, 'వేరియబుల్ ప్లేబ్యాక్ స్పీడ్' (Variable playback speed)ల వంటివి. వినియోగదారులు తమ సొంత వేగంతో కంటెంట్‌ను ఆస్వాదించడానికి అనుమతిస్తాయి. ఈ ఆవిష్కరణలు చదవడాన్ని మరింత ఆకర్షణీయంగా మార్చడమే కాక, ఆధునిక వినియోగదారుల వేగవంతమైన, బహుళ-పనుల జీవనశైలిని కూడా సమన్వయం చేస్తాయి. అయితే, మొబైల్ లైబ్రరీ యాప్‌ల ఆవిర్భావం సవాళ్ల లేకుండా లేదు. డిజిటల్ డివైడ్‌లు ఇప్పటికీ ఉన్నాయి. చాలా మంది, ముఖ్యంగా సేవలు అందని ప్రాంతాలలో, నమ్మదగిన ఇంటర్నెట్ లేదా అనుకూల పరికరాలకు యాక్సెస్ లేకపోవడం ఒక సమస్య. అదనంగా, కొన్ని యాప్‌లు వినియోగదారు సమాచారాన్ని సేకరించడం వల్ల డేటా గోప్యత గురించి ఆందోళనలు ఉన్నాయి. ఈ సౌకర్యం కొన్ని సందర్భాలలో దుర్వినియోగం కావచ్చు. లైబ్రరీలు అలాగే యాప్ డెవలపర్‌లు సమాన యాక్సెస్‌ను ప్రోత్సహించడం, పారదర్శక గోప్యతా విధానాలను అమలు చేయడం ద్వారా ఈ సమస్యలను పరిష్కరించాలి. ఈ అడ్డంకులు ఉన్నప్పటికీ, మొబైల్ లైబ్రరీ యాప్‌లు సంఘాలను సాధికారపరచే సామర్థ్యం అసాధారణమైనది. 'వరల్డ్‌రీడర్' వంటి కార్యక్రమాలు, తక్కువ- ఆదాయ దేశాలలో పిల్లలకు ఉచిత ఈ-బుక్‌లను అందించడం ద్వారా, భౌతిక లైబ్రరీలు అరుదుగా ఉన్న ప్రాంతాలలో సాక్షరత, విద్యను పెంపొందించడం ద్వారా జీవితాలను మార్చగలవు. మొబైల్ లైబ్రరీ యాప్‌ల సాంస్కృతిక ప్రభావం వ్యక్తిగత పాఠకులను అధిగమిస్తుంది.

జ్ఞానాన్ని సార్వత్రికంగా యాక్సెస్ చేయగలిగేలా చేయడం ద్వారా, ఈ యాప్‌లు విద్య, ప్రచురణలలో సాంప్రదాయ గేట్ కీపింగ్‌ను సవాలు చేస్తాయి. అవి అట్టడుగు స్వరాలను సాధికార పరుస్తాయి, స్వీయ-ప్రచురిత రచయితలకు, అలాగే ఓపెన్- యాక్సెస్ విద్యా రచనలకు వేదికలను అందిస్తాయి. ఇవి బుక్‌స్టోర్ షెల్ఫ్‌లకు ఎప్పటికీ చేరకపోవచ్చు. ఒక గ్రామంలోని రచయిత వాట్‌ప్యాడ్‌పై తమ కథను ప్రచురించి, ప్రపంచవ్యాప్త ప్రేక్షకులను చేరుకోవచ్చు, అదే సమయంలో ఒక పరిశోధకుడు రీసెర్చ్ గేట్‌పై తమ ఆవిష్కరణలను పంచుకోవడం ద్వారా అంతర్జాతీయ సహకారాన్ని ప్రేరేపించవచ్చు. కంటెంట్ సృష్టి, వినియోగం ఈ ప్రజాస్వామ్యీకరణ సాహిత్య దృశ్యాన్ని మార్చివేస్తోంది. మరింత సమగ్రమైన పరస్పర సంబంధిత ప్రపంచాన్ని పెంపొందిస్తోంది.

# సేవా ముసుగులో ఆర్థిక దోపిడీ

విద్య, వైద్యం అందించడంలో తీవ్రమైన అసమానతలు ఉన్నాయి. ప్రభుత్వ -ప్రైవేటు, ప్రభుత్వ- ప్రభుత్వ, ప్రైవేట్ -ప్రైవేట్ విద్య, వైద్య సంస్థల మధ్య నిర్వహణలో, ఏర్పాట్లలో స్పష్టమైన తేడాలు, అసమానతలున్నాయి. నవోదయ విద్యాలయాలు, ఎస్‌సి, ఎస్‌టి గురుకుల విద్యాలయాలు, సైనిక పాఠశాలలు, రైల్వే పాఠశాలలు, సింగరేణి పాఠశాలలు, కేంద్రీయ విద్యాలయాలు, ఎయిడెడ్ పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలలు, జిల్లా పరిషత్ సెకండరీ స్కూల్స్, మున్సిపల్ స్కూల్స్, ప్రభుత్వ పబ్లిక్ స్కూల్స్, కస్తూరీభా బాలికల స్కూల్స్, గిరిజన ఆశ్రమ పాఠశాలలు, సక్సెస్ స్కూల్స్, మోడల్ స్కూల్స్, మండల పరిషత్ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు, క్రైస్తవ మిషనరీ స్కూల్స్, ముస్లిం మైనారిటీ విద్యా సంస్థలు, ప్రైవేట్, కార్పొరేట్ తెలుగు, ఇంగ్లీష్ మీడియం స్కూల్స్ తదితర ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల నిర్మాణంలో, నిర్వహణలో నెలకొన్న అసమానతలకు ప్రత్యక్ష ఉదాహరణలు. నవోదయ పాఠశాలల పట్ల ఉన్న నమ్మకం, విశ్వాసం జిల్లా పరిషత్ పాఠశాలలపై లేదు. నిర్మాణంతోపాటు, నిర్వాహణాపరమైన లోపాలే దీనికి ప్రధాన కారణం.

ప్రభుత్వ, ప్రైవేట్, కార్పొరేట్ విద్య-, వైద్య సంస్థల నిర్మాణం, నిర్వహణలో వ్యత్యాసం తీవ్ర స్థాయిలో ఉంది. విద్య, వైద్య రంగాలలో ప్రైవేట్ కార్పొరేట్ యాజమాన్యాలు ఆడిందే ఆట పాడిందే పాట. వీళ్ళకు ప్రజాస్వామిక విలువలు, మానవత విలువలు ఏమీ పట్టవు. ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించరు. విద్య, -వైద్యాన్ని సేవలుగా కాకుండా వ్యాపారంగా నిర్వహించడమే వీరి ప్రధాన లక్ష్యం. విద్య, -వైద్యాన్ని కొనడం, -అమ్మడం ద్వారా కోట్ల రూపాయలు గడించి విద్య, వైద్య వ్యాపార సామ్రాజ్యాన్ని ప్రాంతాలుగా విస్తరించడమే వీరి ప్రధాన ఆశయం. వీరి దృష్టిలో మనీ సంబంధాలే తప్ప మానవ సంబంధాలు ఉండవు. సేవా ముసుగులో ప్రైవేట్- కార్పొరేట్ శక్తులు కొనసాగిస్తున్న ఆర్థిక దోపిడీకి అంతు లేదు. ప్రజాప్రతినిధులను, ప్రభుత్వాలను ప్రభావితం చేస్తూ తమ దోపిడీ మార్గాలను విస్తరించుకుంటూ పదిలపరుచుకుంటున్నారు.


ప్రైవేట్ -కార్పొరేట్ విద్య-,(Private -Corporate Education) వైద్య సంస్థల్లో పని చేసే ఉపాధ్యాయులకు, వైద్యులకు, ఇతర సిబ్బందికి జీతభత్యాలు ప్రభుత్వ సిబ్బందితో పోల్చుకుంటే చాలా తక్కువ. ప్రైవేట్, కార్పొరేట్ విద్య-, వైద్య సంస్థల యాజమాన్యాలు ప్రజలనుండి ఆర్థిక దోపిడీ, సిబ్బంది నుండి శ్రమదోపిడీ నిరాటంకంగా కొనసాగిస్తూ అక్రమ లాభాలను తిరిగి పెట్టుబడిగా పెడుతూ హైటెక్ ప్రచారంతో బహుళ అంతస్థులతో ప్రజలను మురిపిస్తున్నారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్య-, వైద్య సంస్థల్లో అందరూ అనుకుంటున్నట్లు అంతా బాగుందనేది కూడా ఒక భ్రమ మాత్రమే. ప్రైవేట్-, కార్పొరేట్ యాజమాన్యాలు పిఆర్‌ఓ (దళారులు)లను నియమించుకొని అన్ని గ్రామాలలో తిప్పుతూ విద్యలో రాణిస్తున్న మెరికల్లాంటి విద్యార్థుల జాబితాను సేకరించి డబ్బు, ఉచిత చదువు, భోజనం, వసతి వంటి ప్రలోభాలకు గురిచేస్తూ తమ విద్యా సంస్థలో చేర్చుకుంటున్నారు. ఆ విద్యార్థులు సాధించిన విజయాలను తమ విద్యా సంస్థ సాధించిన విజయాలుగా ప్రచారం చేసుకుంటున్నారు.

తల్లి దండ్రులను, విద్యార్థులను, ప్రజలను భ్రమల్లో ముంచుతున్నారు. అప్పటి వరకు విద్యార్థులను తీర్చిదిద్దేందుకు అనేక రకాలుగా శ్రమపడిన ప్రభుత్వ విద్యా సంస్థలను, అక్కడి ఉపాధ్యాయులను అవహేళనకు గురి చేస్తున్నారు. ప్రతి సంవత్సరం మొదటి, ద్వితీయ శ్రేణి విద్యార్థులను ప్రైవేట్ -కార్పొరేట్ యాజమాన్యాలు కొనుగోలు చేయగా, తృతీయ శ్రేణి విద్యార్థులే ప్రభుత్వ పాఠశాలల్లో మిగులుతున్నారు. తృతీయ శ్రేణి విద్యార్థుల ఫలితాలే వాస్తవ ఫలితాలుగా భావించే ప్రజలు ప్రభుత్వ విద్యా సంస్థలపట్ల పెదవి విరుస్తున్నారు. ఎస్ఎస్‌సి, ఇంటర్‌లో కొన్ని కార్పొరేట్ విద్యా సంస్థల్లో విజయాలు సాధించిన విద్యార్థుల పూర్వచదువు వివరాలను సేకరిస్తే వాస్తవాలు తేటతెల్లమవుతాయి. ప్రైవేట్, -కార్పొరేట్ యాజమాన్యాల జిమ్మిక్కులు బట్టబయలవుతాయి. ప్రభుత్వ ఉపాధ్యాయుల శ్రమవిజయాలు కార్పొరేట్ యాజమాన్యాల వశమవుతున్నాయి.

ఈ కారణంచేత నిరంతరం అంకిత భావంతో కష్టపడి పని చేస్తున్న కొందరు ప్రభుత్వ ఉపాధ్యాయుల కృషి, పట్టుదల కుదేలవుతున్నది. ఈ మొత్తం తతంగంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు, -విద్యా సంస్థలు చేయని నేరానికి శిక్ష అనుభవిస్తూ ప్రజలకు దూరమవుతున్న సందర్భం కనపడుతున్నది. విద్య-, వైద్య రంగాలో విచ్చలవిడిగా ప్రైవేట్-, కార్పొరేట్ యాజమాన్యాలు వచ్చి చేరిన తర్వాతే ఈ పరిణామం చోటుచేసుకున్నది. ప్రాథమిక దశ నుండి సాధారణ విద్యార్థులను మెరిట్ విద్యార్థులుగా తీర్చిదిద్దడం ప్రభుత్వ ఉపాధ్యాయుల వంతు కాగా, మెరిట్ విద్యార్థులను ఆశలు ఎర చూపి తమ విద్యాసంస్థల్లో చేర్చుకొని, వారి ద్వారా వచ్చిన విజయాలను తమ విజయాలుగా ప్రచారం చేసుకుంటూ గొప్పలు చెప్పుకోవడం ప్రైవేట్, -కార్పొరేట్ యాజమాన్యాల వంతుగా మారింది. ఈ తంతు 1990 దశకం నుండి ప్రారంభమైంది. కార్పొరేట్ విద్య, వైద్య సంస్థల అధిపతులు ప్రజాప్రతినిధులుగా, ప్రభుత్వ పెద్దలుగా మారడం దుష్పరిణామం. చాలా వరకు ప్రైవేట్-, కార్పొరేట్ సంస్థలు సరైన అనుభవం గాని, అర్హతలు గాని లేని వారితో నిర్వహిస్తున్నారు. అన్ని రకాల వసతులు, సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ప్రభుత్వానికి రికార్డులు నివేదిస్తారు. వాస్తవానికి చాలా ప్రైవేట్ -కార్పొరేట్ విద్య, వైద్య సంస్థల్లో సరైన మౌళిక వసతులు లేవనేది యదార్థం. ఇదే సందర్భంలో కొందరు ప్రభుత్వ ఉపాధ్యాయులు బాధ్యతలు విస్మరిస్తున్నారనేది వాస్తవం. నవోదయ విద్యాలయాల్లో చేర్పించడానికి పోటీపడుతున్న తల్లిదండ్రులు ఇతర ప్రభుత్వ విద్యా సంస్థల్లో చేర్పించడానికి ఎందుకు విముఖత వ్యక్తం చేస్తున్నారనేది ఆలోచించవలసిన విషయం. ఈ రెండు విద్యాసంస్థలను ప్రభుత్వమే నిర్వహిస్తున్నది. కాని ఒకే విధంగా నిర్వహించడం లేదు. ఉపాధ్యాయులు తప్ప మిగతా అన్నింటిలో తీవ్రమైన వ్యత్యాసం వుంది. సొసైటీల రూపంలో విద్య, వైద్య రంగాలలోకి ప్రైవేట్-, కార్పొరేట్ శక్తులు ప్రవేశించాయి.

సొసైటీలను అడ్డం పెట్టుకొని అనేక రాయితీలు, మినహాయింపులు ప్రభుత్వం నుండి పొందుతున్నారు. విచ్చలవిడిగా, పెద్ద మొత్తంలో విద్యార్థుల నుండి అనేక రకాలుగా ఫీజులు వసూలు చేస్తున్నారు. ఫీజుల రూపంలో నిర్వహిస్తున్న ఆర్థిక లావాదేవీలకు సంబంధించి ప్రభుత్వానికి ఎలాంటి సమాచారం ఉండదు. ఫీజుల నిర్ణయం, వసూలులో ప్రైవేట్, -కార్పొరేట్ యాజమాన్యాలదే అంతిమ నిర్ణయం. ప్రభుత్వ నియమ నిబంధనలు ఉన్నప్పటికీ వాటిని పాటించిన దాఖలాలు లేవు. నేడు సమాజంలో పేద, అతి పేద, దిగువ మధ్య తరగతి, ఎగువ మధ్య తరగతి, ధనిక, అతి ధనిక వర్గాలుగా ప్రజలు విడిపోయి ఉన్నారు. వారివారి ఆర్థిక- సామాజిక స్థితిగతులను బట్టి విద్య, -వైద్య సదుపాయాలు అందుతున్నాయి. అందరికీ మెరుగైన, నాణ్యమైన, ఒకే విధమైన విద్య, -వైద్య సదుపాయాలు మాత్రం అందడం లేదు. ఇది భారత రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం.

# విప్లవకారుడు గయా ప్రసాద్




ఎందరో వీరుల త్యాగఫలం మనం నేడు అనుభవిస్తున్న స్వాతంత్ర్యం. భారత దేశ స్వాతంత్ర పోరాటంలో ఎంతోమంది విప్లవ వీరులు మరిచి పోలేని, వెల కట్టలేని త్యాగాలు చేశారు. ఆలాంటి వారిలో భారతీయ స్వాతంత్ర్య సమరంలో చురుకుగా పాలుపంచుకున్న భారతీయ విప్లవకారుడు గయా ప్రసాద్ ఎన్నదగిన వాడు. ఆయన గురించి నేటి తరానికి పెద్దగా తెలియక పోవడం శోచనీ యం. గయాప్రసాద్ కటియార్ (20 జూన్ 1900 10 ఫిబ్రవరి 1993) "హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్"కు చెందిన విప్లవ వీరుడు. ఆయన 1900, జూన్ 20వ తేదీన నందరాణి, మౌజీరామ్ దంపతులకు కాన్పూర్ జిల్లా బిల్హౌర్ తాలూకా జగదీష్ పూర్ గ్రామంలో జన్మించాడు. ఉన్నత పాఠశాల విద్య తర్వాత ఇతడు కాన్పూర్లో మెడిసినల్ ప్రాక్టీస్ కోర్సులో చేరాడు. తర్వాత ఆర్య సమాజంలో చేరాడు. హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసి యేషన్ (హెచ్.ఆర్.ఎస్.ఎ)కు చెందిన ఇతర విప్లవ కారుల వలె ఆయన కూడా 1921లో సహాయ నిరాకరణ ఉద్యమంలో పాల్గొన్నాడు. 1926లో భగత్ సింగ్, రాజ్ గురులు హోళీ పండగ సందర్భంగా జగదీషాపూర్ వచ్చినప్పుడు వారితో ఆయనకు గట్టి అనుబంధం ఏర్పడింది. ఆయన విప్లవ పార్టీ బాంబులు తయారీ కారులకు చోటు కల్పించడం ముఖ్య మైన చర్యగా ఉండేది. ఆయన ఒక మారుపేరుతో వైద్య శాలను ప్రారంభించేవాడు. ఇతర విప్లవ కారులు ఆయన వైద్యశాలలో పనివారుగా నటించేవారు. ఆ వైద్యశాలలో రహస్యంగా బాంబులు తయారటయ్యేవి. ఆ సందర్భంగా రసాయనాల నుండి వచ్చే వాసనను మందులు తయారు చేయడంవల్ల వచ్చిందిగా చుట్టుపక్కల వారు భావించేవారు. డాక్టర్ బి.ఎస్.నిగం అనే మారు పేరుతో ఆయన ఫిరోజ్పూర్లోని తూరి బజార్లో 1928 ఆగస్ట్ 10 నుండి, 1929 ఫిబ్రవరి 9 వరకూ ఒక ఆసుపత్రి ముసుగులో బాంబుల కారా?నా నడిపాడు. దీనిలో శివ్ వర్మ అనే విప్లవకారుడు రామానారాయణ్ కపూర్ పేరుతో, మహావీర్ సింగ్ ప్రతాప్ సింగ్ పేరుతో, చంద్రశేఖర్ ఆజాద్ పండిత్ జీ పేరుతో, సుఖదేవ్ బలేజర్ పేరుతో, జయదేవ్ అనే విప్లవకారుడు గోపాల్ అనే మారు పేరుతో పనిచేసేవారు. పోలీసుల నిఘా చర్యలు అధికం కావడంతో తమ స్థావరాన్ని పరహస్పూరు మార్చారు. ఇన్ఫార్మర్ అయిన ఫిరోజ్పూర్ నివాసి కాలూరాం అనే మంగలి స్వంతపని మీద షరహన్పూర్ వచ్చి అక్కడ డాక్టర్ నిగమ్‌టను చూసి, గయా ప్రసాద్ గుర్తించి స్థానిక పోలీసులకు ఈ విషయం తెలియ జేశాడు. 1929, మే 13న పోలీ సులు చౌబే పరి ష్ ప్రాంతంలోని వీరి స్థావరంపై దాడి చేసి శివ్ వర్మ, జయదేవ్ కపూర్లను అరెస్ట్ చేశారు. కాన్పూరుకు వెళ్ళిన గయాప్రసాద్ నిధులు సమకూర్చుకోలేక 1929 మే 15న షహ రన్ పూర్కు తిరిగి వచ్చాటడ. అయితే పోలీసులు చుట్టుముట్టి క్షణాలలో ఆయన చేతికి బేడీలు తగిలించారు. ఆయనను పోలీస్ స్టేషన్కు తరలించే సమయంలో గయాప్రసాద్ తన జేబులోని ఒక కాగితంలో కాకోరీ కుట్ర కేసులో నిందితులు తరఫున వాదించిన లక్నో న్యాయ వాదులు చంద్రభాను గుప్త, మోహన్లాల్ సక్సేనాల పేర్లు ఉండటాన్ని గుర్తు చేసుకుని ఆ కాగితాన్ని ఉండ చుట్టుకుని నోటిలో పెట్టుకుని మ్రింగడానికి ప్రయత్నించాడు. అది గొంతులో అడ్డం పడి విపరీతంగా దగ్గు వచ్చింది. నీరు కావాలని కానిస్టేబులు సంజ్ఞ చేసి నీటితో పాటు ఆ కాగితాన్ని మ్రింగివేశాడు. ఆయనను ఇతర హెచ్.ఆర్.ఎస్.ఎ విప్లవకారులతో కలిపి లాహోర్ తరలించారు. అక్కడ ఆయన నిరాహారదీక్ష చేపట్టాడు. లాహోర్ కుట్ర కేసులో విచారించి జీవిత ఖైదును విధించి అండమాన్ సెల్యులార్ జైలుకు తరలించారు. ఆ జైలులో ఖైదీల పట్ల చూపుతున్న అమానవీయ చర్యలకు నిరసనగా ఆయన అక్కడ కూడా 46 రోజుల పాటు నిరాహారదీక్ష చేశాడు. ఆయన హెచ్.ఆర్.ఎస్.ఎ. సహచరుడు మహావీర్ సింగ్ ఈ సమ్మెలో మరణించాడు. దానితో ఆయనను ఆ జైలు నుండి తరలించారు. మళ్ళీ 1937లో ఆయనను సెల్యులార్ జైలుకు పంపారు. చివరకు 1946లో విడుదల చేశారు. స్వాతంత్ర్యానంతరం కూడా తన విప్లవ ధోరణితో రైతుల, కార్మికుల పక్షాన పోరాడాడు. ఫలితంగా 1958లో 6 నెలలపాటు, మళ్ళీ 1966-68లో ఒకటిన్నర సంవత్సరాలు జైలు జీవితం గడిపాడు. ఆయన 1993, ఫిబ్రవరి 10వ తేదీన మరణించాడు. ఆయన జ్ఞాపకార్థం 2016, డిసెంబర్ 26వ తేదీన భారత తపాలాశాఖ ఒక స్మారక తపాలాబిళ్ళను, ఫస్ట్ డే కవర్‌ను విడుదల చేసింది. 2002లో విడుదలైన "ది లెజెండ్ ఆఫ్ భగత్ సింగ్" అనే సినిమాలో ఆయన పాత్రను నీరజ్ షా పోషించాడు.

రామ కిష్టయ్య సంగన భట్ల...

# శరణార్థులకు జీవించే హక్కులు లేదా?

ప్రతి సంవత్సరం జూన్ 20న ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే అంతర్జాతీయ శరణార్థుల దినోత్సవం, మానవాళికి సానుభూతి పాఠం నేర్పించే సందర్భం. యుద్ధాలు, మత, జాతి వివక్ష, రాజకీయ హింస, లేదా ప్రకృతి విపత్తుల కారణంగా తమ స్వస్థలాలను విడిచి, జీవన రక్షణ కోసం అన్యదేశాల్లో ఆశ్రయం పొందుతున్న కోట్లాది మంది శరణార్థుల బాధలను గుర్తించడానికి, వారి హక్కులను సమర్థించడానికి, ప్రపంచాన్ని కలుపుకొనే నిబద్ధతకు ఇది గుర్తింపు సూచిక. శరణార్థులు తమకు ఉన్న అన్నిటినీ కోల్పోయిన వారు - ఇల్లు, ఉపాధి, కుటుంబం, దేశం, గౌరవం. కానీ వారు కోల్పోని ముఖ్యమైన గుణం ధైర్యం. అదే ధైర్యం, స్థైర్యం ప్రపంచాన్ని నిశ్శబ్దంగా కదిలిస్తుంది. వారి జీవితాలకు మద్దతుగా నిలబడే ప్రయత్నం చేయడమే ఈ దినోత్సవం యొక్క అసలైన లక్ష్యం. ఈ దినోత్సవాన్ని ఐక్యరాజ్య సమితి 2000లో అధికారికంగా గుర్తించింది.

1951 శరణార్థుల ఒప్పందానికి 50 ఏళ్ళు పూర్తైన సందర్భంలో ప్రారంభమై, 2001 నుండి ప్రతి సంవత్సరం విశేషంగా నిర్వహించ బడుతోంది. ప్రతీ ఏడాది ఒక థీమ్ ఆధారంగా శరణార్థుల సమస్యలపై దృష్టి కేంద్రీకరిస్తూ, నూతన ఆలోచనలకు వేదికవుతోంది. 2025 సంవత్సరానికి ఎన్నికైన నినాదం Hope Away From Home: A world where refugees are always included. ఈ నినాదం శరణార్థులు తాత్కాలిక బాధితులు కాదని, శాశ్వత సమాజ భాగస్వాములని, వారికీ సమాన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని వివరిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా 12 కోట్లకు పైగా శరణార్థులు, అంతర్గత వలస దారులు, దేశ విహీనులు ఉన్నారని ఐక్యరాజ్య సమితి శరణార్థుల సంస్థ 2024 నివేదిక వెల్లడించింది. సిరియా, ఆఫ్ఘనిస్తాన్, మయన్మార్, ఉక్రెయిన్, సూడాన్, సోమాలియా వంటి దేశాల్లో సంక్షోభాలు తీవ్రంగా ఉండటంతో లక్షలాది మంది నిరాశ్రయులయ్యారు. వారిలో చాలామంది పిల్లలు, మహిళలు, వృద్ధులు - ప్రాథమిక హక్కుల కంటే జీవిత హక్కు కోసం పోరాడుతున్న వారే. ఈ శరణార్థులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు - సురక్షిత నివాసం లేకపోవడం, ఆహార, నీరు, వైద్య సేవల కొరత, విద్యా రాహిత్యం, ఉపాధి అవకాశాల లేమి, మానసిక ఒత్తిడి, మరియు కొన్ని సందర్భాల్లో నిర్దాక్షిణ్యమైన వివక్ష. వలసలో ప్రాణాలు కోల్పోయిన వారు వేలల్లో. సముద్రం దాటి బోట్లలో ప్రాణాలతో పయనించే వారు - మనిషి బతుకు విలువను ప్రశ్నించే నిదర్శనాలు. అంతర్జాతీయ చట్టాల ప్రకారం, శరణార్థులకు ఆశ్రయం, ఆహారం, ఆరోగ్యం, విద్య, తమ దేశానికి తిరిగి వెళ్లే స్వేచ్ఛ వంటి హక్కులు ఉన్నాయి. కానీ వాటి అమలులోని అసమానతలు, అనేక సందర్భాల్లో రాజ్యాల రాజకీయాలకు అనుగుణంగా మారుతుండటం గమనార్హం. భారతదేశం 1951 ఒప్పందానికి అధికారికంగా సంతకం చేయక పోయినా, వాస్తవానికి శరణార్థుల పట్ల అత్యంత ఉదారంగా వ్యవహరించిన దేశాల్లో ఒకటిగా నిలిచింది. టిబెటీయులు, శ్రీలంక తమిళులు, బంగ్లాదేశ్ వలస దారులు, ఆఫ్ఘన్ హిందూ - సిక్కు మైనారిటీలతో పాటు ఇటీవల రోహింగ్యాల వలసలతో భారతం మరోసారి మానవతా విలువలను చాటింది. పలు నగరాల్లో శరణార్థుల పునరావాస శిబిరాలు, పిల్లలకు విద్య, ఉపాధి శిక్షణలూ అందించడంలో దేశం ముందుండింది. ఈ దినాన్ని పురస్కరించుకొని వివిధ స్వచ్ఛంద సంస్థలు, విద్యాసంస్థలు, ప్రజాసంఘాలు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తాయి. శరణార్థుల కథలు ప్రదర్శనలు, డాక్యుమెంటరీలు, చర్చావేదికలు, విరాళ సేకరణలు,

అవగాహన ర్యాలీలు - ఇవన్నీ వారి బాధను ప్రపంచానికి తెలిసే ప్రయత్నమే. శరణార్థుల పట్ల మానవతా దృక్పథాన్ని సమాజంలో బలపరిచే విధంగా, ప్రతి ఒక్కరినీ చైతన్యవంతుల్ని చేసే విధంగా ఈ కార్యక్రమాలు సాగుతాయి. ఇలాంటి సందర్భంలో మనం చేయవలసినది... శరణార్థుల సమస్యలపై అవగాహన కల్పించటం, స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో పాలు పంచుకోవడం, శరణార్థుల సంక్షేమానికి విరాళాలు అందించడం, వారిని మన సమాజంలో భాగంగా అంగీకరించటం. శరణార్థుల దినోత్సవం కేవలం గడిచి పోయిన బాధిత జ్ఞాపకానికి కాదు - అది నేడు ఉన్న బాధితులకు భవిష్యత్తును అందించేందుకు మనం చేసే ప్రయత్నానికి గుర్తింపు. ప్రతి శరణార్థి, మిగిలిన ప్రతి మనిషిలా, గౌరవంతో, హక్కుతో జీవించడానికి అనువైన పరిస్థితులు కల్పించ బడాలి.

# చారిత్రక నాటక పితామహుడు

ఆంధ్ర నాటక రంగానికి ఆధునిక తను ప్రసాదించిన వారిలో ఎన్నదగిన వారు కోలాచలం శ్రీనివాసరావు, ధర్మవరం రామ కృష్ణమా చార్యులు. ఆధునిక ఆంధ్ర నాటక రంగానికి విశిష్ట సేవలు అందించిన ఈ ఇరువురు బళ్ళారికి చెందిన వారే కావడం విశేషం. కోలాచలం శ్రీనివాసరావు (మార్చి 13, 1854 - జూన్ 20, 1919) ప్రముఖ న్యాయవాది. నాటక కర్త, నాటక శాల నిర్మాత, కవి, పరిశోధ కులు, బహు భాషా వేత్త, సంఘ సంస్కర్త, తెలుగు సాహిత్య సేవకులు. కోలాచలం శ్రీనివాసరావు తెలుగు నాట సాహిత్యానికి, తెలుగు నాటక రంగానికి చేసిన సేవ అనన్య సామాన్యం. అనితర సాధ్యం. తెలుగు నాటక కర్తలలో ఉత్తమ శ్రేణి నాటక కర్తగా ప్రసిద్ధులు, నాటక రచనా ప్రయోగాల్లో విజయం సాధించిన వారు. సంఘంలోని దురాచారాలను నిర్మూలించి సంఘ సంస్కరణం చేయడం, వినోదంతో పాటు ప్రజలకు నీతిని బోధించడం, హాస్యం సమ్మిళితం చేసి ప్రేక్షకుల హృదయాలను చూరగొనడం, వీటికి తోడు ప్రధానంగా ప్రజలకు చారిత్రక నాటకాల ప్రదర్శనవల్ల చరిత్ర తెలియ చేయాలన్నది ఆయన లక్ష్యాలు. చారిత్రక రచనలు, సంఘానికి సంబంధించిన రచనలు సమాజానికి అత్యవ సరమని భావించి ఆ దిశగా కృషి చేశారు. అందుకే ఆయన చారిత్రక నాటక పితా మహునిగా పేరెన్నిక గన్నారు. తెలుగు నాటక రంగ అభ్యుదయ, వికాసాలకు తమ జీవితాన్ని అంకితం చేసిన కోలాచలం శ్రీనివాసరావు మల్లినాథ సూరి వంశీయులు. ఆయన పూర్వీకులు విజయనగర సంస్థాన పండితులు. నాటక సాహిత్యాన్ని స్వాధ్యయనం చేశారు. ఆయన 1854 సంవత్సరం, మార్చి 13న బళ్ళారి జిల్లాలోని హంపి వద్ద కమలాపురం గ్రామంలో అచ్చమ్మ, సేతుపతి శాస్త్రి దంపతులకు జన్మించారు. చిన్న వయసులోనే తెలుగు, కన్నడ, సంస్కృత మరియు ఆంగ్ల భాషలలో పట్టు సాధించారు. 1876లో ఎఫ్.ఏ పరీక్ష ఉత్తీర్ణులై, అనంత పురం జిల్లా గుత్తిలో రెవిన్యూ ఇన్స్పెక్టరుగా పనిచేశారు. 1881లో అనంతపుర మండలం డిప్యూటి కలెక్టరు దగ్గర దివానుగా ఉద్యోగం చేశారు. 1888లో జాతీ యోద్యమ పిలుపునందుకొని ఉద్యోగం వదిలి రెండవ తరగతి ప్లీడరు పరీక్షలో ఉత్తీర్ణుడై బళ్ళారి లో న్యాయవాద వృత్తిని చేపట్టారు. అప్పటి నుండి ఆయన సాహితీ వ్యాసంగంకు అంకితం అయినారు. వృత్తిరీత్యా న్యాయవాది అయినా, నాటక కళ అంటే అత్యంత అభిమానం. రాసిన తళ్ళికోట యుద్ధంలో కీర్తి శేషుడైన రామరాజు కథ ఆధారంగా ఆయన రామరాజు చరిత్ర చారిత్రక రచన చేశారు. మైసూరు రాజ్యము, ప్రతాపక్బరీయము కూడా చారిత్రక రచనలే. ఆయన భారతదేశం లోనే కాక ఇతర దేశాల నాటకాల చరిత్రలను పరిశోధించి ప్రపంచ నాటక చరిత్ర (ది డ్రమాటిక్ హిస్టరీ ఆఫ్ ది వల్డ్) అనే గ్రంథాన్ని ఆంగ్ల భాషలో రాశారు. తెలుగులో సునందినీ పరిణయము, సుఖమంజరీ పరిణయము మొదలైన నాటకాలు రాశారు. తెలుగులో మొదటి చారిత్రక నాటకం రాసింది కూడా ఆయనే. భగవద్గీత 18 అధ్యాయాలు సవిమర్శగా పఠించి ప్రతి అధ్యాయాన్ని వచనంగా ప్రకటించారు. వ్యవహారిక భాషోద్యమానికి వ్యతిరేకుడు. చారిత్రక నాటకాలకు జీవం పోసి, ఆంధ్ర చారిత్రక నాటక పితామహుడన్న పేరు గాంచడమే కాకుండా, సుమనోరమా సభా నాటక సంస్థను స్థాపించిన, తెలుగు నేలపై ప్రప్రథ మంగా వాణీ విలాస నాటక శాలను బళ్లారిలో నిర్మించిన ఘనత కూడా ఆయనదే. దేశంలో తొలి ప్రపంచ నాటక చరిత్ర అనే గ్రంథం ఆంగ్లంలో రచించిన గొప్పతనం ఆయనకే చెందుతుంది. భారతీయ నాటక సాహిత్య నిర్మాతలలో ప్రాతః స్మరణీయులుగా నిలిచి పోయారు కోలాచలం శ్రీనివాసరావు. ఆయన , 1919 జూన్ 20న ఈ లోకాన్ని వదిలి వెళ్లారు.

# ఐఐటి లలో సీట్లు సాధించిన దమ్మపేట గురుకుల సి ఓ ఈ విద్యార్థులు



దమ్మపేట, జూన్ 19(వుదయం ప్రతినిధి):స్థానిక దమ్మపేట గిరిజన గురుకుల ప్రతిభా కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం పూర్తి చేసిన విద్యార్థులు జేఈఈ మెయిన్, అడ్వాన్స్ 2025 ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి బుధవారం విడుదల చేసిన జోస్సా కౌన్సిలింగ్ లో దేశంలోనే ప్రతిష్ఠాత్మిక ఐఐటీ మరియు ఎన్ ఐ టి లలో మరియు సెంట్రల్ యూనివర్సిటీ లలో స్థానిక సి ఓ ఈ విద్యార్థులు సీట్లు సాధించారు.వీరిలో భూక్యా రవితేజ ఐఐటీ ఖరగపూర్,భూక్యా మహేష్ ఐఐటీ పాట్నా, భూక్యా.హరిచంద్ర ప్రసాద్ ఐఐటీ రూర్కీ లో సీట్లు సాధించారు,అలాగే గీతుకుమార్ ఎన్ ఐ టి వరంగల్,భూక్యా ప్రసాద్ సెంట్రల్ యూనివర్సిటీ పంజాబ్ లో సీట్లు సాధించారు..మారుమూల దమ్మపేట లో చదివి కళాశాలకు మంచి పేరు తెచ్చిన విద్యార్థుల తో పాటు దీనికి కృషి చేసిన అధ్యాపకులను ప్రిన్సిపాల్ సీతారామ్, అభినందించారు.దీనికి తోడ్పాటు అందించిన గురుకులం అధికారులకు, పీవో ఐటిడిఎ గారికి, ఆర్, సి, ఓ, కృతజ్ఞతలు తెలుపుతూ కళాశాల ప్రిన్సిపల్ శ్రీ. భూక్యా సీతారాం ఒక ప్రకటనలో తెలియజేశారు

# ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల నాగుపల్లి వారి ఆధ్వర్యంలో యోగ డే




దమ్మపేట, జూన్ 19(వుదయం ప్రతినిధి): ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ( ఈఎంఆర్ఎస్ ) గండుగులపల్లి నందు 11వ అంతర్జాతీయ యోగాడే ఉత్సవాలలో భాగంగా స్కూలు నందు పిల్లలకు మరియు అక్కడ ఉపాధ్యాయులకు యోగా యొక్క ప్రాముఖ్యత తెలియజేస్తూ ప్రతిరోజు పిల్లలకు మార్నింగ్ తప్పనిసరిగా ఒక అర్ధగంట పాటు యోగ చేయించాలని ఆయుష్ డిపార్ట్మెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హమీర నౌ సీన్ వివరించడం జరిగినది అలాగే . డాక్టర్ దివాకర్ మాట్లాడుతూ చిన్న పిల్లల దగ్గర నుంచి వృద్ధాప్యం వరకు యోగ వల్ల వారికి కలిగే ప్రయోజనాలు చాలా క్షుణ్ణంగా తెలియజేయడం జరిగినది తదనంతరం ఆయుష్ డిపార్ట్మెంట్ ద్వారా నియమితులైన ఆయుష్ యోగ ఇన్స్ట్రక్టర్ కె లక్ష్మి, పిల్లలకు మరియు ఈ కార్యక్రమానికి హాజరైన అందరికీ కొన్ని ఆసనాలు చేయించి వాటి గురించి వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉదయ్ కుమార్ . నాగు పల్లి సబ్ సెంటర్, కే రామకృష్ణ,, కే పవన్. సంజయ్ మాలాకర్, శివకృష్ణ, నిషాశైని , స్కూల్ టీచర్స్ లోకల్ ఏఎన్ఎమ్స్ మరియు ఆశా వర్కర్స్ అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది

# ధర్మ సమాజ్ పార్టీ నూతన కన్వీనర్ గువ్వల శివరాజ్



నారాయణపేట టౌన్ జూన్ 19(వుదయం ప్రతినిధి) ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర వ్యవస్థపాక అధ్యక్షులు డాక్టర్ విశారాధన్ మహారాజ్ నారాయణ పేట్ జిల్లా కన్వీనర్ గా శివరాజ్ ను నియమించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా గువ్వల శివరాజ్ మాట్లాడుతూ నారాయణపేట జిల్లా లలోని ప్రజలకు ధర్మ సమాజ్ పార్టీ తరపున నాయకత్వం వహించే భాధ్యతను తన పై ఉంచినందుకు ఇంత గొప్ప అవకాశాన్ని కల్పించినందుకు పార్టీ రాష్ట్ర అధ్యక్షులకు నారాయణపేట జిల్లా ధర్మ సమాజ్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలను మహనీయుల ఆశయాసాధనకోసం నిరంతరం కృషి చేస్తానని రాబోయే కాలంలో పార్టీ ని ప్రజాలోనికి తీసుకెళ్తానని పార్టీ ప్రజల మేలుకోసం ఎల్లప్పుడు అండగా ఉంటానని ధర్మ సమాజ్ పార్టీ వ్యవస్థపాక అధ్యక్షులు తన పైన నమ్మకం ఉంచి బాధ్యతలు ఇచ్చినందుకు ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు.

# యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా రాహుల్ గాంధీ గారి జన్మదిన వేడుకలు...

**ముఖ్య అతిథులుగా హాజరైన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు – కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్.**






పర్వతగిరి జూన్ 19(వుదయం ప్రతినిధి): కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, రేపటి దేశ భవిషత్తు యువ నాయకులు రాహుల్ గాంధీ గారి జన్మదినం సందర్భంగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి మరియు యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కేఆర్ దిలీప్ రాజ్ ల ఆదేశాల మేరకు యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో పర్వతగిరి మండల కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్ పర్వతగిరి, చౌటపల్లి, గుంటూరు పల్లి, ఏనుగల్, కొంకపాక, అన్నారం విద్యార్థులకు నోటు బుక్స్ పంపిణీ చేయడం జరిగింది.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు మరియు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ లు విచ్చేసి విద్యార్థులకు బుక్స్ అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2004,2009 రెండు పర్యాయాలు ప్రధాని పదవిని త్యాగం చేసిన ఘనత రాహుల్ గాంధీకి దక్కుతుందన్నారు.దేశంలో ఏ నాయకుడు చేయని విధంగా దేశ వ్యాప్తంగా ప్రజల కష్టాలు తెలుసుకునేందుకు "భారత్ జోడో యాత్ర" పేరుతో పాదయాత్ర చేసిన ఏకైక వ్యక్తి రాహుల్ గాంధీ మాత్రమే నన్నారు.భారత దేశ ప్రజలను ఏకం చేయడం వారి సమస్యలను వినడం లక్ష్యంగా పెట్టుకొని యాత్రను విజయవంతం చేసుకుని, కోట్ల మంది గుండెల్లో ధైర్యం అనే జెండాను నాటి అండగా నిలుస్తున్న భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు,యువ కిశోరుడు,రాహుల్ గాంధీ మాత్రమే అని అన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్, యూత్ కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గ ఉపాధ్యక్షులు బొక్కల ప్రమోద్, యూత్ కాంగ్రెస్ పర్వతగిరి మండల అధ్యక్షులు గొడుగు వినయ్ కుమార్, పర్వతగిరి పట్టణ అధ్యక్షులు కూసం రామచందర్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు భూక్య సురేందర్, సర్వర్, చల్లా వెంకన్న, బోట్ల వెంకటేశ్వర్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు నూనె మణికంఠ, లోకేష్, రంజిత్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నేడు సంకల్ప సభ.

**బిజెపి మండల అధ్యక్షుడు రాధారపు అశోక్.**



ఖానాపురం జూన్ 19(వుదయం ప్రతినిధి): మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో (నేడు) శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటల 30 నిమిషాలకు సంకల్ప సభ నిర్వహిస్తున్నట్లు మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు రాదారపు అశోక్ తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ 11 సంవత్సరాల ప్రధాని మోదీ కేంద్ర ప్రభుత్వ సుపరి పరిపాలన సందర్భంగా సంకల్ప సభ నిర్వహిస్తున్నట్లు తెలుపుతూ ఇట్టి సమావేశాన్ని మండల కేంద్రంలోని కొరిటాల శ్రీనివాస్ ఇంటి వద్ద సంకల్ప సభ సమావేశం నిర్వహిస్తున్నట్లు నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు తెలుపు ఇట్టి సమావేశానికి ప్రతి ఒక్కరు సమయ పాలన పాటించి హాజరు కాగలరని కోరారు.

# ఇల్లు లేని ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేయాలి.

**ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి వినతిపత్రం.**

**గ్రామ పార్టీ అధ్యక్షుడు గుగులోతు రాజు.**



ఖానాపురం జూన్ 19(వుదయం ప్రతినిధి): గ్రామంలోని ఇల్లు లేని ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు అందజేయాలని నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి పలు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేసినట్లు గ్రామ పార్టీ అధ్యక్షుడు గుగులోతు రాజు తెలిపారు. మండలంలోని వేపచెట్టుతండా గ్రామపంచాయతీ పరిధిలోని ఇల్లు లేని ప్రతి పేదవారికి అర్హతను బట్టి ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేయాలని గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుక వెళ్లాలని నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతిని తన స్వగృహంలో గ్రామస్తులతో కలిసి వినతి పత్రం అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు తండా వాసులు మూడు దేవేందర్, గుగులోతు శ్రీను, దేవు, యాకూబ్, రవి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# పాలస్తీనా, ఇరాన్ ప్రజలపై జరుగుతున్న మారణ హెూమాన్ని ఆపాలి

**అమెరికా సామ్రాజ్య వాదం, ఇజ్రాయిల్ యుద్ధోన్మాదం నశించాలి**

**వామపక్ష పార్టీల నాయకుల డిమాండ్**

**వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిరసన ధర్నా**

హనుమకొండ, జూన్ 19(వుదయం జిల్లా ప్రతినిధి) : పాలస్తీనా, ఇరాన్ ప్రజలపై సామ్రాజ్యవాద అమెరికా మద్దతుతో ఇజ్రాయిల్ చేస్తున్న మారణ హెూమాన్ని, దాడులను ఆపి శాంతిని నెలకొల్పాలని సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, సిపిఐ(ఎం) జిల్లా నాయకులు రాగుల రమేష్, సిపిఐ(ఎంఎల్) జిల్లా నాయకులు గంగుల దయాకర్, ఆర్.ఎస్.పి జిల్లా నాయకులు కౌడగాని శివాజీ లు డిమాండ్ చేశారు. గురువారం హనుమకొండ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఐ, సిపిఐ(ఎం), సిపిఐ(ఎంఎల్), ఆర్.ఎస్.పీ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో పాలస్తీనా, ఇరాన్ దేశాలపై ఇజ్రాయిల్ దేశం చేస్తున్న యుద్ధాన్ని వెంటనే ఆపాలని నిరసన ధర్నా చేపట్టాయి. ఈ నిరసన ధర్నాకు సిపిఐ నాయకులు తోట బిక్షపతి, సిపిఐ(ఎం) నాయకులు వెంకట్ ల అధ్యక్షత వహించగా సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, సిపిఐ(ఎం) జిల్లా నాయకులు రాగుల రమేష్, సిపిఐ(ఎంఎల్) జిల్లా నాయకులు దయాకర్, ఆర్.ఎస్.పీ జిల్లా నాయకులు శివాజీ లు పాల్గొని మాట్లాడుతూ అమెరికా సామ్రాజ్యవాద మద్దతుతో



20 నెలలుగా ఇజ్రాయిల్ దేశం పాలస్తీనాపై, ఈ మధ్య కాలంలో ఇరాన్ పై చేస్తున్న యుద్ధోన్మాద మారణ హెూమం దారుణమని, ఈ దాడుల వలన పాలస్తీనాలో 55 వేల మందిని ఇజ్రాయిల్ సైన్యం చంపడం జరిగిందని అవేదన వ్యక్తం చేశారు. జాతుల సమస్య, ప్రాంతాల సమస్య అణు యుద్ధాలకు దారి తీయకుండా చర్చల ద్వారా పరిష్కరింపబడాలని, అందుకు మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ ముందుకు వచ్చి నోరు విప్పి అమెరికాతో, ఇజ్రాయెల్ తో మాట్లాడి శాంతి చర్చల వైపు నడిపించాలని హితవు పలికారు. ఇజ్రాయెల్ దాడులను ఆపాలని ఐక్య రాజ్య సమితి కోరినప్పటికీ కూడా ఆ విషయాన్ని ఇజ్రాయిల్ పెడచెవిన పెట్టడం చూస్తుంటే అమెరికా సామ్రాజ్యవాద వత్తాసు ఇజ్రాయిల్ కు ఉండడవే ప్రధాన కారణమని, ఈ సమస్య మూడు దేశాల మధ్య సమస్య కాదని, ప్రపంచ సమస్యను అన్నారు.అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కు సన్నిహితున్ని అని చెప్పుకునే మోడీ పాలస్తీనా, ఇరాన్ లపై ఇజ్రాయిల్ దాడులను ఆపి ప్రపంచ శాంతిని నెలకొల్పాలని వారు డిమాండ్ చేశారు. ఈ నిరసన ధర్నా కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు తోట భిక్షపతి, మద్దెల ఎల్లేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మండ సదాలక్ష్మి, ఎన్ ఎ స్టాలిన్, జిల్లా నాయకులు ఉట్కూరి రాములు, కర్రె లక్ష్మణ్, బత్తిని సదానందం, భాషబోయిన సంతోష్, ఏదునూరి వెంకట్రాజం, కొట్టేపాక రవి, నేదునూరి రాజమౌళి, మునిగాల బిక్షపతి,వేల్పుల సారంగపాణి, యేషబోయిన శ్రీనివాస్, సిపిఐ (ఎం) జిల్లా నాయకులు బోట్ల చక్రపాణి, గుగులోత్ వీరన్న, లింగయ్య, తిరుపతి, సిపిఐ(ఎంఎల్), ఆర్.ఎస్.పి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గద్వాలలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ 55వ పుట్టినరోజు వేడుకలు .



(గద్వాల జూన్ 19 వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా, గద్వాల పట్టణం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో,కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ 55వ పుట్టినరోజు సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా తెలంగాణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుమలేష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పార్టీ అధినేత జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు పాల్గొని రక్తదానం చేశారు , గద్వాల ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల వితరణ , పట్టణంలోని సుంకులమ్మ మెట్ లో వున్న ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు రాహుల్ గాంధీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సద్దాం, జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు వేడుకలు



మధిర జూన్ 19 (వుదయం ప్రతినిధి) దేశ కాంగ్రెస్ అగ్రనేత, లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలను మధిర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు.రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తూమాటి నవీన్ రెడ్డి కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంచి పెట్టి తమ అభిమానాన్ని చాటుకుంటూ రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవి కుమార్, సేవాదళ్ అధ్యక్షుడు అదురి శ్రీను, మైనారిటీ సెల్ అధ్యక్షులు జహంగీర్, పట్టణ ఐఎన్టియుసి అధ్యక్షుడు బాజీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, నిడమనూరి వంశీ కృష్ణ, పతేయ్ పరపు సంగయ్య,సంపసల రామకృష్ణ, తలుపుల వెంకటేశ్వర్లు,కోట డేవిడ్,మాగం ప్రసాద్, బండారు నర్సింహారావు,మోదుగుబాబు,రామారావు, ఆవులకిరణ్, మునుగోటి వెంకటేశ్వర్రావు,యర్రగుంట రమేష్, తన్నీరు రామకృష్ణ, మైలవరపు చక్రి,మొహమ్మద్ రహీం, సాలిక సురేష్, రామకృష్ణ,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# గత సంవత్సరం పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు.

**ఎంపీడీవో పరకాల...**



పరకాల జూన్ 19 (వుదయం ప్రతినిధి): గత సంవత్సరం పదవ తరగతిలో పరకాల మండలంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతిగా నగదు పారితోషకం అందచేసిన మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు. 2024-25 విద్యా సంవత్సరం లో పరకాల బాలికల పాఠశాల నుండి ఎం.వర్షిత 557 మార్కులు ,జడ్.పి.హెచ్. ఎస్ నాగారం నుండి వి.విజ్ఞేష్ 530 మార్కులు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుండి సిహెచ్ అజయ్ 455 మార్కులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరకాల నుండి జి రవితేజ 453 మార్కులు మరియు జడ్.పి.హెచ్.ఎస్ వెల్లంపల్లి నుండి చిన్నారి 370 మార్కులు సాధించిన విద్యార్థులకు పరకాల యంపీడీఓ పెద్ది ఆంజనేయులు ఆయన తల్లి తండ్రి పెద్ది బాలమణి చంద్రమౌళి జ్ఞాపకార్థం ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల నగదు పారితోషకం అందచేసి టవల్ తో సన్మానించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి ఉపాధ్యాయునిగా పని చేస్తూ మరణించినందున ఈ ఉద్యోగం వచ్చింది అని తన తండ్రి ఆశయాలను నెరవేర్చే దిశగా, విద్యార్థులకు తన స్థాయికి తగిన విధంగా సహకారం అందిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో పరకాల మండల విద్యాశాఖ అధికారి ఎస్ రమాదేవి, మండల నోడల్ అధికారి నామిని సాంబయ్య కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సిహెచ్ మధు, సిహెచ్ సురేందర్ ఇతర పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు మాట్లాడుతూ అనునిత్యం విద్యాశాఖకు వెన్నుదన్నుగా నిలిచి ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎంపీడీవో కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర కీలకం

**-సమస్యల పరిష్కారంలో జాప్యం తగదు**
**-టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షు మామిడి సోమయ్య**
**-విజయవంతంగా జనగామ జిల్లా మహాసభ**





హైదరాబాద్,జూన్ 19(ప్రుదయం పతినిధి): తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో జర్నలిస్టులు నిర్వర్తించిన పాత్ర కీలకమని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో జర్నలిస్టులను ప్రభుత్వం విస్మరించడం సరైంది కాదని అన్నారు. సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం మరింత జాప్యం చేయడం తగదని, జర్నలిస్టుల దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. గురువారం జనగామలోని గాయత్రి గార్డెన్ లో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ద్వితీయ మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ...రాష్ట్రంలో మెజారిటీ జర్నలిస్టుల జీవన స్థితిగతులు దయనీయంగా మారుతున్నాయని, ముఖ్యంగా మండలస్థాయి విలేకరుల పరిస్థితి అధ్వాన్నంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం పదేళ్లు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా ద్రోహం చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తుందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్నా..జర్నలిస్టుల సమస్యలను ఇంత వరకు పరిష్కరించలేదని ధ్వజమెత్తారు. ప్రభుత్వ జాప్యాన్ని నిరసిస్తూ త్వరలో రాష్ట్రవ్యాప్తంగా అంఆందోళన చేస్తామని ఆయన ప్రకటించారు. సమస్యలపై సమిష్టి పోరాటానికి జర్నలిస్టులు సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ పాలకుల పక్షం కాదని, ఈ సంఘం ఏ ఒక్క పత్రికకు,పార్టీకి అనుబంధం కాదని మామిడి సోమయ్య స్పష్టం చేశారు. రాష్ట్రంలో రెండు జర్నలిస్టు సంఘాలు పాలకుల పక్షాన నిలిచి జర్నలిస్టుల సమస్యలను విస్మరించాయని ఆయన విమర్శించారు. జర్నలిస్టులందరికీ ఉపయోగపడాల్సిన మీడియా అకాడమీని యూనియన్ సంస్థగా మార్చి తమ స్వప్రయోజనాల కోసం జేబు సంస్థగా వాడుకుంటున్నారని ఆయన ఆరోపించారు. చెట్టుపేరు చెప్పి కాయలమ్ముకున్నట్టు జర్నలిస్టుల పేరు చెప్పి అధికార పదవులు పొంది పాలకులకు ఊడిగం చేస్తూ జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్నారని దుయ్యబట్టారు.అలాంటి జర్నలిస్టు సంఘాల పట్ల యావత్ జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. గత ప్రభుత్వం నుంచి ఈ ప్రభుత్వం వరకు జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వలేదని, చాలా ఏళ్ళుగా నడుస్తున్న అనేక చిన్న పత్రికలను ప్రభుత్వం గుర్తించకుండా అణచివేస్తున్నదని మామిడి సోమయ్య ఆందోళన వ్యక్తం చేశారు. అర్హత ఉన్న అన్ని చిన్న పత్రికలను ఎంపానల్మెంట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా కొత్త అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఇతర సంఘాల నుంచి పెద్దఎత్తున టీడబ్ల్యూజేఎఫ్ లో చేరుతున్నారని చెప్పారు. రాబోయే రెండు మూడు మాసాల్లో అన్ని జిల్లాల్లో ఫెడరేషన్ మహాసభలు పూర్తి చేసి పెద్ద ఎత్తున రాష్ట్ర మహాసభ నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) కార్యదర్శి పులిపలుపుల ఆనందం, టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్ మాట్లాడుతూ, జనగామ జిల్లాలో ఫెడరేషన్ ను మరింత బలోపేతం చేయాలని కోరారు. టీడబ్ల్యూజేఎఫ్ సంఘం జర్నలిస్టుల సమస్యలపై నిరంతం పోరాడుతూ, జర్నలిస్టులకు అండగా ఉంటుందని వారన్నారు. సన్నాహక కమిటీ కన్వీనర్ నరేష్ బాబు అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వల్లాల జగన్, కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, నేషనల్ కౌన్సిల్ మెంబర్ కుడితాడు బాపురావు,జనగామ జిల్లా కార్యదర్శి ఎనమల్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ జిల్లా సభ్యులకు రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య చేతుల మీదుగా గుర్తింపు కార్డులను అందజేశారు. లిటీడబ్ల్యూజేఫ్ జనగామ జిల్లా కార్యవర్గం ఎన్నికలి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) జనగామ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా నీలా నరేష్ బాబు (మెట్రో), ప్రధాన కార్యదర్శిగా చింతకింది కృష్ణమూర్తి (స్పాట్ వాయిస్), కోశాధికారిగా కూచన సుప్రీమ్ (టి ఛానల్ ), జిల్లా ఉపాధ్యక్షులుగా చింతల మధు కృష్ణ (మన సాక్షి గొంతుక),గంగరబోయిన జానకి రాములు(దిశ), నాసగోని శ్రీనివాస్(ప్రజాదర్బార్), కార్యవర్గ సభ్యులుగా జాజాల బాలయ్య (తెలుగు ప్రభ), భాగిర్తి నరేష్ (ప్రజాదర్బార్ )వేముల నరసింగం (జ్యోతి), రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎనమల్ల సత్యనారాయణ(జనం సాక్షి), నారబోయిన గోపాల్ (జనం సాక్షి), ఐఎఫ్ డబ్ల్యు జే జాతీయ కౌన్సిల్ సభ్యులుగా గూడూరు లెనిన్ (ప్రజాజ్యోతి) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# సామజిక భద్రత చెక్కు అందజేత

సిద్దిపేట,జూన్ 19ప్రుదయం ప్రతినిధి): కొమురవెల్లి మండలం కిష్టంపేటలో పేర్ల నర్సయ్య మరణించినందున నామిని అయినా అయన భార్య పేర్ల లక్ష్మికి రెండు లక్షల చెక్కు అందజేయడం జరిగింది. అయితే నర్సయ్య కొమురవెల్లి తెలంగాణ గ్రామీణ బ్యాంకులో SBI జనరల్ ఇన్సూరెన్స్ సంవత్సరానికి 100 చొప్పున కట్టారు. దురదృష్టవశాత్తు ఆయన ద్విచక్ర వాహన ప్రమాదంలో మరణానించగా బ్యాంకు వారి ఆదేశాల మేరకు మినీ పాయింట్ కల్పన చెక్కును గురువారం అందజేశారు.

# నిత్యం యోగాతో ఆరోగ్యంగా ఉంటాం

సిరిసిల్ల,జూన్ 19ప్రుదయం ప్రతినిధి): నిత్యం యోగా సాధనతో ఆరోగ్యంగా ఉంటారని ఆయుష్ యునాని డిస్పెన్సరీ యోగా శిక్షకులు శ్రీనివాస్, టీ. స్వప్న పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగ దశాబ్ది ఉత్సవాలు కార్యక్రమంలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం ఉదయం కామన్ యోగా ప్రోటోకాల్ పై జిల్లా అధికారులు, సిబ్బందికి ఆయుష్ యునాని డిస్పెన్సరీ యోగా శిక్షకులు ఆసనాల పై అవగాహన కల్పించారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలు వెంటనే విడుదల చేయాలి

**సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్**



దమ్మపేట, జూన్ 19ప్రుదయిం ప్రతినిధి): మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ వేతనాలు వంట బిల్లులు గుడ్లు బిల్లులు వెంటనే విడుదల చేయాలని పెరుగుతున్న మార్కెట్ ధరలకు తగ్గట్టుగా విద్యార్థుల మెనూ చార్జీలు పెంచాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ డిమాండ్ చేశారు. గురువారం వంట కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో దమ్మపేట ఎంఈఓ ఆఫీసు నందు సమస్యలతో కూడిన వినస పత్రాన్ని లక్ష్మణ్ కు అందజేశారు. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ నూతన విద్య సంవత్సరం ప్రారంభమైనప్పటికీ గత సంవత్సరం రావలసిన వంట కార్మికుల వేతనాలు బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నప్పటికీ ప్రస్తుతం స్కూళ్లలో మెనూ చార్టు ప్రకారం వంట చేయాలని ప్రభుత్వం చెబుతుందని పెరుగుతున్న ధర తగ్గట్టుగా మెనూ చార్జీలు పెంచకుండా మెనూ చార్టును ఎలా అమలు చేస్తారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వంట కార్మికులకు శిక్షణల పేరుతో అనేక నిబంధనలు పెడుతుందని దానికి తగ్గట్లుగా వంట చేసేటప్పుడు ఉపయోగించే పరికరాలు ప్రభుత్వం ఎప్పుడు వంట కార్మికులకు అందిస్తుందో చెప్పటం లేదని అన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీ ప్రకారం పదివేల రూపాయలు వేతనం వెంటనే పెంచాలని గ్యాస్ కు గుడ్లకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి ప్రభుత్వమే సరఫరా చేయాలని, రెండు జతల కాటన్ యూనిఫామ్ ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజ్యలక్ష్మి,వెంకటమ్మ, లక్ష్మి, పాపమ్మ,బాల,నాగమని, తదితరులు పాల్గొన్నారు.

# విధుల్లో రాణించాలంటే వృత్తి నైపుణ్యం సాధించాలి

**- పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**



హనుమకొండ, జూన్ 19(వుదయం జిల్లా ప్రతినిధి) : ఎ్ో లీ స్ అధికారులు అప్పగించిన పనుల్లో రాణించాలంటే వృత్తిలో నైపుణ్యం సాధించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు తెలిపారు. యూనిట్ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ పోటీలను వరంగల్ పోలీస్ కమిషనర్ గురువారం ప్రారంభించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ రేట్ పరిధిలో వరంగల్ కమిషనరేట్ చెందిన సెంట్రల్, ఈస్ట్, వెస్ట్ జోన్లతో పాటు ఇతర పోలీస్ విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొంటున్న డ్యూటీ మీట్ పోటీలను వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో రెండు రోజుల పాటు నిర్వహించబడుతాయి. ఈ డ్యూటీ మీట్ లో పోలీస్ అధికారులు నిరంతరం నిర్వహించే విధులకు సంబంధించి అధికారులు, సిబ్బందికి డ్యూటీ మీట్ ద్వారా తమ ప్రతిభ కనబర్చడం జరుగుతుంది. ఇందులో భాగంగా కంప్యూటర్, ఫోరెన్సిక్ సైన్స్, ఫింగర్ ప్రింట్స్,హ్యాండ్లింగ్, ప్యాకింగ్ లిఫ్టింగ్,, బాంబ్ డిస్పోజల్, డాగ్ స్క్వాడ్, ఫోటో మరియు వీడియో గ్రఫీ విభాగాల్లో పోటీలను నిర్వహించబడుతాయి. ఈ పోటీల్లో విభాగాల వారిగా రాణించిన వారిని జోనల్ స్థాయిలో నిర్వహించబడే పోలీస్ డ్యూటీ మీట్ ఎంపిక చేయడం జరుగుతుంది. ఈ ఏడాది రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీ పోటీలకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో నిర్వహింబడుతుంది.

ఈ పోటీలను ప్రారంభించిన పోలీస్ కమిషనర్ మాట్లాతుడుతూ పోలీస్ అధికారులు వృత్తినైపుణ్యం సాధించడం ద్వారా, నేరస్థులను త్వరితగతిన గుర్తించడంతో పాటు, ప్రజలకు సత్వరమే న్యాయం అందించగలమని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమములో డీసీపీలు షేక్ సలీమా, అంకిత్ కుమార్, రాజమహేంద్ర నాయక్ అదనపు డిసిపి రవి, సురేష్ కుమార్, ప్రభాకర్ రావు, బోనాల కిషన్ తో పాటు, జోనల్‌కు చెందిన ఏసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐలతో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటలో పాల్గొన్న జిల్లా విద్యాశాఖ అధికారి చలపతి రాజు

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే జారె**





దమ్మపేట, జూన్ 19ప్రుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లాదమ్మపేట మండలం గండుగులపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలలో ప్రతి విద్యార్థి చదువుకునేలా ప్రోత్సహిస్తూ రాష్ట్రప్రభుత్వం విద్యాభివృద్ధి కోసం కల్పిస్తున్న వసతులను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు కార్యక్రమంలో భాగంగా బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ హైదరాబాద్ వారి సౌజన్యంతో పాఠశాలకు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆధ్వర్యంలో ఆట వస్తువులు కంప్యూటర్లు అందించారు విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం కోసం ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వనున్నామని సంస్థ సభ్యులు సూర్య ,నాగరాజు , తెలిపారు పేద మధ్యతరగతి విద్యార్థులకు చేయూతనందించాలని కృషి చేస్తున్న బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ సభ్యులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తన పదవీకాలంలో ప్రతి వ్యవస్థలో మార్పులు తీసుకొస్తానని విద్యా వైద్యం వ్యవసాయంతో పాటు అన్ని రంగాలలో అశ్వారావుపేట నియోజకవర్గాన్ని అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తానని తెలిపారు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులతో దీటుగా అన్ని అంశాలలో ప్రతిగావంతులుగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు సూచించారు విద్యార్థులలో ముఖ్యంగా సెల్ ఫోన్ వినియోగం హెయిర్ కటింగ్ డ్రస్సింగ్ తదితర విషయాలలో వచ్చే మార్పులను గమనించి జాగ్రత్త వహించాలని తల్లిదండ్రులకు సూచించారు యువత ఇటీవల చెడు మార్గాల వైపు వెళుతున్న తరుణంలో వారిపై ప్రత్యేక నిఘా ఉంచి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకుండా కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ఎస్సై సాయి కిషోర్ రెడ్డి కి సూచించారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ కీసరి లక్ష్మీ, పలు పాఠశాలల ఉపాధ్యాయులు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్సీ కవితను మర్యాదపూర్వకంగా కలిసిన భాగ్యనగర్ జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యులు..



సికింద్రాబాద్ జూన్ 19ప్రుదయం ప్రతినిధి): భాగ్యనగర్ జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రతినిధులు ఎమ్మెల్సీ కవితను ఆమె కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాధ్యమ ప్రతినిధులతో కవిత సుదీర్ఘంగా చర్చలు జరిపారు. మీడియా వ్యక్తుల సమస్యలపై సానుకూలంగా స్పందించిన ఆమె, "జర్నలిస్టులకు ప్రతి విషయంలో అండగా నిలవడానికి నేను సిద్ధంగా ఉన్నాను," అని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సత్యం రాంపల్లి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మున్నూరు చందు, జాయింట్ సెక్రటరీ కిరణ్ బెజడి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# సంకల్ప సభ కర పత్రాలను ఆవిష్కరించిన మల్లారెడ్డి...



కుత్బుల్లాపూర్, జూన్ 19,(వుదయం ప్రతినిధి),దుండిగల్ మున్సిపల్ బీజేపీ ఆధ్వర్యంలో అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి అధ్యక్షతన సికింద్రాబాద్ సిక్ విలేజ్ ఇంపీరియల్ గార్డెన్ లో 22వ తేది ఉదయం 10 గంటల నుండి నిర్వహించే సంకల్ప సభ కరపత్రలను బీజేపీ జిల్లా అధ్యక్షులు డా ఎస్ మల్లారెడ్డి విడుదల చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో వికసిత్ భారత్ సంకల్ప సభ, ఎగ్జిబిషన్ నిర్వహించడం కుల మత ప్రాంతాలకు అతీతంగా ఈ కార్యక్రమానికి విచ్చేసి నరేంద్ర మోడీ పాలన సాధించిన ఎన్నో గొప్ప విజయాలు తెలంగాణ ప్రజనీకానికి తెలియజేయడం జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డి విగ్నేష్వర్, రాష్ట్ర ఎస్టీ మోర్చా ఉపాధ్యక్షులు డి శ్యామ్ రావ్, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు గోనె మల్లారెడ్డి, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి భానుగౌడ్, సీనియర్ నాయకులు ఏ మల్లేష్ యాదవ్,ఆకుల మల్లేష్, ఆర్ నర్సింహా చారీ, వెంకటేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బహుమతులు గెలుచుకోండి అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్,

**ఓపెన్ ఛాలెంజ్ లో ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా**



పినపాక నియోజకవర్గం జూన్ 19ప్రుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకుసండే బ్రిక్స్ ఓపెన్ చాలెంజ్ ప్రతి ఒక్కరికీ అవకాశం!పర్యావరణ హితంగా మట్టి ఇటుకలు తయారు చేయండి ఆరోగ్యాన్ని పొందండి బహుమతులు గెలుచుకోండి అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఒక ప్రకటనలో తెలిపారు. సండే బ్రిక్స్ చాలెంజి పేరుతో మన జిల్లా యంత్రాంగం వినూత్నంగా చేపడుతున్న ఈ కార్యక్రమం ఈ నెల 22.06.2025 (ఆదివారం) ప్రగతి మైదానం, కొత్తగూడెం లో ఉదయం 6:00 నుండి 9:00 వరకు జరిగే ఈ ఓపెన్ ఛాలెంజ్ లో ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా పాల్గొనవచ్చని తెలిపారు. బెంగళూరులోని సీసీబ్ నిపుణులు సుధాకర్ రెడ్డి పర్యవేక్షణలో ఈ కార్యక్రమం ప్రగతిమైదానంలో నిర్వహించబడుతుందని తెలిపారు.ఇది కేవలం పోటీ మాత్రమే కాదని, కొద్దిసేపు మట్టితో పనిచేసే అనుభవం ప్రజల్లో కొత్త ఉత్సాహాన్ని, మార్పు పట్ల కొత్త దృష్టిని కలిగిస్తుందన్నారు.ఎక్కువ ఇటుకలు తయారు చేసిన వ్యక్తిని బ్రిక్స్ ఛాంపియన్గా గుర్తించి, తాను స్వయంగా టీ-షర్ట్ బహుమతి అందజేయడం జరుగుతుందని తెలిపారు. యువత, వాకర్లు, పౌరులు, విద్యార్థులు ఉదయం 7 గంటలలోపు హాజరై ఉత్సాహంగా పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా స్థానిక వనరుల వినియోగం, శ్రమకు గౌరవం, ఆరోగ్యకరమైన జీవనశైలి, సామాజిక ఐక్యత, వ్యక్తిగత చొరవ వంటి విలువలను పెంపొందించాలనే ఉద్దేశంతో ముందుకెళ్తున్నట్టు తెలిపారు. అదేవిధంగా, ఓపెన్ చాలెంజ్ అనంతరం అధికారులు, ఉద్యోగుల కోసం ఇట్టి ఇటుకలు తయారీ పై వర్క్‌షాప్ ఉదయం 9:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు నిర్వహించబడుతుందని కలెక్టర్ తెలిపారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు...



కుత్బుల్లాపూర్, జూన్ 19,(వుదయం ప్రతినిధి),ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు, మన ప్రియతమ నేత, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు జరిపారు. అనంతరం పార్టీ అభివృద్ధి కొరకు సమావేశం ఏర్పాటు చేసి నాయకులు, కార్యకర్తలతో చర్చలు జరిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, వరగాని వాసు, జీవన్ రెడ్డి, శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సహాయ ఉపకరణాల దరఖాస్తు గడువు పొడిగింపు

**జిల్లా సంక్షేమాధికారి రౌఫ్ ఖాన్**




మంచిర్యాల జిల్లాజూన్ 19(వుదయం ప్రతినిధి): అర్హులైన దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు కొరకు దరఖాస్తు చేసుకునేందుకు గడువును ఈ నెల 18వ తేదీ నుండి 27వ తేదీ వరకు పొడిగించడం జరిగిందని జిల్లా మహిళ–శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ అధికారి రౌఫ్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్ల సంక్షేమ శాఖ, తెలంగాణ వికలాంగుల సహాయక సమితి ద్వారా జిల్లాలోని ప్రతి దివ్యాంగుడికి సహాయ ఉపకరణాలు పంపిణీ చేయడం జరుగుతుందని, జిల్లాకు 45 రెట్రోఫిట్మెంట్ స్కూటీలు, 14 బ్యాటరీ వీల్ చైర్స్, 18 మొబైల్ బిజినెస్ బ్యాటరీ ట్రై సైకిళ్లు, 1 బ్యాటరీ మినీ ట్రేడింగ్ ఆటో వెహికల్, 5 హైబ్రిడ్ వీల్ చైర్లు, 14 ల్యాప్ టాప్స్ (డిగ్రీ విద్యార్థులకు), 7 ల్యాప్టాప్స్ (ఉన్నత సాంకేతిక విద్య), 22 టాబ్స్, 2 5జి స్మార్ట్ ఫోన్, 11 చేతి కర్రలు, 3 వీల్ చైర్లు, 1 చెవిటి మిషన్, 6 ట్రై సైకిల్లు, 6 వీల్ చైర్స్, 23 క్రచెస్, 2 చెవిటి మిషన్లు, 23 వాకింగ్ స్టిక్స్, 11 స్మార్ట్ కేన్స్, 11 ఎం. సి. ఆర్. చెప్పల్ మంజూరయ్యాయని తెలిపారు. అర్హత కలిగిన వికలాంగులు ఆన్లైన్లో https://tgobmms.cgg gov.in లో ఈ నెల 27వ తేదీలోగా పూర్తి వివరాలతో జాగ్రత్తగా దరఖాస్తు చేసుకోవాలని, ఇతర వివరాలకు హెల్ప్ లైన్ నం. 155326 లో సంప్రదించాలని, అర్హత గల దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ఐజ మున్సిపాలిటీలో ఘనంగా రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు వేడుకలు



అలంపూర్ జూన్ 19 (వుదయం ప్రతినిధి) దేశ కాంగ్రెస్ అగ్రనేత, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలను రైతు సంఘం కార్యాలయంలో రైతులతో కలిసి కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని కేక్ కటింగ్ చేస్తూ స్వీట్లు పంచుకొని తమ అభిమానాన్ని చాటుకుంటూ రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆర్ శ్రీధర్, రైతు సంఘం అధ్యక్షులు మేకల నాగిరెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎస్ మద్దిలేటి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సులోచనమ్మ, మాజీ సర్పంచ్ భాస్కర్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు గిత్తల దేవరాజు, రాజు నారాయణ అధికార ప్రతినిధి మైనర్ బాబు, సీనియర్ నాయకులు దేవేంద్ర, బసవరాజు, రఘు గౌడ్, రవీందర్, రైతులు కొమ్ము వీరన్న, బెంజి, గుంగల లక్ష్మన్న, కురువ తిమ్మప్ప, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



కల్వకుర్తి జూన్ 19 (వు దయం ప్రతినిధి) లోక్ సభ ప్రతిపక్ష నేత జాతీయ కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుక లు
కల్వకుర్తి నియోజ[redacted]డ్డి నారాయణరెడ్డి
ఆధ్వర్యంలో గురు[redacted]చారు కల్వకుర్తి,
ఆమనగల్, కర్తాల్,[redacted] పార్టీ ఆధ్వర్యంలో
నిర్వహించిన వేడుక[redacted] ఎమ్మెల్యే కసిరెడ్డి
నారాయణరెడ్డి పా[redacted]కులకు తినిపించి
రాహుల్ గాంధీకి[redacted] తెలిపారు ఈ
కార్యక్రమంలో నా[redacted]జీ సింగ్, శ్రీనివాస్
గౌడ్, మాజీ సర్పం[redacted]తి రెడ్డి, సంజీవ్
కుమార్ యాదవ్,[redacted]వెంకటయ్య గౌడ్,
శ్రీకాంత్, రమాకాం[redacted]కులు పాల్గొన్నారు

## చదుప[redacted]ివృద్ధి సాధ[redacted]ంది

ఆసిఫాబాద్, జూ[redacted] వుదయం ప్రతినిధి): చదువుతోనే
అభివృద్ధి సాధ్యమ[redacted]మ్మెల్యే వెడ్మ బొజ్జు
పటేల్ పేర్కొన్నారు[redacted]డల కేంద్రంలోని
ఎమ్మెల్యే క్యాంపు క[redacted]రణాసిలో ఐఐటీ
సీటు సాధించిన [redacted]ద్యార్థిని ఎమ్మెల్యే
శాలువాతో సత్కరి[redacted]రు. విద్యార్థులు
చదువుతో పాటు[redacted]ాలని అన్నారు.
విశ్వేశ్వర్ ప్రభు[redacted]ప్రసిద్ధి గాంచిన
వారణాసి ఐఐటీ వి[redacted]ఇంజినీరింగ్ లో
సీటు సాధించడం [redacted]

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకల.

## కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్.



పరకాల జూన్ 19 (వుదయం ప్రతినిధి): దేశ ప్రజలకు రాహుల్ గాంధీ నాయకత్వం అవసరమని, కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిర్ణయాలను అడ్డుకొని రక్షించేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ అన్నారు. పరకాల శాసనసభ్యులు రేవురు ప్రకాష్ రెడ్డి ఆదేశానుసారం అఖిలభారత కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం రోజున పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొయ్యడ శ్రీనివాసు మాట్లాడుతూ దేశ ప్రజల ఐక్యత కోసం రాహుల్ గాంధీ జోడో యాత్ర ద్వారా కృషి చేశారన్నారు. యాత్రలో ఇచ్చిన హామీ మేరకు జనగణలో కులగనన చేపట్టాలని కేంద్రంపై ఒత్తిడి తెచ్చి కుల గననకు ఆమోదం తెలిపేలా రాహుల్ గాంధీ కృషి చేశారని తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిత్యవసర సరుకుల ధరలను పెంచి పేదవారిపై భారం మోపుతుందని, దేశంలో కుల మతాల గొడవలు సృష్టించి ప్రజాస్వామ్య వ్యవస్థను బలహీన పరుస్తుందని విమర్శించారు. ప్రజా వ్యతిరేక విధానాలను అడ్డుకొని పార్లమెంటులో ప్రజల పక్షాన నిలిచిన గొప్ప నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీతోనే దేశ ప్రజలకు రక్షణ సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, సేవాదళ్ అధ్యక్షుడు బొచ్చు చందర్, సమన్వయ కమిటీ సభ్యులు చిన్నాల గోనాథ్, ఎండి రంజాన్ అలీ, పోరండ్ల సంతోష్, మేరుగు శ్రీశైలం, బండి సదానందం, చందుపట్ల రాఘవరెడ్డి, నల్లెల్ల అనిల్ , మార్క రఘుపతి గౌడ్, దుబాసి వెంకటస్వామి, జాఫర్ రిజ్వి , వొంటేరు శ్రావణ్ కుమార్, పోరండ్ల వేణు, మంద నాగరాజు, పబ్బ శ్రీనివాస్, పాలకుర్తి శ్రీనివాస్, జంగలి సతీష్, గడ్డం శివ, బొచ్చు శ్రీధర్, జెమిని, బొమ్మ కంటి చంద్రమౌళి, దొమ్మటి నాని, అల్లం శ్రీరామ్, ఏకు రవికుమార్, దుప్పటి సాంబశివుడు, బండారు కృష్ణ, కోటి తదితరులు పాల్గొన్నారు.

## బీచుపల్లి అంజనేయస్వామిని దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ



గద్వాల జూన్ 19 (వుదయం ప్రతినిధి) గురువారం ఎర్రవల్లి మండలంలోని బీచుపల్లి ఆంజనేయ స్వామి దేవస్థానాన్ని విచ్చేసిన రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు దామోదర రాజ నర్సింహని జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్,గద్వాల శాసన సభ్యులు కృష్ణ మోహన్ రెడ్డి, అలంపూర్ శాసనసభ్యులు విజయుడు, జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు మర్యాద పూర్వకంగా కలిసి స్వాగతం పలికారు. అనంతరం మంత్రివర్యులు ఆలయాన్ని దర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. బీచుపల్లి ఆంజనేయ స్వామి ఆలయంలో భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణానికి చేరుకున్న మంత్రివర్యులకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఆలయంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు స్వామివారి కటాక్షాన్ని సూచించే శేష వస్త్రాలను,పవిత్ర ప్రసాదాన్ని అందజేసి అతిథులకు ఆశీర్వాదాలు తెలియజేశారు. అనంతరం ఎర్రవల్లి బెటాలియన్ గెస్ట్ హౌస్‌లో మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ పోలీసుల నుండి గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ,డిఎస్పీ మొగలయ్య, గద్వాల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ నల్ల హనుమంతు, తహసీల్దార్ నరేష్ స్థానిక ప్రజాప్రతి నిధులు, తదితరులు పాల్గొన్నారు.

# జౌళి శాఖ అధికారికి సిపిఐఎంఎల్ వినతి



నారాయణపేట టౌన్ జూన్ 19(వుదయం ప్రతినిధి)నారాయణపేట జిల్లా కేంద్రంలో ఎన్ని హ్యాండ్లూమ్స్, ఫోర్లూమ్స్ ఉన్నాయి ప్రజలకు తెలియచేయాలనీ కోరుతూ సిపిఐ (ఎం ఎల్) మాస్ లైన్ పార్టీ, టియుసిఐ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఉన్న చేనేత జోలి శాఖ అధికారి ఏడికి గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ నారాయణ పేట్ పట్టణ కార్యదర్శి కెంచి నారాయణ మాట్లాడుతూ జిల్లాలో చేనేత పొదుపు పథకం జీవో టాకింగ్ ఏ ఊర్లో ఎన్ని హ్యాండ్లూమ్స్ ఎన్ని మొగ్గాలు, రేషన్ మొగ్గలు జిఓ టాకింగ్ కలిగి ఉన్న చేనేత కార్మికుల వివరాలు ఇవ్వాలని ఆయన ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. పట్టణంలో ఉన్న చేనేత కార్మికుల హ్యాండ్లూమ్ మగ్గాలు, ఫోర్లు మగ్గాలు సంబంధించిన జీవో టాకింగ్ ఎంతమంది చేనేత కార్మికులకు వన్ ప్లస్ వన్ కలిగి ఉన్న పొదుపు పథకం లబ్ధి పొందే కార్మికుల జీవో టాకింగ్ ఆధార్ కార్డు బ్యాంక్ అకౌంట్ లో జీవో టాకింగ్ నంబరు సమాచారం చట్టం కింద సమాచారం ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. గతంలో ఈ పథకం కింద ప్రభుత్వం వన్ ప్లస్ వన్ కార్మికులకు ఉపాధి పథకం ప్రవేశపెడితే నారాయణపేట పట్టణం కార్మికుల కొంతమంది కార్మికులకు వన్ ప్లస్ వన్ ఇవ్వకుండా మగ్గం నేసే కార్మికునికి ఒక్కరికే పథకం వర్తింపజేసి ఖండెలు సుట్టే కార్మికునికి చేయకుండా ఇలాంటి కార్మికులు కొంత మందికి అన్యాయము జరిగినట్లు కార్మికులు ఆవేదన చెందుతున్నారని ఆయన తెలిపారు. పట్టణంలో చేనేత కార్మికులకు జరిగే అన్యాయంపై సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ కార్మికులకు అన్యాయం జరిగితే ఆందోళనలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో ప్రగతిశీల చేనేత కార్మిక సంఘం పట్టణ అధ్యక్షులు తులసి దాస్, నాయకులు చంద్రకాంత్, వెంకట్రావ్, సచిన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు

**రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి**





మక్తల్ జూన్ 19(వుదయం ప్రతినిధి)ప్రతి పేదవాడిని ఆదుకోవాలానేదే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర పశుసంవర్ధక మత్స్య క్రీడలు యువజన శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. గురువారం నర్వ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నర్వ మండల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. 18 నెలలలో నర్వ రూపురేఖలు మార్చి అభివృద్ధి చేశామని తెలిపారు. ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా మూడు కోట్లు ఇందిరమ్మ క్యాంటీన్, అంబులెన్స్ ఇచ్చామని తెలిపారు. నర్వ మండలంలో 5.25 ఎకరాలలో ఇంటర్మీడియట్ కాలేజీ, క్రీడా గ్రౌండ్ తయారవుతుందన్నారు. అర్హులైన వారందరికీ ఇండ్లు ఇస్తామని మంత్రి తెలిపారు. ఇప్పటికే రుణమాఫీ చేశామని, పెన్షన్లు కూడా ఇస్తున్నట్లు తెలిపారు. లబ్ధిదారులు ఇల్లు కట్టుకోవాలని ఇది మంచి అవకాశం అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరిని ఆదుకుంటుందని ఇప్పటికే చాలా మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చిందన్నారు. మహిళలకు బస్సులలో ఉచితంగా ప్రయానించుటకు మహా లక్ష్మి పథకాన్ని ప్రవేశ పెట్టిందన్నారు. మహిళలకు పెద్దపీట వేసి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. మండలాన్ని ఇంకా అభివృద్ధి చేస్తానని ఐదు సంవత్సరాల లో 150 కోట్లు ఇచ్చి నర్వను అగ్రగామిగా నిలబెడతామన్నారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ కాపిలను అందజేశారు. నర్వ మండలం 139, మరికల్ మండలానికి 33 మంది లబ్ధిదారులకు అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తో కలిసి అందజేశారు. అనంతరం కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను మంత్రి, పంపిణీ చేశారు.అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ మాట్లాడుతూ ఇండ్లు లేని వారిని గుర్తించి ఇల్లు కట్టుకోవడానికి రూ.5 లక్షల రూపాయలు విడతల వారి కి ఇస్తున్నామని ఏ ప్రభుత్వం ఇవ్వలేని విధంగా రాష్ట్రంలో ఇంటి నిర్మాణాలు జరుగుతాయని తెలిపారు. నాలుగు విడతలలో రూ .5 లక్షలు ఇస్తున్నట్లు త్వరగా ఇంటి నిర్మాణాలు స్టార్ట్ చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్ పి. సి. ఈ. ఓ. శైలేష్, పిడి హౌసింగ్ శంకర్, డి. ఈ. హరికృష్ణ, తహసీల్దార్ మల్లారెడ్డి, రాంకోటి, చెన్నయ్య సాగర్ మండల నాయకులు, ప్రజాప్రతినిధులు ఎంపీడీవోలు టి. శ్రీనివాస్, కొండన్న,నంగి దేవేందర్ రెడ్డి, పోలీస్ చంద్ర శేఖర్ రెడ్డి, పోలీస్ జగన్మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్‌లో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

నిర్మల్, జూన్ 19వ్రుదయం ప్రతినిధి): కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతంలకు అనుగుణంగా ప్రజా సేవ చేస్తూ ముందుకు వెళ్దామని జిల్లా కాంగ్రెస్ పరిశీలకులు అవేజ్ పేర్కొన్నారు. గురువారం నిర్మల్ డిసిసి క్యాంప్ కార్యాలయంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా కాంగ్రెస్ సిద్ధాంతాలకు కట్టుబడి పార్టీ బలోపేతం కోసం కష్టపడదాని అన్నారు. ఇందులో డిసిసి అధ్యక్షులు కే. శ్రీహరి రావు మాజీ మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



హనుమకొండ, జూన్ 19(వుదయం జిల్లా ప్రతినిధి) : హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని పలు ప్రభుత్వ కార్యాలయాలను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ గురువారం పరిశీలించారు. ఇటీవల హనుమకొండ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన స్నేహ శబరీష్ జిల్లా కలెక్టరేట్ లోని పరిపాలన విభాగం, డీ, ఇ సెక్షన్లతోపాటు ఎలక్షన్ సెల్, మినీ కాన్ఫరెన్స్ హాల్, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్, చైల్డ్ కేర్ సెంటర్, రికార్డు రూమ్, ఎన్ఐసి, వీడియో కాన్ఫరెన్స్ హాల్ ను జిల్లా కలెక్టర్ సందర్శించి అధికారులను కలెక్టర్ పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ వెంట జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వైవి గణేష్, కలెక్టరేట్ ఏవో గౌరీ శంకర్, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఐజ మున్సిపాలిటీలో ఘనంగా రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు వేడుకలు



అలంపూర్ జూన్ 19 (వుదయం ప్రతినిధి)బీసీల సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయాలి హసన్ పర్తి, జూన్ 20 (వుదయం ప్రతినిది)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తన మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన మేరకు బీసీ విద్యార్థులకు ఎలాంటి షరతులు లేకుండా పూర్తి ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించాలనే ప్రధాన డిమాండ్ తో జూన్ 21 న హనుమకొండ ఏకశిలా పార్క్ నందు జరిగే బీసీల సత్యాగ్రహ దీక్షని విజయవంతం చేయాలని, బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు పిలుపునిచ్చారు. దార బోయిన సతీష్ అధ్యక్షతన సుబేదారి లో జరిగిన బీసీ నాయకుల సమావేశంలో పాల్గొన్న డాక్టర్ శేషు మాట్లాడుతూ ర్యాంకుతో సంబంధం లేకుండా బీసీ విద్యార్థులకు పూర్తి ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించాలి. పూలే విదేశీ విద్యా జ్యోతి పథకం ద్వారా విదేశాలకి పంపే బీసీ విద్యార్థుల సంఖ్యను మూడు వందల నుండి రెండు వేలకు పెంచాలి. సంచార జాతుల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలనే ప్రధాన డిమాండ్ లతో జరిగే బీసీల సత్యాగ్రహ దీక్ష కి జిల్లా వ్యాప్తంగా ఉన్న కుల సంఘాలు బీసీ సంఘాలు, విద్యార్థి సంఘాలు, ప్రజా, సామాజిక సంఘాలు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు నూతనకంటి ఆనందం, డాక్టర్ పాలడుగుల సురేందర్, డాక్టర్ ఎర్రబొజ్జు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బండమీదిగూడెం" యువకుల సొంత ఖర్చుతో రోడ్డుపై గుంతల పూడ్చివేత



శాలిగౌరారం, జూన్ 19, (వుదయం ప్రతినిధి): నల్లగొండ జిల్లా, శాలిగౌరారం మండల పరిధిలోని బండమీదగూడెం గ్రామానికి సరైన రోడ్డు లేక వాహనదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.అధికారులు గ్రామానికి వచ్చినప్పుడల్లా రోడ్డుపై ఉన్న గుంటలను చూసి రోడ్డు పనులు చేపిస్తామని అనడమే తప్ప ఆచరణలో శూన్యం.ఊట్కూరు గ్రామం నుండి బండమీదగూడెం గ్రామానికి ఉన్న రెండు కిలోమీటర్ల రహదారి వర్షాకాలం వచ్చిందంటే నీటి గుంటలతో వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. సీసీ రోడ్డును మంజూరు చేయమని ప్రజాప్రతినిధులకు, అధికారులకు గ్రామస్తులు అనేకమార్లు విన్నవించుకున్నారు. అయినను నేటికీ ఎవరు పట్టించుకోకపోవడంతో బండమీదిగూడెం గ్రామ యువకులు, ట్రాక్టర్ డ్రైవర్లు, ప్రజలు స్వచ్ఛందంగా తమ సొంత ఖర్చులతో రోడ్డుపై ఉన్న గుంతలలో మొరం పోసి వాహన దారులకు ఇబ్బందులు కలగకుండా ప్రయత్నం చేశారు.

## మృతుని కుటుంబానికి పరామర్శించిన మాజీ సర్పంచ్



వెల్దండ జూన్ 19 (వు దయం ప్రతినిధి) మండల పరిధిలోని కుప్పగండ్ల గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన దుబ్బ పెద్దమ్మ కుటుంబాన్ని మాజీ సర్పంచ్ ముక్తాల శేఖర్ పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు 3000 రూపాయల ఆర్థిక సహాయం మరియు 25 కిలోల బియ్యం అందజేశారు వారి కుటుంబానికి అన్నివేళలా అండగా ఉంటానని భరోసా కల్పించారు. గోరేటి దశరథం, దుబ్బ దేవయ్య, పారేశా, ఎండి అహ్మద్, గోరేటి బుజ్జయ్య, దుబ్బ వెంకటయ్య, ఊర రాములు ఆయిళ్ల జంగయ్య, మేదర్ రాములు, జల్లెల శీను, మున్నూరు సత్యనారాయణ, పూర రమేష్, మొక్తాల వెంకటయ్య, తాటికొండ యాదయ్య మరియు టిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రభుత్వ పథకాలపై అవగాహన



జన్నారం,జూన్ 19(వుదయం విలేకరి) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జన్నారం ఎస్బిఐ బ్యాంకు మేనేజర్ మహేష్ కోరారు.జన్నారం మండలంలోని కొత్తపేట గ్రామంలో బుధవారం రోజున సాయంత్రం రైతులకు పలు ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ రైతులు సకాలంలో వడ్డీ రుణాలను చెల్లించాలని,వడ్డీ రాయితీలను పొందాలన్నారు. బ్యాంకులో సేవింగ్ ఖాతాలను తెరవాలని దీని ద్వారా పిఎంజెబీవై, పిఎమ్ఎస్బివై లాంటి కేంద్ర ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవడం ద్వారా కుటుంబ సభ్యులందరికీ బీమా సౌకర్యం కూడా కల్పించబడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మేడ్చల్ జిల్లా కలెక్టర్ ని కలిసిన కాంగ్రెస్ నాయకులు...



కుత్బుల్లాపూర్, జూన్ 19,(వుదయం ప్రతినిధి),మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గా మను చౌదరి నూతనంగా నియమితులైన సందర్భంగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆద్వర్యంలో నియోజకవర్గం ఇంచార్జీలు, సీనియర్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే. సుధీర్ రెడ్డి, కూకట్పల్లి నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి వజ్రేష్ యాదవ్, ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి పరమేష్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంధాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోల్ల సంజీవ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# లక్షెట్టిపేట లో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



లక్షెట్టిపేట, జూన్ 19 (వుదయం ప్రతినిధి): లక్షెట్టిపేట పట్టణంలోని స్థానిక విశ్రాంతి భవనంలో రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ నాయకుల కేక్ కట్ చేసి, పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ...భారత దేశ భవిష్యత్ ఆశా జ్యోతి రాహుల్ గాంధీ అని, త్యాగాల కుటుంబం నుండి వచ్చిన గొప్ప నాయకుడు అన్నారు. ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తూ ప్రజల శ్రేయస్సు కోరుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. రాహుల్ గాంధీకాశీ నుండి కన్యాకుమారి భారత్ జోడో యాత్ర నిర్వహించిన నాయకుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఎండి ఆరిఫ్, జిల్లా ఉపాధ్యక్షులు చింత అశోక్ కుమార్, నాయకులు వెంకట్ స్వామి గౌడ్, గుత్తికొండ శ్రీధర్, నవాబ్ ఖాన్, సయ్యద్ హాజీ, హఫీజ్, ఫెరోజ్, హజార్, రాజు, అమీర్, రవీందర్,గొపతి రమేష్,బుద్దె దేవా,రాకేష్,లచ్చన్న, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# వేంసూర్ లో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



సత్తుపల్లి / వేంసూర్ జూన్ 19 (వుదయం ప్రతినిధి) వేంసూర్ మండల పరిధిలోని మర్లపాడులో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వెల్ది జగన్మోహన్రావు పుచ్చకాయల సోమిరెడ్డి ఎండి ఫైజుద్దీన్ ఫక్రుద్దీన్ మేడ వెంకటేశ్వరరావు రంగారెడ్డి రామిరెడ్డి నున్న రంగారావు బొమ్మనబోయిన వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పండగల సాగుతున్న వ్యవసాయము,

**సాగుకు సమాయత్తం అవుతున్న అన్నదాతలు,**
**ప్రభుత్వం విడుదల చేసిన రైతు భరోసా నిధులతో ఆనందం,**
**గతం కంటే గణనీయంగా పెరిగిన సాగు విస్తీర్ణత,**
**అవధులు లేని ఆనందంలో అన్నదాత,**
**జిల్లాలో నేటి వరకు 2,14,347 మంది రైతులకు 243,55,41,698/- రూపాయలను పెట్టుబడి సాయం,**
**జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,**

నాగర్ కర్నూల్ జూన్ 19(వుదయం ప్రతినిధి)ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ , మాట్లాడుతూ%"% రైతులు వానకాలం సాగుపై నాగర్ కర్నూలు జిల్లాలో పండుగాలా వ్యవసాయ పనులు చేస్తున్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు కల్పిస్తున్న సౌకర్యాలను అందిపుచ్చుకొని జిల్లాలో గణనీయంగా పంట విస్తీర్ణత పెరిగిందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వ్యవసాయానికి అవసరమైనా విత్తనాలు క్రిమిసంహారక మందులను జిల్లా వ్యవసాయ అధికారులు రైతులకు పంపిణీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. రైతులకు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలతో పాటు ఈ సంవత్సరం వర్షాలు కూడా ముందుగా రావడంతో జిల్లాలో అన్నదాతలు సంతోషదాయకంగా వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. రైతు సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వం చూపుతున్న ప్రాధాన్యత మరోసారి రైతు భరోసా నిధుల విడుదలతో వెల్లడైంది, వానాకాలం సాగుకు



సిద్ధమవుతున్న ఈ సమయంలో రైతులకు ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలిచేలా ప్రభుత్వం రైతు భరోసా నిధులను జమ చేయడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత వాన కాలంలో 4 లక్షల 80 వేల ఎకరాల్లో వివిధరకాల పంటలు సాగు చెయ్యగా ప్రస్తుత వానాకాలంలో 5 లక్షల 92 వేల ఎకరాల భూముల్లో వివిధ రకాల పంటల సాగుకు రైతాంగం సిద్ధం చేయడం జరిగిందని కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. ఈ నిధుల ద్వారా విత్తనాలు, ఎరువులు, ఇతర సాగు అవసరాలకు సంబంధించి రైతులకు మద్దతు లభించనుండటంతో, చాలా మంది రైతులు ముందుగానే అవసరమైన వ్యవసాయ సామాగ్రిని సిద్ధం చేసుకుంటున్నారు. ఈ విధంగా విత్తనాల సేకరణకు ముందు రైతులకు రైతు భరోసా నిధులు అందడం ఎంతో మేలు జరుగుతుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు, అందుకు అనుగుణంగానే జిల్లా యంత్రాంగం రైతులకు పూర్తి స్థాయి సహాయ సహకారాలు అందించేందుకు సంసిద్ధంగా కృషి చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

నాగర్ కర్నూల్ జిల్లాలో 2025-26 వానాకాలం సీజన్ కు గాను గురువారం సాయంత్రం వరకు రైతు భరోసా క్రింద ఎకరానికి 6000/- చొప్పున 2,47,112 మంది రైతులకు 243,55,41,698/- రూపాయలను రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. జిల్లాలో మిగిలిన రైతులకు మరో వారము రోజులలో విడతల వారిగా ఖాతాలలో డబ్బులు జమ చేయటం జరుగుతుందని, ఇంకా బ్యాంకు అకౌంటు ఎటువంటి తప్పులు వున్నా లేదా కొత్తగా పాస్ బుక్ జారి అయినను అవసరమైన పత్రాలను సంబందిత వ్యవసాయ విస్తరణ అధికారులను మండల వ్యవసాయ అధికారులకు 20వ తేదీ లోపుగా సంప్రదించాలని కోరారు. రైతులు ఎటువంటి అపోహలకు తావివ్వకుండా రైతు భరోసా నిధులు జమ చేసే వరకు వేచి వుండాలని కోరారు.

రైతు భరోసా నిధుల విడుదల ద్వారా ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకున్నందుకు రైతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కృతజ్ఞతలు తెలిపారు. సాగులో జాప్యం కాకుండా సకాలంలో సహాయం అందించడం అభినందనీయమని రైతులు పేర్కొన్నారు.రైతు అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం కొనసాగిస్తున్న చర్యలు భవిష్యత్తులో వ్యవసాయాన్ని మరింత స్థిరంగా, లాభదాయకంగా మార్చనున్నాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# మండల కేంద్రంలో ఘనంగా "రాహుల్ గాంధీ"జన్మదిన వేడుకలు



శాలిగౌరారం,జూన్ 19, (వుదయం ప్రతినిధి): శాలిగౌరారం మండల యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొల్లికొండ గణేష్ ఆధ్వర్యంలో ఏఐసిసి మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా ప్రతి రైతుకు ఎకరాతో సంబంధం లేకుండా రైతు భరోసా అమలు చేయడాన్ని హర్షిస్తూ ముఖ్యమంత్రి చిత్రపటానికి పాదాభిషేకం చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అల్లి సైదులు,మాజీ యంపిటీసి నోముల జనార్దన్ యాదవ్,జిల్లా కార్యదర్శి గూని వెంకటయ్య, ఓబిసి జిల్లా కార్యదర్శి నిమ్మల క్రిష్ణమూర్తి,పెరుమాండ్ల నరేష్ ,బిసి సెల్ మండల అధ్యక్షుడు నోముల రవి యాదవ్ , సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ అన్నెబోయిన అనిల్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బోడ దానయ్య,వడాల రవేష్ ,రామగిరి,లింగోటం, ఆకారం,వంగమర్తి గ్రామ శాఖ అధ్యక్షులు మొగుల్ల శ్రీను,లోడె సత్తయ్య,ఐతగోని సైదులు,గుండె కిషోర్ ,మండల నాయకులు కడారి అంజయ్య,గరిగంటి శంకర్,దొంతూరి రామచంద్రు,పుల్లూరి దేవేందర్,రంగు వీరయ్య,రాచకొండ యాదగిరి,ఎల్లంకి సైదులు,బండారు రవేష్,కంది మహేష్,బొడ్డు సోమలింగం,కడారి యేసు,చాడ,జితేందర్ రెడ్డి,ఐతగోని వెంకన్న (టెంపో),కారె ముత్యాలి,కుక్కడపు దేవయ్య,పాయిలి బిక్షమయ్య,ఐతగోని వెంకన్న (బొడ్రాయి),దాసరి నరేష్,ఊట్కూరి సైదులు ,యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ మండల నాయకులు మాదగోని గోపి,మిర్యాల సాయి,వేముల భరత్,బొల్లికొండ సందీప్,బొల్లెపల్లి నరేష్,కప్పల సైదులు,అన్నెబోయిన సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

– యువజన కాంగ్రెస్ నేత గోవిందు శ్వేత ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు




హనుమకొండ, జూన్ 19(వుదయం జిల్లా ప్రతినిధి) : పార్లమెంట్ ప్రధాన ప్రతిపక్ష నేత,ఎంపీ రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను గురువారం హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ యూత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవిందు శ్వేత ఆధ్వర్యంలో నిర్వహించిన రక్త దానం శిబిరాన్ని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర మీడియా,కమ్యూనికేషన్ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి ప్రారంభించారు.తలసేమియా వ్యాధితో బాధపడుతున్న వారికి రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన గోవిందు శ్వేత ని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అభినందించారు. అనంతరం ప్రధానం చేసిన దాతలకు ఎమ్మెల్యే సర్టిఫికేట్స్ అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. స్వతంత్ర దేశం నుంచి నేటి వరకు ఈ దేశం కోసం ప్రాణత్యాగాలు చేస్తున్న ఏకైక కుటుంబమని,రాహుల్ గాంధీ అట్టడుగు వర్గాలకు అండగా నిలిచేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు చేపట్టిన రాష్ట్రాల్లో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు.గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన రేషన్ కార్డులు,ఆరోగ్యశ్రీ,ఫీజు రీయింబర్స్ మెంట్ లాంటి ఎన్నో పథకాలతో నేడు పేద, మధ్యతరగతి ప్రజలకు మేలు జరుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవిందు శ్వేత, ఏఐసీసీ సభ్యులు డా. పులి అనిల్ కుమార్, కార్పొరేటర్లు తోట వెంకన్న, జక్కుల రవీందర్ యాదవ్, మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రికి వినతి పత్రం అందజేసిన పటాన్ చెరు నాయకులు

పటాన్చెరు, జూన్ 19(ఎ.ఎం.ఎస్): పటాన్ చెరు నియోజకవర్గంలోని రెండు మండలల్లోని రైతు భరోసాను రాష్ట్ర ప్రభుత్వం నిలిపివేసింది. దీనికిగాను పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. వెంటనే స్పందించి జిల్లా కలెక్టర్ కి ఆదేశాలు జారీ చేస్తూ రెండు రోజుల్లో వెంటనే జిన్నారం, పటాన్ చెరు, మండలాల్లో రైతులకు రైతుబంధు నిధులు ఖాతాల్లో జమ కావాలన్నారు.

# [redacted]రంభించిన ఎమ్మెల్యే

[redacted] క్రీడా ప్రాంగణాన్ని సైతం [redacted]రం మున్సిపాలిటీలోని జిల్లా [redacted]యంతో నిర్మించిన అదనపు [redacted]

# భార్య వేధింపులకు భర్త అయిన ఆర్మీ జవాన్ మృతి

శాయంపేట19 (వుదయం ప్రతినిధి)



శాయంపేట మండల కేంద్రంలోని మైలారం గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ అయినా అరికిల్ల ప్రవీణ్

గత తొమ్మిది సంవత్సరాల నుండి దేశానికి ఎన్నో సేవలందించాడు అంతేకాకుండా ప్రవీను వాలీబాల్ క్రీడాకారుడు రాష్ట్రస్థాయిలో అనేక పోటీల్లో పాల్గొని జట్టుకు ఎన్నో విజయాలు అందించాడు అదేవిధంగా తన సొంత గ్రామంలో అయినా మైలారం గ్రామం నుండి ఎంతోమందిని వాలీబాల్ లో తీర్చిదిద్దాడు అలాంటి గొప్ప మనసు ఉన్న ప్రవీణ్ ను విధి వక్కిరించింది నాగారం గ్రామానికి చెందిన అమ్మాయితో ప్రేమ వివాహం జరిగింది కొన్ని రోజుల తర్వాత అమ్మాయి వారి తల్లితండ్రులు మానసికంగా హింసించడం మొదలుపెట్టారు అతను జువాన్ గా విధులు నిర్వహించే బెటాలియన్ వద్దకు వెళ్లి తనపై లేనిపోని అబద్దాలను మోపారు అతనిపై పోలీస్ స్టేషన్లో కేస్ పెట్టారు తనపై వస్తున్న ఆరోపణలపై తీవ్ర వనస్థాపానికి గురై ప్రవీణ్ గత వారం రోజుల క్రితం భార్య మరియు ఆమె కుటుంబ సభ్యులు వేధింపులు తాళలేక పురుగుల మందు తాగి వారం రోజుల నుండి మృత్యు తో పోరాడి బుధవారం ప్రాణాలు కోల్పోయాడు దేశానికి సేవలందిస్తూ అందరితో కలుపుగోలుగా ఉండే ప్రవీణ్ చనిపోవడంతో గ్రామంలో అనేక విషాదఛాయలు అలుముకున్నాయి మహోన్నతమైన వ్యక్తి అయినా ఆర్మీ జవాన్ కు గ్రామ ప్రజలు ఘన నివాళి అర్పించారు

# సిరిపురం జి హెచ్ ఎస్ లో తెలంగాణ పబ్లిక్ స్కూల్ తల్లిదండ్రుల కమిటీలు ఏర్పాటు





మధిర జూన్ 19 (వుదయం ప్రతినిధి) సిరిపురం జి హెచ్ ఎస్ నందు తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు నిర్మాణం కొరకు తల్లిదండ్రులు సమావేశం ను హెచ్ ఎం సి హెచ్, మురళి మోహన్ రావు అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా ప్లానింగ్ కో ఆర్డినేటర్ గ్ చుంచు,రామకృష్ణ, మధిర మండల ఎంఈఓ వై.ప్రభాకర్ అతిథులు గా హాజరై స్కూల్ ఏర్పాటు విధి,విధానాలను వివరించడం జరిగింది. జిల్లాలో ఫైలెట్ ప్రాజెక్టు గా సిరిపురం లో ఈ పాఠశాల ను ఏర్పాటు చేస్తున్నందున గ్రామస్తులు సహకరించాలని తెలియచేశారు. ఈ సమావేశానికి అధిక సంఖ్యలో గ్రామస్తులు, రాజకీయ నాయకులు, తల్లి దండ్రులు పాల్గొన్నారు. గ్రామస్తుల నుండి సలహాలను కమిటీ ఎంపిక కు తీసుకోవడం జరిగింది. అడ్వైజరీ కమిటీ 30 మంది తో, తల్లుల కమిటీ 10 మంది తో 2 కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం మొత్తం సీఆర్పీ కె, బాబురావు కో ఆర్డినేట్ చేయడం జరిగింది. ఏకగ్రీవం గా ఎంపికైన కమిటీ సభ్యులను అధికారులు అభినందించడం జరిగింది. ఏకగ్రీవంగా కమిటీ ఎంపిక కావడానికి సహకరించినందుకు గ్రామస్తులు కు ధన్యవాదాలు తెలియచేశారు.

# ఆకస్మికంగా తనిఖీ చేసిన సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె హైమావతి

హుస్నాబాద్ జూన్ 19(వుదయం ప్రతినిధి): సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ను జిల్లా కలెక్టర్ కే. హైమవతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అడ్మిషన్ లు పెంచాలని అన్ని సౌకర్యాలు అందిస్తున్నాం కాబట్టి అడ్మిషన్ ల సంఖ్య పెంచాలని తెలిపారు. మధ్యానం భోజనం బాగుందా, సబ్జెక్ట్ బాగా చెప్తున్నారా అని పిల్లలను అడిగారు. ఎలాంటి సమస్య అయినా ధైర్యంగా చెప్పాలని పిల్లలకు తెలిపారు. చదువుకుంటున్న పిల్లలు సైతం ప్రతి ఒక్కరు ఒక్కొక్కరి చోపున్న పిల్లలు పాఠశాలలో అడ్మిషన్ తీసుకునేలా చూడాలని తెలిపారు. విద్యార్థులు మంచి విద్యను అందుకుని భవిష్యత్ లో ఉన్నత స్థాయి కి చేరుకుంటే మీకు కుటుంబానికి పాఠశాలకు మంచి పేరు వస్తుందని తెలిపారు. వంట సిబ్బందితో మాట్లాడి డేలీ మెనూ ప్రకారం వంట సామాగ్రి నాణ్యత ప్రమాణాలు పాటించి రుచికరమైన ఆహారాన్ని అందించాలని తెలిపారు. పట్టణం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయుష్ క్లినిక్, ఐ సి టి ఎస్ సెంటర్ లు ఎవరు



లేన్నందున అసహనం వ్యక్తం చేసి ఆసుపత్రి వేళల్లో సమయ వేళ్ళలో తప్పనిసరిగా ఆయా వార్డులో ఉండాలని సిబ్బందిని హెచ్చరించారు. బ్లడ్ బ్యాంక్ కావాలని అడగగా తప్పనిసరిగా వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఫార్మా మెడికల్ స్టోర్ లో రిజిస్టర్ లు మెయింటైన్ చెయ్యాలని కాలం చెల్లిన మందులు వాడకూడదని తెలిపారు. రోగులతో మాట్లాడారూ ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లవద్దని ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు ఉన్నాయని ఇక్కడే వైద్యం చేయించుకోవాలని తెలిపారు. వానకాలం లో అంటువ్యాధులు, పాములు, తేళ్ళు కు నిరోధక టీకాలు సరిపడిన్నని అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ఆసుపత్రి లోపల బయట ఎల్లపుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలి. రోజు వారిగా వచ్చే రోగులకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి సిబ్బందికి తెలిపారు ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా గ్రంథాలయం చైర్మన్ కేడం లింగమూర్తి ఆర్డీవో రామ్మూర్తి వివిధ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# అనుమతులేని ప్రైవేట్ విద్యసంస్థలపై చర్యలు తీసుకోవాలి

## అధికపీజులు వసూలు చేస్తున్న పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

## ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామెర కిరణ్



నాగర్ కర్నూల్ జూన్ 19(వుదయం ప్రతినిధి) జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఏప్సీ సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామెర కిరణ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలకు మౌలిక వసతులు కల్పించాలి పాఠ్యపుస్తకాలు , యూనిఫామ్స్ అందించాలి ప్రైవేట్ విద్యా సంస్థలో యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాలు , ఇతర వస్తువులు తమ పాఠశాలలోనే తీసుకోవాలి అని విద్యార్థులను ఒత్తిడికి గురిచేస్తున అటువంటి పాఠశాల యాజమాన్యాలపై విద్యా హక్కు చట్టం ప్రకారంగా చర్యలు తీసుకోవాలి ప్రైవేట్ పాఠశాల పై అధిక పీజులు వసూలు చేస్తున ప్రైవేట్ పాఠశాల పై చర్యలు తీసుకోవాలి చూసి చూడనట్లు అధికారులు నడవడిక ఉన్నది దాని మూలంగా పీజుల దందాని కొనసాగిస్తున్నారు తక్షణమే వాటిని నియంత్రించాలి ప్రైవేట్ పాఠశాలలు పుట్టగొడుగుల పుట్టుకొస్తున్నాయి అని అన్నారు ప్రభుత్వం నుండి విద్యాశాఖ అధికారుల నుండి ఎలాంటి అనుమతులు లేకుండాలేకున్నా పెద్ద పెద్ద హొల్డింగులు ఏర్పాటు చేసుకొని అడ్మిషన్లు చేస్తున్నారన్నారు ఇంత జరుగుతున్న కూడా %ణజుూ% జిల్లా విద్యాశాఖ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకుండా విచ్చలవిడిగా ప్రైవేట్ కార్పొరేటు పాఠశాలలు రెచ్చిపోతున్నాయి అన్నారు లక్షల రూపాయల్లో ఫీజులు తీసుకుంటూ విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారు ఇప్పటికైనా ప్రభుత్వ అనుమతులు లేకుండా నడుస్తున్నటువంటి ప్రైవేట్ కార్పొరేటు పాఠశాలలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి వాటిని గుర్తించి వెంటనే మూసి వేయాలి లేదంటే జిల్లా విద్యాశాఖ అధికారి , కలెక్టర్ కార్యాలయం ముందు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎండి సయ్యద్ ఎం తారా సింగ్ జిల్లా ఉపాధ్యక్షులు జమాలుద్దీన్ నాయకులు రాజేష్ తదిరులు పాల్గొన్నారు

# డి ఈ ఓ ఆదేశాలు మాకు వర్తించవు

**–మా రూటే సపరేట్ అంటున్న గద్వాల జిల్లా ప్రైవేట్ పాఠశాలలు**

**–కాకతీయ, సరస్వతి పాఠశాలలో అక్రమంగా పుస్తకాల అమ్మకాలు**





గద్వాల జూన్ 19 (వుదయం ప్రతినిధి) గద్వాల్ జిల్లా కేంద్రంలో పాఠశాలలో ఎలాంటి నిబంధనలు పాటించకుండా పాఠశాలల్లోనే అక్రమంగా పుస్తకాలు అమ్ముతూ కనీసం పుస్తకాలపై 5వేల నుండి 8వేల వరకు విద్యార్థి తల్లిదండ్రులను మభ్యపెడుతూ వసూలు చేస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏ ఒక్క పాఠశాలల్లో కూడా పుస్తకాలు అమ్మే విధానం లేదు. కానీ కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల్లో మాత్రం విద్యార్థులను తల్లిదండ్రులను ఒత్తిడి తీసుకొస్తూ ఇక్కడే పుస్తకాలు టై, బెల్ట్, షూ కొనాలని వేల రూపాయలు వసూలు చేస్తున్నారు. అంతేకాకుండా అడ్మిషన్లు పేరు తోటి లక్షల రూపాయలు ఫీజులు తీసుకుంటున్నారు. ఈ సమస్యపై గద్వాల్ మండల విద్యాశాఖ అధికారి ఎంఈఓ గ వచ్చి పుస్తకాలు అమ్ముతున్న ప్రవేట్ పాఠశాలలో వివరణ కోరడం జరిగింది. అంతే కాకుండా పాఠశాలలో ఉన్నటువంటి పుస్తకాలను అమ్మకుండా చర్యలు తీసుకుంటామని ఎంఈఓ హామీ ఇచ్చారు. ధర లేనటువంటి పుస్తకాలు అమ్ముతున్న పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలని వామపక్ష విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. లేని యెడల రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన నిర్వహించి సెక్రటేరియట్ కార్యాలయం లో విద్యాశాఖ అధికారులపై ఫిర్యాదు చేస్తామని డిమాండ్ చేస్తున్నాం. అంతేకాకుండా మా దృష్టికి వచ్చిన ఏ ఒక్క పాఠశాలను కూడా ఇదే తరహా ఉద్యమాలు చేస్తామని డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు హాలింపాష, యు ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి వామన్ పల్లి రంగస్వామి, టి ఎన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి సుభాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఏకలవ్య విద్యాలయంలో సికిల్ సెల్ అనీమియా పై అవగాహన

**–జిల్లా వైద్యాధికారి డాక్టర్ కె వి స్వరాజ్యలక్ష్మి**




వెల్దండ జూన్ 19 (వు దయం ప్రతినిధి) మండల కేంద్రంలోని ప్రపంచ సికిల్ సెల్ అనీమియా పై ఏకలవ్య పాఠశాల లో విద్యార్థులకు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ కె.వి స్వరాజ్యలక్ష్మి పాల్గొన్నారు . ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ గారు మాట్లాడుతూ సికిల్ సెల్ అనీమియా అనేది ఎర్ర రక్త కణాలపై ప్రభావం చూపే జన్యుపరమైన రక్తసంబంధం రక్త రుగ్మత. గిరిజనులలో ప్రభలంగా ఉంటుంది. సాధారణంగా రక్తంలో ఎర్ర రక్తకణాలు గుండ్రంగా ఉంటాయి. ఇవి శరీరంలో వివిధ అవయాలకి ఆక్సిజన్ ను సరఫరా చేస్తాయి. ఈ రుగ్మత కలవారిలో ఎర్ర రక్త కణాలు కొడవలి ఆకారంలో ఉంటాయి. రక్త సరఫరా లో అడ్డంకులు ఏర్పడతాయి. వీరిలో ఎర్ర రక్త కణాల జీవిత కాలం 10 నుంచి 20 రోజులు మాత్రమే ఉంటుంది మరియు ఉత్పత్తి తక్కువగా ఉంటుంది. దీనివలన వీరు తరచుగా రక్తహీనతకు గురవుతారు. శరీరంలో వివిధ అవయవాలకు ఆక్సిజన్ సరఫరా తగ్గుతుంది. చికిత్స తీసుకోకపోతే పరిస్థితి ప్రాణాంతకంగా మారుతుంది. కావున సికిల్ సెల్ అనీమియా వ్యాధి నిర్ధారణకు రక్త పరీక్షలు చేయాలి. నాగర్ కర్నూల్ జిల్లాలో చెంచు జనాభాకు, ఇతర గిరిజనులకు ఇప్పటివరకు 60,546 మందికి సికిల్ సెల్ అనీమియా స్క్రీనింగ్ రక్త పరీక్షలు నిర్వహించాము అని,2047 సంవత్సరం నాటికి భారతదేశంలో సికిల్ సెల్ అనీమియా వ్యాధి లేకుండా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామనీ. డి ఎం హెచ్ ఓ గారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ భీమా నాయక్, డాక్టర్ వెంకట దాస్, సికిల్ సెల్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ప్రదీప్, ప్రిన్సిపల్ సుమన్, వెల్దండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సింధు, డిపిఓ రేణయ్య, క్లస్టర్ కమ్యూనిటీ ఆరోగ్య అధికారి శ్రీనివాసులు, డివిజన్ ఉప మలేరియా అధికారి పర్వతాలు, డి డి ఎం సందీప్, పర్యవేక్షణ సిబ్బంది, రెసిడెన్షియల్ పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, ఎం ఎల్ హెచ్ పి లు, ఏ ఎన్ ఎమ్ లు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

# పార్లమెంటు సభ్యులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు లో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



రాయపర్తి జూన్ 19 (వుదయం ప్రతినిధి ): మండలంలోని కొండూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు వైభవంగా నిర్వహించబతున్న ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి హాజరై, పార్టీ నాయకులు, కార్యకర్తల నడుమ కేక్ కట్ చేసి రాహుల్ గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ రాహుల్ గాంధీ దేశానికి విశ్వసనీయత కలిగిన, ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసే నిజమైన ప్రజానాయకులు. ఆయన నాయకత్వంలో దేశంలో సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజాస్వామ్యం బలపడుతున్నాయి. ఆయన జన్మదినాన్ని మనం ఈరోజు ఒక్క వేడుకగా కాదు, భావితరాలకు ఆశాజ్యోతి చూపించే ఉద్యమంగా జరుపుకుంటున్నాం. ఈ పుణ్యదినాన్ని పురస్కరించుకొని ప్రతి కార్యకర్తలో ఆత్మవిశ్వాసం, సేవాభావం పెరగాలి. రాహుల్ గాంధీ ఆశయాలు సాకారం కావాలని మనమంతా కలసి కృషి చేయాలి, అని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పిలుపునిచ్చారు. గ్రామస్థులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన విభాగం, మహిళా విభాగం కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ వేడుకలు కాంగ్రెస్ కార్యకర్తల ఉత్సాహాన్ని పెంచుతూ, పార్టీ పట్ల భవిష్యత్ లో అంకితభావంతో పనిచేయాలని ప్రేరణనిచ్చాయి.

# డాక్టర్ మట్టా ఆధ్వర్యంలో

**ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు.**



సత్తుపల్లి జూన్ 19 (వుదయం ప్రతినిధి) ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నర్వహించారు. ఈసందర్బంగా అనంతరం కేక్ కట్ చేసి కేకును పంచిపెట్టి రాహుల్ గాంధీ కి శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ మట్టా దయానంద్ మాట్లాడుతూ మీ పట్టుదల, ఓపిక ఎంతో మందికి స్ఫూర్తిని ఇచ్చిందన్నారు. మీరు ఇలాంటి స్ఫూర్తిని కొనసాగించాలని కోరుకుంటున్నామన్నారు. మీ నిజాయితీ కలిగిన కృషితో ప్రజలకు సేవ చేస్తూ,మీకు మంచి ఆరోగ్యం,సంతోషం, విజయాలను సమృద్ధిగా ఇవ్వాలని వారు తెలిపారు,తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఉచిత హామీలను నెరవేర్చా మన్నారు. ఉచిత బస్సు ప్రయాణం,200. యూనిట్లు వరకు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే వంట గ్యాస్,10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ పెంచామని రానున్న రోజుల్లో రాహుల్ గాంధీ నాయకత్వం మరింత బలంగా బలపరిచి రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రి చేయడమే మా లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చల్లగుళ్ళ నర్సింహారావు చల్లగుళ్ళ కృష్ణయ్య సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు,కమల్ పాషా, పింగళి సామియేలు, సత్తుపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు శివా వేణు,సత్తుపల్లి పట్టణం, మండలం కాంగ్రెస్ నాయకులు,గ్రామ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,మున్సిపల్ మాజీ కౌన్సిలర్ల,ఎన్ ఎస్ యు ఐ నాయుకులు, యూత్ కాంగ్రెస్ నాయుకులు తదితరులు పాల్గొన్నారు.

# అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చారు.

**–గ్యారెంటీల్లో ఏ ఒక్కటి కూడా నెరవేర్చ లేదు: లింగాల కమల్ రాజ్ జడ్పీ మాజీ చైర్మన్**



మధిర జూన్ 19 (వుదయం ప్రతినిధి) స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని ఆలోచిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసాను వేస్తామని చెప్తున్నారూ కాంగ్రెస్ ప్రభుత్వం గత సీజన్లో చెప్పిన విధంగా కాకుండా ఈసారైనా రైతులందరికీ రైతు భరోసా 15 వేల రూపాయలను ఇవ్వాలి. మధిర ప్రాంతంలో ఇతర ఆనవాళ్ళు లేకుండా చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. సుజల స్రవంతి త్రాగునీరు స్కీం తీసేసి జాలముడి ప్రాజెక్ట్ కట్టారు దాని నుండి ఇప్పటివరకు చుక్క త్రాగునీరు ఎవరికి అందిన పాపాన పోలేదు. ఆనాటి ముఖ్యమంత్రివర్యులు ఎన్టీ రామారావు శంకుస్థాపన చేసిన బస్టాండ్ అభివృద్ధి పేరుతో తొలగిస్తున్నారు నూతనంగా నిర్మించే బస్టాండ్ కు ఎన్టీఆర్ పేరు పెట్టాలి. మధిర నియోజకవర్గ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉండేందుకు ఆనాటి కేసిఆర్ ప్రభుత్వం మధిరలోని నిర్మించిన 100 పడకల ఆసుపత్రిని వెంటనే ప్రారంభించి ప్రజలకు వినియోగంలోకి తీసుకురావాలి. ప్రైవేట్ ఆసుపత్రులను ప్రారంభిస్తున్న భట్టి విక్రమార్కకి మధిరలో నిర్మించిన 100 పడకల ఆసుపత్రిని ప్రారంభించేందుకు సమయం సరిపోవడం లేదా. మధిర పట్టణ సుందరీకరణలో భాగంగా ఆనాటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో మధిరలో ట్యాంక్ బండ్ ను నిర్మించాం ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ ట్యాంక్బండ్ పరిస్థితి అధ్వానంగా తయారయింది. కొన్ని కోట్ల రూపాయలతో ట్యాంక్ బండ్ ప్రాంతంలో నూతన మార్గాన్ని ఏర్పాటు చేస్తానన్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఇప్పటివరకు ఆ పనులను మొదలు పెట్టలేదు. ట్యాంక్ బండ్కు అనే సౌకర్యాలు కల్పించి వినియోగంలోకి తీసుకొచ్చే విధంగా బట్టి విక్రమార్క అధికారులు ఆదేశించాలి. మధిర ఆర్ఓబిపై మరమ్మత్తు పనుల కోసం 70 లక్షల కేటాయించారు కానీ ఇప్పటివరకు ఆ పనులను చేయలేకపోయారు. మధిరలో నిర్మిస్తున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణ ఎవరికి అర్థం కాని పరిస్థితుల్లో అయోమయంగా ఉన్నారు. పెద్ద పెద్ద పైపులతో డ్రైనేజ్ మరియు వర్షపునీరు నిలవకుండా ఉంటుందని ఆలోచనలో ఉన్న ప్రజలకు ఈ నిర్మాణాలు పైపులను చూసి ఏం మాట్లాడాలో తెలియని పరిస్థితుల్లో ఉన్నారు మధిర మున్సిపాలిటీ ప్రజలు. ప్రెస్ మీట్ లో చితారు నాగేశ్వరరావు, అరిగే శ్రీనివాసరావు, బోగ్గుల భాస్కర రెడ్డి, యన్నం శెట్టి అప్పారావు, డోకుపర్తి సత్యం బాబు,కోన నరేందర్ రెడ్డి, చావా వేణు, కపిలవాయి జగన్మోహన్ రావు, ఐలూరి ఉమామహేశ్వర్ రెడ్డి,వివిధ హోదాల్లో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మండలంలో సుడిగాలి పర్యటన చేసిన ఎమ్మెల్యే

**–ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల 1.90 లక్షల నిధులు మంజూరు**



వరంగల్ జిల్లా రాయపర్తి మండల పరిధిలోని కొలనాపల్లి, కేసవపురం, గన్నారం, తిర్మాలయపల్లి, కొండూరు, బురాన్పల్లి , కాట్రాపల్లి పోతిరెడ్డిపల్లి, కిష్టాపురం, ఆర్ అండ్ ఆర్ కాల నీ వెంకటేశ్వరపల్లి సన్నూరు, ఊకల్ , కొండాపురం , గట్టిగల్, జగనాథపల్లి మైలారం, మహబూబ్నగర్, బంధన పెల్లి కొత్తూరు పేర్కవేడు రాయపర్తి గ్రామాలలో సిఆర్ఆర్ 1.90 లక్షల నిధుల ద్వారా మంజూరైన సీసీ రోడ్లు , డ్రైనేజీ నిర్మాణ పనులకు పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి భూమి పూజ శంకుస్థాపన కార్యక్రమాలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో పేద ప్రజలకు, పల్లెలకు, తాండాలకు న్యాయం జరుగుతోంది. ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయాలన్నదే దృఢ సంకల్పం. ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పిస్తూ ముందుకు వెళ్తున్నాం. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలబెడుతున్నాం. అన్ని రంగాల్లో తెలంగాణను దేశంలోనే నెంబర్ 1 రాష్ట్రంగా మార్చాలన్న దిశగా చర్యలు తీసుకుంటున్నాం, అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కొండూరు గ్రామంలో మంజూరులో ఉన్న బ్రిడ్జను స్వయంగా సందర్శించిన ఎమ్మెల్యే , పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులు కాంట్రాక్టర్లను ఆదేశించారు. పనుల నాణ్యత విషయంలో రాజీపడకూడదని, ప్రజలకు ఉపయోగపడే విధంగా సమయపూర్వకంగా పూర్తిచేయాలన్నారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక బ్లాక్, మండల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అభివృద్ధి పనులకు శంకుస్థాపన కావడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ప్రజలకు చేరువగా ఉండే నాయకత్వం, అభివృద్ధిపై నిబద్ధత ఉన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గ్రామస్థులు అభినందించారు..

# పటాన్చెరు రైతులకు రైతు భరోసా నిధులను తక్షణమే విడుదల చేయండి

**–సంగారెడ్డి జిల్లా, పటాన్చెరు టౌన్**

**– పటాన్చెరు రైతులకు రైతు భరోసా నిధులను తక్షణమే విడుదల చేయండి**

**– మంత్రి తుమ్మలకు విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే జీఎంఆర్**

**– ప్రతి రైతుకు రైతు భరోసా అందించే వరకు అండగా ఉంటాం**



వ్యవసాయాన్ని నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న రైతులకు ఆర్థిక భరోసా కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రైతు భరోసా నిధులు పటాన్చెరు నియోజకవర్గంలోని రైతులకు జమ కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని.. తక్షణమే నిధులు విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మూడు రోజుల క్రితం రాష్ట్రవ్యాప్తంగా రైతులందరికీ రైతు భరోసా నిధులు విడుదల చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు ప్రకటించిన నేపథ్యంలో.. పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని 27,120 మంది రైతులకు నిధులు జమ కాలేదన్న విషయం తెలియడంతో.. గురువారం ఉదయం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి ఫోన్ చేసి.. రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలియజేశారు.. రైతు భరోసా నిధులు జమ కాకపోవడంతో వ్యవసాయ పనులు ప్రారంభించడం కష్టతరంగా మారిందని తెలిపారు. నియోజకవర్గ పరిధిలో ఐదు మండలాలు ఉండగా.. కేవలం గుమ్మడిదల మండల రైతులకు మాత్రమే నిధులు జమ అయ్యాయని తెలిపారు. మిగిలిన రామచంద్రపురం, అమీన్పూర్, పటాన్చెరు, జిన్నారం మండలాల పరిధిలోని 27,120 మంది రైతులు 43,302 ఎకరాల్లో వ్యవసాయం సాగు చేస్తున్నారని.. వీరందరికీ తొలి విడత రైతు భరోసా ద్వారా 12 కోట్ల 99 లక్షల రూపాయలు నిధులు విడుదల కావలసి ఉందని తెలిపారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి తుమ్మల.. అతి త్వరలో రైతులందరికీ రైతు భరోసా నిధులు అందజేస్తామని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే జీఎంఆర్ తెలిపారు. ఈ అంశంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. అర్హులైన ప్రతి రైతుకు రైతు భరోసా అందించే వరకు తాను అండగా ఉంటానని పటాన్చెరు రైతాంగానికి ఎమ్మెల్యే జీఎంఆర్ హామీ ఇచ్చారు.





# బిజినెస్



## మళ్లీ పెరిగిన బంగారం ధరలు..



బంగారానికి మళ్లీ రెక్కలు వచ్చేశాయి. ఇరాన్ – ఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో పెట్టుబడులకు సేఫ్ అయిన బంగారం వైపు ఇన్వెస్టర్లు చూస్తుండటంతోబంగారం ధర లక్ష మార్కు దాటి పరుగులు తీస్తోంది. బంగారం ధరలు ఆల్‌టైమ్ గరిష్టంలో ట్రేడ్ అవుతున్నాయి. అంతర్జాతీయంగా ఈక్విటీ మార్కెట్లపై ఒత్తిడి, ముడిచమురు ధరలు పెరగడం వంటి అంశాలు పసిడి ధరల పెరుగుదలకు ప్రధాన కారణంగా నిలుస్తున్నాయి. వెండి ధరలు కూడా గరిష్ట స్థాయిల్లోనే కొనసాగుతున్నాయి. తాజాగా.. కూడా బంగారం ధరలు పెరిగాయి.. జూన్ 19 2025 గురువారం ఉదయం వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. దేశీయంగా 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర 1,01,080 ఉండగా.. 22 క్యారెట్ల ధర 96,650 లుగా ఉంది. బంగారం రూ. 170 మేర ధర పెరిగింది. వెండి కిలో పై రూ.1000 పెరిగి.. రూ.1,12,000లుగా ఉంది. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,01,080 ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.92,650 లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర రూ.1,21,000లుగా ఉంది.విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.1,01,080 ఉంటే.. 22 క్యారెట్ల ధర రూ.92,650లుగా ఉంది. కిలో వెండి ధర రూ.1,22,000 లుగా ఉంది.ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.1,01,210, 22 క్యారెట్ల ధర రూ.92,800 లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర రూ.1,12,000లుగా ఉంది.ముంబైలో 24 క్యారెట్ల ధర రూ.1,01,080, 22 క్యారెట్ల ధర రూ.92,650 గా ఉంది. వెండి ధర కిలో రూ.1,12,000లుగా ఉంది.చెన్నైలో 24 క్యారెట్ల ధర రూ.1,01,080 లు ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.92,650 లుగా ఉంది. వెండి ధర కిలో రూ.1,22,000 లుగా ఉంది. బెంగళూరులో 24 క్యారెట్ల ధర రూ.1,01,080, 22 క్యారెట్ల ధర రూ.92,650 గా ఉంది. వెండి ధర కిలో రూ.1,12,000 లుగా ఉంది.

## ఈ బైక్స్ సూపర్ స్మార్ట్..

### లుక్స్‌తో పాటు అదిరేలా ఫీచర్స్..!



ఇటీవల కాలంలో స్మార్ట్ ఫోన్ వాడకం బాగా పెరిగింది. ముఖ్యంగా స్మార్ట్ ఫోన్ మన జీవితంలో భాగమైపోయింది. ఈ నేపథ్యంలో చాలా బైక్ కంపెనీలు స్మార్ట్ ఫోన్ కనెక్టవిటీతో పాటు టచ్ స్క్రీన్ సదుపాయంతో బైక్స్‌ను లాంచ్ చేస్తున్నాయి. ముఖ్యంగా యువతను అమితంగా ఆకర్షిస్తున్న సూపర్ బైక్‌లు టచ్ స్క్రీన్ ఫెసిలిటీతో ఆకట్టుకుంటున్నాయి.

బజాజ్ డామినార్ 400 బైక్ రూ.2.38 లక్షల ధరతో లాంచ్ చేశారు. ఈ బైక్ డాట్–మ్యాట్రిక్స్ ఎల్‌సీడీ/టీఎఫ్‌టీ –శైలి ఇన్స్ట్రుమెంట్ క్లస్టర్ ఉంది. ఇది బజాజ్ రైడ్ యాప్ ద్వారా బ్లూటూత్ కనెక్టివిటీని అందిస్తుంది. కాల్/ ఎస్ఎంఎస్ హెచ్చరికలు, సంగీత నియంత్రణకు మద్దతు ఇస్తుంది. బ్లూటూత్ ఇంటిగ్రేషన్‌తో, డిస్ప్లే టర్న్–బై–టర్న్ నావిగేషన్ సూచనలను అందిస్తుంది. రైడర్లు రైడ్ చేసే సమయం, సగటు ఇంధన సామర్థ్యం, ల్యాప్ టైమర్ వంటి రియల్ టైమ్ గణాంకాలను యాక్సెస్ చేయవచ్చు. హీరో కరిజ్మా ఎక్స్ఎంఆర్ బైక్ రూ 1.81 లక్షల ధరతో అందుబాటులో ఉంటుంది.

4.2 అంగుళాల ఫుల్ కలర్ టీఎఫ్‌టీ ఇన్స్ట్రుమెంట్ క్లస్టర్‌తో పాటు హీరో కనెక్ట్ యాప్ ద్వారా బ్లూటూత్ కనెక్టివిటీ అందుబాటులో ఉంది. అందువల్ల కాల్స్, ఎస్ఎంఎస్ అలర్ట్స్, మ్యూజిక్ కంట్రోల్, ఫోన్ బ్యాటరీ స్టేటస్‌ను తెలుసుకోవచ్చు. క్లస్టర్ రియల్–టైమ్ ఇంధన సామర్థ్యం, గేర్ షిఫ్ట్, తక్కువ–ఇంధన హెచ్చరికలు, యాంబియంట్ లైట్ సర్దుబాట్లను కూడా ప్రదర్శిస్తుంది. ఈ బైక్ 124.7 సీసీ సింగిల్–సిలిండర్, లిక్విడ్–కూల్డ్ ఇంజిన్‌తో రైడర్లకు కొత్త అనుభూతిని ఇస్తుంది. హోండా ఎస్ఎక్స్ 200 బైక్ రూ. 1.69 లక్షల ధరతో అందుబాటులో ఉంటుంది. ఈ బైక్‌లో పాత ఎల్‌సీడీ సెటప్ స్థానంలో 4.2 అంగుళాల ఫుల్ కలర్ ఇన్స్ట్రుమెంట్ క్లస్టర్‌తో ఆకట్టుకునేలా డిజైన్ చేశారు. హోండా రోడిసింక్ యాప్ ద్వారా బ్లూటూత్ కనెక్టివిటీని అనుమతిస్తుంది. అలాగే కాల్/ ఎస్ఎంఎస్ అలెర్ట్స్, సంగీత కంట్రోల్, ఫోన్ బ్యాటరీ స్టేటస్‌ను కూడా చూపుతుంది. అయితే టర్న్– బై–టర్న్ నావిగేషన్‌తో పాటు 184.4 సీసీ ఎన్ఐ ఇంజిన్‌తో ఆకట్టుకుంటుంది. కేటీఎమ్ 390 డ్యూక్ బైక్ రూ.2.96 లక్షల ధరతో లాంచ్ చేశారు. ఈ బైక్‌లో డ్యూక్ రేస్–ఫోకస్డ్, బ్లూటూత్–ఎనేబుల్డ్ 5 అంగుళాల టీఎఫ్‌టీ డిస్ ప్లే ఆకట్టుకుంటుంది.

## పాత షేర్ సర్టిఫికెట్ కనిపించిందా..? దాన్ని వదిలేస్తే నష్టపోయినట్టే..!



పాత ఇంటిని బాగు చేస్తున్నప్పుడో, బీరువాలు, పెట్టెలను సర్దుతున్నప్పుడో మన తాత, తండ్రుల నాటి అనేక వస్తువులు బయటపడుతుంటాయి. వాటిలో పాత ఫొటోలు, ఆనాటి వస్తువులు, పాత షేర్ సర్టిఫికెట్లు కూడా దొరుకుతుంటాయి. ఫొటోలు, వస్తువులను దాచుకున్నా పాత షేర్ సర్టిఫికెట్లను మాత్రం బయట పడేస్తుంటారు. ఎందుకంటే అవి ఇప్పుడు పనికిరావని భావిస్తారు. ప్రస్తుతం డీమ్యాట్ ఖాతాల ద్వారానే షేర్ల అమ్మకాలు, కొనుగోలు జరుగుతున్నాయి. లావాదేవీలన్నీ ఆన్ లైన్ లోనే పూర్తవుతున్నాయి. అయితే పాత షేర్ సర్టిఫికెట్ల వాటాలను కూడా ప్రస్తుతం డీమ్యాట్ ఖాతాలోకి జమ చేసుకోవచ్చు. పెట్టుబడిదారులు తమ షేర్లు, సెక్యూరిటీలను ఎలక్ట్రానిక్ రూపంలో డీమ్యాట్ ఖాతాలో దాచుకుంటారు. దీని వల్ల భౌతిక పత్రాల అవసరం ఉండదు. సెక్యూరిటీలు, షేర్లను కొనుగోలు చేయడం, అమ్మడం చ్ఛాలా సులభంగా జరుగుతుంది. మీరు షేర్లు కొంటే డీమ్యాట్ ఖాతాలో జమ అవుతాయి. విక్రయిస్తే మీ ఖాతా నుంచి బయటకు వెళ్లిపోతాయి. ఇదంతా నేటి ఆధునిక ప్రక్రియ. గతంలో షేర్లను సర్టిఫికెట్ల రూపంలో అందజేసేవారు. అలాంటి పాత షేర్లను డీమెటీరియలైజేషన్ ద్వారా డీమ్యాట్ ఖాతాలో జమ చేయవచ్చు. పాత షేర్ సర్టిఫికెట్లను, భౌతిక వాటాలను డీమెటీరియలైజేషన్ ద్వారా డీమ్యాట్ ఖాతాలోకి మార్చుకోవడం చాలా ముఖ్యం. మీ షేర్లకు మెరుగైన భద్రత లభిస్తుంది. భౌతికంగా ఉంటే దొంగతనం, నష్టం, ఫోర్జరీ జరిగే అవకాశం ఉంటుంది. వాటిని ఎలక్ట్రానిక్స్ రూపంలో మార్చుకుంటే ఎలాంటి ఇబ్బంది ఉండదు. మీ వాటాలను చాలా సులభంగా పర్యవేక్షించుకోవచ్చు. అన్నింటినీ ఒకే చోట చూడవచ్చు. తద్వారా పోర్టుఫోలియో నిర్వహణ సజావుగా జరుగుతుంది. డీమెటీరియలైజేషన్ గురించి చాలామందికి తెలియదు. దీంతో పాత షేర్ సర్టిఫికెట్లను నిర్లక్ష్యం చేస్తుంటారు. ఇలాంటి వారికి ఆన్ లైన్ బ్రోకింగ్ యాప్ అయిన జెరోదా సాయం చేస్తుంది. కేవలం మూడు దశల ప్రక్రియతో భౌతిక షేర్లను డీమెటీరియలైజేషన్ చేసుకోవచ్చు. దీని కోసం అవసరమైన పత్రాలను సిద్ధం చేసుకోవాలి. ఆన్ లైన్ ధ్రువీకరణ కోసం అన్ని పత్రాలు సమర్పించాలి. అంటే పూర్తి చేసిన డీమెటీరియలైజేషన్ అభ్యర్థన ఫారం (డీఆర్ఎఫ్), పాన్ కార్డు కాపీ, ఒరిజనల్ షేర్ సర్టిపికెట్లు, చిరునామా రుజువు పత్రాలు అందజేయాలి. డాక్యుమెంట్లు అందజేసిన తర్వాత సుమారు 25 రోజుల్లో పని పూర్తవుతుంది.

## ఖాళీగా ఉంటే కుదరదు.. టీసీఎస్ ఉద్యోగులకు కొత్త విధానం




ఏ సంస్థ అయినా ప్రగతి పథంలో పయనించడానికి ఉద్యోగుల పనితీరు చాలా కీలకం. వారందరూ ఆ సంస్థ లక్ష్యాలకు అనుగుణంగా విధులు నిర్వర్తించినప్పుడే ఉన్నత స్థానానికి చేరుకుంటుంది. దీని వల్ల ఆ కంపెనీతో పాటు ఉద్యోగులకు కూడా ఎంతో ప్రయోజనం కలుగుతుంది. దీనిలో భాగంగా టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) తన ఉద్యోగుల కోసం కొత్త పని విధానం తీసుకువచ్చింది. దాని ప్రకారం ప్రతి ఉద్యోగికి ఏడాదికి కనీసం 225 రోజులు క్లయింట్ ప్రాజెక్టుల్లో పనిచేయాలి. గరిష్టంగా 35 రోజులు మాత్రమే బెంచ్ (ప్రాజెక్టు లేని సమయం)లో ఉండవచ్చు. ఈ విధానం జూన్ 12 నుంచి అమల్లోకి వచ్చింది. ఉద్యోగుల ఖాళీ సమయాన్ని తగ్గించి, సంస్థ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేసేలా ప్రోత్సాహించడం దీని ప్రధాన ఉద్దేశం. ది రిసోర్స్ మెనేజ్ మెంట్ గ్రూప్ (ఆర్ఎంజీ) గ్లోబల్ హెడ్ చంద్రశేఖరన్ రామ్ కుమార్ ఈ కొత్త పని విధానాన్ని రూపొందించారు. టీసీఎస్ లోని శ్రామిక శక్తి విస్తరణను ఆర్ఎంజీ పర్యవేక్షిస్తుంది.

ప్రతి ప్రాజెక్టుకు ప్రతిభ కలిగిన వారిని కేటాయించేలా చూస్తుంది. ఉద్యోగులందరికీ అన్ని సమయాల్లో ప్రాజెక్టులు కేటాయిస్తుంది. కొత్త విధానం వల్ల అనేక ప్రయోజనాలు కలుగుతాయని ఆ సంస్థ ప్రతినిధులు చెబుతున్నారు. ఉద్యోగులు ఎక్కువ కాలం బెంచ్ లో ఉంటే జీతం, కెరీర్ గ్రోత్, విదేశీ అవకాశాలు తదితర వాటిపై ప్రతి కూల ప్రభావం పడుతుందన్నారు. కొత్త నిబంధనల ప్రకారం ప్రాజెక్టు లేని ఉద్యోగులు తమకు తాముగా పని వెతుక్కోవాలి. అంటే బెంచ్ లో ఉన్న ఉద్యోగి తమ యూనిట్ లేదా, రీజినల్ ఆర్ఎంజీని సంప్రదించాలి. సంస్థ అందించే అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి. తద్వారా తమ నైపుణ్యాలను పెంచుకునేందుకు చర్యలు తీసుకోవాలి. బెంచ్ లో ఉండే ఉద్యోగులు రోజుకు 4 నుంచి 6 గంటల పాటు టీసీఎస్ ఐఇవాల్వ్, ఫ్రోస్కో ప్లే, వీఎల్ఎస్ వంటి అంతర్గత ప్లాట్ ఫాంలతో పాటు, లింక్డ్ ఇన్ వంటి బయట వాటిని నేర్చుకోవాలి. ఆర్ఎంజీ సిఫారసు చేసిన విధంగా వ్యక్తిగత సెషన్లకు హాజరుకావాలి. టీసీఎస్ లో పనిచేసే ఉద్యోగులందరూ తప్పనిసరిగా ఆఫీసుకు రావాలని నిబంధనలు చెబుతున్నాయి. వారందరూ ఆఫీసు నుంచి పని చేయాల్సి ఉంటుంది. వర్క్ ఫ్రం హోమ్, ఫ్లెక్సిబుల్ పని ఏర్పాట్లకు అనుమతి ఇవ్వరు.

## విప్రో ఇన్‌ఫ్రా ఇంజనీరింగ్‌కు ఫ్రెంచ్ కంపెనీలో మెజారిటీ వాటా



ఫ్రాన్స్‌కు చెందిన విమానాల విడిభాగాల తయారీదారు లౌక్ గ్రూప్‌లో మెజారిటీ వాటా కొనుగోలు చేస్తున్నట్లు ఇంజనీరింగ్ అండ్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ విప్రో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇంజనీరింగ్ (డబ్ల్యూఐఎన్) బుధవారం తెలిపింది. ప్రస్తుతం ప్యారిసలో జరుగుతున్న ఎయిర్‌షోలో ఇరువర్గాలు ఒప్పందం కుదుర్చుకున్నాయి. అయి తే, ఎంత వాటా, ఎంతకు కొనుగోలు చేస్తున్న వివరాలను మాత్రం డబ్ల్యూఐఎన్ వెల్లడించలేదు. మరికొద్ది నెలల్లో ఈ కొనుగోలు ఒప్పందం పూర్తి కావచ్చని అంచనా. ఈ డీల్ పూర్తయ్యాక కంపెనీ పేరును విప్రో లౌక్‌గా మార్చనున్నారు. 50 ఏళ్ల నాటి కుటుంబ యాజమాన్య సంస్థ అయిన లౌక్ గ్రూప్.. పలు అంతర్జాతీయ ఏరోస్పేస్ కంపెనీలకు విమానాల విడిభాగాలను సరఫరా చేస్తోంది. హైదరాబాద్‌కు చెందిన రఘు వంశీ ఏరోస్పేస్ గ్రూప్ ప్రస్తుతం పారిసలో జరుగుతున్న 55వ అంతర్జాతీయ ఎయిర్ షోలో తన ఆధునిక డిఫెన్స్ అండ్ ప్రొపల్షన్ టెక్నాలజీలను ప్రదర్శించింది. దేశీయంగా తయారు చేసిన మైక్రో టర్బోజెట్ ఇంజన్ల నుంచి హై పెర్‌ఫార్మెన్స్ కామికేజ్ డ్రోన్లను ప్రదర్శనలో ఉంచినట్లు కంపెనీ తెలిపింది.

# జాతీయం – అంతర్జాతీయం

## శుభాంశు శుక్లా అంతరిక్ష యాత్ర మళ్లీ వాయిదా



భారత వ్యోమగామి శుభాంశు శుక్లా అంతరిక్ష యాత్ర మరోసారి వాయిదా పడింది. జూన్ 19న రోదసి యాత్ర ఉంటుందని తొలుత ఇస్రో తెలిపినప్పటికీ, అది 22 కు వాయిదా పడింది. ఇప్పటికే సాంకేతిక కారణాలతో యాక్సియం 4 ప్రయోగం పలుమార్లు వాయిదా పడిన సంగతి తెలిసిందే. ఈ మిషన్ కోసం ఉపయోగిస్తున్న ఫాల్కన్ 9 రాకెట్‌లో ద్రవ ఆక్సిజన్ లీక్ అవుతున్నట్టు అధికారులు గుర్తించడంతో ఈనెల 11న జరగాల్సిన ప్రయోగాన్ని వాయిదా వేశారు. ఆ సమస్య పరిష్కారమైనట్టు తెలిపిన ఇస్రో, 19 వ తేదీన రోదసీ యాత్ర ఉంటుందని వెల్లడించింది. అయితే తాజాగా ఇది మళ్లీ వాయిదా పడినట్టు ఇస్రో తెలిపింది. " ప్రయోగ తేదీపై ఇస్రో బృందం యాక్సియం స్పేస్‌తో సుదీర్ఘ చర్చలు జరిపింది. ప్రయోగ సంసిద్ధతపై నాసా, స్పేస్‌ఎక్స్‌తో యాక్సియం స్పేస్ సంప్రదింపులు జరిపింది.


ఇటీవల చేపట్టిన మరమ్మతులు, వాతావరణ పరిస్థితులు, సిబ్బంది ఆరోగ్య పరిస్థితిని పరిగణన లోకి తీసుకుని జూన్ 22ను తదుపరి ప్రయోగ తేదీగా యాక్సియం స్పేస్ వెల్లడించింది" అని ఇస్రో తెలిపింది.

## పాక్‌తో కాల్పుల విరమణలో మీ ప్రమేయం లేదు




న్యూఢిల్లీ : గతనెల భారత్ – పాకిస్తాన్ మధ్య కాల్పుల విరమణ విషయంలో అమెరికా మధ్యవర్తిత్వం కానీ ఆదేశం పాత్ర కానీ లేదని,అలాగే ఆ ఘర్షణ సమమయంలో అమెరికా –భారత్ మధ్య వాణిజ్య ఒప్పందం పై ఎలాంటి చర్చ జరగలేదని ప్రధాని నరేంద్రమోడీ స్పష్టం చేశారు. అమెరికా ప్రెసిడెంట్ డోనాల్డ్ ట్రంప్ తో ఫోన్ లో మాట్లాడుతూ మోడీ రికార్డును సరిదిద్దా రు. కెనడాలో జి–7 శిఖరాగ్ర సమావేశానికి వెళ్లి తిరిగి వస్తుండగా వైట్ హౌస్‌కు రావాలన్న ట్రంప్ ఆహ్వానా న్ని కూడా మోదీ తిరస్కరించారు. జూన్ 18న తాను క్రొయేషియాకు వెళ్లాల్సిఉందని ఆయన పేర్కొన్నారు. ట్రంప్ అభ్యర్థన మేరకు ఆయనతో ప్రధాని జరిపిన 35 నిముషాల సంభాషణపై విదేశాంగ కార్యదర్శి వి క్రమ్ మిస్రీ మాట్లాడారు. పాక్ భారత సాయుధ ఘ ర్షణ సమయంలో ఏ సమయంలోనూ, ఏ స్థాయిలోనూ కూడా అమెరికా– భారత్ మధ్య వాణిజ్యం గురించి కానీ, ఇరుదేశాల మధ్య అమెరికా మధ్యవర్తిత్వం గురించి కానీ ఎటువంటి చర్చ జరగలేదని ప్రధాని మోడీ ప్రెసిడెంట్ ట్రంప్ కు స్పష్టం చేశారని మిస్రీ వివరించారు. ప్రధాని మోదీ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తో దాదాపు 35 నుషాలపాటు ఫోన్ లో మాట్లాడారని విక్రమ్ మిస్రీ ప్రకటించారు. చర్చ సందర్భంగా ప్రధాని మోడీ ఆపరేషన్ సిందూర్‌పై ట్రంప్ కు వివరించారని పేర్కొన్నారు. మే 7న భారతదేశం ఆపరేషన్ సిందూర్ ప్రారంభించినతర్వాత ఉ భయనాయకుల మధ్య నేరుగా జరిగిన తొలి సంభాషణ ఇది. అనంతరం కొద్ది గంటల తర్వాత పాక్ ఆర్మీ చీఫ్ ఫీల్డ్ మార్షల్ అసీమ్ మునీర్, ట్రంప్ మధ్య సమావేశం జరిగినట్లు తెలిసింది. సైనిక చర్యను నిలిపి వేయాలన్న పాకిస్తాన్ అభ్యర్థన మేరకు రెండుదేశాల సైనిక అధికారుల మధ్య నేరుగా సంభాషణలు జరిగాయని ప్రధాని చెప్పినట్లు విక్రమ్ మిస్రీ వివరించారు.అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మాత్రం తాను కాల్పుల విరమణకు మధ్యవర్తిత్వం వహించానని, వాణిజ్యాన్ని నిలిపి వేస్తానని బెదిరించడం ద్వారా రెండు దేశాలను బలవంతంగా యుద్ధం విరమణకు ఒప్పించానని పదే పదే పేర్కొన్నారు.

## వాహనదారులకు గుడ్‌న్యూస్ చెప్పిన కేంద్ర ప్రభుత్వం




న్యూఢిల్లీ: వాహనదారులకు కేంద్రప్రభుత్వం శుభవార్త అందించింది. జాతీయ రహదారులపై ప్రయాణంపై కీలక నిర్ణయం తీసుకుంది. త్వరలో ఫాస్టాగ్ వార్షిక పాస్‌ను అందుబాటులోకి తీసుకురానున్నట్లు ప్రకటించింది. ఈ వార్షిక పాస్ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15వ తేదీ నుంచి అందుబాటులోకి రానుంది. ఈ పాస్ కావాలంటే రూ.3 వేలు చెల్లించాల్సి ఉంటుంది. దీంతో 200 ట్రిప్పులు (ఏది ముందైతే అది) చెల్లుబాటు అవుతుంది. ఈ విషయాన్ని కేంద్రమంత్రి నితిన్ గడ్కరి ఎక్స్‌లో పోస్ట్ చేశారు. కారు, జీపులు, వ్యాన్‌లు వంటి నాన్–కమర్షియల్ వాహనాలకు ఇది వర్తిస్తుంది. దేశవ్యాప్తంగా అన్ని జాతీయ రహదారులపై ఇది పని చేస్తోంది. ఇది అందుబాటులోకి రావడం వల్ల టోల్‌గేట్ల వద్ద వేచి ఉండటం, వివాదాలు తగ్గే అవకాశం ఉంది. చాలాకాలంగా ఫాస్టాగ్ వార్షిక పాస్ కావాలనే వాహనదారుల డిమాండ్‌లను దృష్టిలో పెట్టుకొని దీన్ని అందుబాటులోకి తెచ్చారు. దీని యాక్టివేషన్ కోసం త్వరలోనే ఓ లింక్‌ని అందుబాటులోకి తీస్తామని గడ్కరీ వెల్లడించారు. రాజ్‌మార్గ్ యాప్‌తో పాటు %చీనాూ×, వీశీ=ు౧% వెబ్‌సైట్ల ద్వారా ఈ లింక్ అందుబాటులోకి రానుంది. లక్షలాది మంది ప్రైవేటు వాహనదారులకు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని ఇస్తుందని గడ్కరీ పేర్కొన్నారు.

## యూఎస్ డిజిటల్ నిఘా అప్రమత్తమవుతున్న విద్యార్థులు

అమెరికాలో డోనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇబ్బందులను ఎదుర్కొంటున్నవారిలో విద్యార్థులు కూడా ఉన్నారు. చిన్న కారణాలనూ భూతద్దంలో పెట్టి చూనస్తా.. విద్యార్థులను యూనివర్సిటీలు, దేశం నుంచి వెళ్లగొట్టిన సందర్భాలూ ఉన్నాయి. ముఖ్యంగా, సామాజిక మాధ్యమాల్లో తమకు వ్యతిరేకంగా, ఇతర దేశాలకు అనుకూలంగా విద్యార్థులెవరైనా పోస్టులు చేసినట్టు కనిపిస్తే ఇక అంతే సంగతులు. అలాంటి వివాదాస్పద పోస్టులు చేసిన విద్యార్థులు చాలా మంది బహిష్కరణ వేటుకు గురయ్యారు. అయితే, ఇక్కడ విద్యనభ్యసించటానికి వచ్చే స్టూడెంట్స్‌కు వీసా జారీ కోసం వారి సోషల్ మీడియా ఖాతాలు, అందులోని పోస్టులను పరిశీలించాలని అమెరికా తీసుకొచ్చిన విధానం ఇప్పుడు వారిని కలవరపెడుతున్నది. ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల నుంచి అమెరికాకు వచ్చి, అక్కడ విద్యనభ్యసించాలని కోరుకునే విద్యార్థుల్లో ఇప్పుడు ఇదే భయం నెలకొన్నది. ఇప్పటి వరకు సామాజిక మాధ్యమాల్లో తమ భావాలను స్వేచ్ఛగా వెల్లడించిన వారు.. డోనాల్డ్ ట్రంప్ చర్యలతో అలాంటి చర్యలకు స్వస్తి పలకాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. అంతేకాదు.. గతంలో అప్పుడెప్పుడో సోషల్ మీడియాలో చేసిన పోస్టులను సైతం ఒకవేళ వివాదాస్పదంగా అనిపిస్తే విద్యార్థులు వాటిని తొలగిస్తున్నారు. అమెరికాలో చదువుల కోసం తమ సోషల్ మీడియా ఖాతాలను స్వయంగా వదబోస్తున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఒకవేళ అలాంటి వివాదాస్పద పోస్టులు అమెరికా యంత్రాంగం కంటబడితే.. వీసా నిలిచిపోయే ప్రమాదమున్నదని విద్యార్థులు ఆందోళనను వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయంలో ట్రంప్ యంత్రాంగం సోషల్‌మీడియాకు సంబంధించి కొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది. నైజీరియాకు చెందిన విద్యార్థి ఒవోలాబి (23) ఈ ఏడాది కనెక్టికట్‌లోని న్యూ హెవెన్ విశ్వవిద్యాలయంలో సైబర్ సెక్యూరిటీలో మాస్టర్స్ డిగ్రీకి స్థానం సంపాదించాడు. అయితే, ట్రంప్ సర్కారు సోషల్ మీడియా మార్గదర్శకాలకు ముందే విద్యార్థి వీసా అపాయింట్‌మెంట్స్‌ను నిలిపివేసింది. దీంతో ఒవోలాబి ఆందోళనను వ్యక్తం చేస్తున్నాడు.

## యుద్ధం మొదలైంది.. ప్రకటించిన ఇరాన్ సుప్రీం లీడర్

ఇజ్రాయెల్ వైమానికి దాడులు, అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ హెచ్చరికల నేపథ్యంలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ యుద్ధాన్ని ప్రకటించాడు. ఈ మేరకు సోషల్ మీడియాలో యుద్ధం మొదలైంది అంటూ పోస్ట్ చేశాడు. అంతకుముందు, తన సోషల్ మీడియా ట్రూత్ ద్వారా ఖమేనీ లొంగిపోవాలంటూ ట్రంప్ హెచ్చరికలు జారీ చేశాడు. ఇరాన్ సుప్రీం లీడర్ ఎక్కడ దాక్కున్నాడో అమెరికాకు తెలుసు అని.. కానీ, తాము చంపబోమని.. మర్యాదగా లొంగిపోవాలని ట్రంప్ హెచ్చరిస్తూ.. జాతీయ భద్రతా బృందంతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహుతో కూడా మాట్లాడారని వైట్ హౌస్ తెలిపింది. ఓ వైపు టెహ్రాన్ అణు కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ దాడులు కొనసాగిస్తుండగా.. ట్రంప్ కూడా టెల్ అవీవ్‌తో చేతులు కలిపేందుకు ఆలోచిస్తున్నట్లు అమెరికా మీడియా నివేదికలు పేర్కొన్నాయి. ఈ క్రమంలో ఇరాన్‌పై దాడులు తీవ్రం అయ్యే అవకాశం ఉండటంతో ఖమేనీ బుధవారం స్పష్టమైన హెచ్చరిక జారీ చేశారు. ట్రంప్ వ్యాఖ్యలకు కౌంటర్ గా స్పందిస్తూ ఖమేనీ సంచలన ప్రకటన చేశారు. ఇస్లామిక్ మతపరమైన వ్యక్తి హైదర్‌ను ప్రార్థిస్తూ.. "నమి" పేరుతో యుద్ధం ప్రారంభమైందని సోషల్ మీడియాలో ప్రకటించాడు.

## ట్రంప్‌తో పాకిస్తాన్ ఆర్మీచీఫ్ భేటీ

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్.. పాకిస్తాన్ ఆర్మీచీఫ్ మార్షల్ అసిమ్‌తో ఇవాళ ట్రంప్ భేటకానున్నారు. ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన ఉగ్రవాద దాడిలో 26 మంది భారత పౌరులు మరణించిన తర్వాత మునీర్ అమెరికాకు చేసిన మొదటి అధికారిక పర్యటన ఇది. మునీర్ తన పర్యటనలో విదేశాంగ కార్యదర్శి మార్క్ రుబియో.. రక్షణ కార్యదర్శి పీట్? హెగ్సెలతో కూడా సమావేశం కానున్నారు. అమెరికా పర్యటనలో పాక్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్‌కు మంగళవారం చేదు అనుభవం ఎదురైంది. వాషింగ్టన్‌లో మునీర్ ఉంటున్న హోటల్ ముందు పెద్ద ఎత్తున జనాలు గుమిగూడి, అతడికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పాకిస్తాన్‌లో ప్రజాస్వామ్యానికి ఆసిమ్ మునీర్ అడ్డుగా ఉన్నాడని ఆరోపించారు. హోటల్ భవనం నుంచి పాక్ ఆర్మీ చీఫ్ బయటకు వెళ్తుండగా ప్రజలు "ఆసిమ్ మనీర్ ..సామూహిక హంతకుడివి, నువ్వు నియంత" అంటూ నినాదాలు చేశారు.

## 190 మృతదేహాల గుర్తింపు

ఎయిరిండియా బోయింగ్ విమాన ప్రమాదంలో ఇప్పటివరకూ 190 మంది మృతదేహాలను గుర్తించారు. డిఎన్ఎ పరీక్షల ద్వారా వీరిని గుర్తించి వీటిలో 159 అవశేషాలను వారి వారి సమీప బంధువులకు అప్పగించారని అధికారులు బుధవారం తెలిపారు. మృతదేహాల అప్పగింత ప్రక్రియలో 32 మంది విదేశీయుల మృతదేహాల అవశేషాలు కూడా ఉన్నాయి. ఈ నెల 12వ తేదీన అహ్మదాబాద్ నుంచి లండన్‌కు వెళ్లే ఎయిరిండియా విమానం ఘోర ప్రమాదానికి గురయింది. భారీ స్థాయి మంటల్లో పలువురి మృతదేహాలు గుర్తుపట్టేందుకు వీల్లేకుండా మారాయి. దీనితో విస్తృతస్థాయిలో డిఎన్ఎ పరీక్షల అవసరం ఏర్పడింది. సమీపంలోని మెడికల్ కాలేజీ క్యాంటిన్ భవనాలపై విమానం కుప్పకూలింది. అందులోని దాదాపు 29 మంది కూడా దుర్మరణం చెందారు. ఈ ఘటనలో ఒక్క ఒక్కడు ప్రాణాలతో బయటపడ్డాడు. కొందరి భౌతిక కాయాలను సాధారణ ప్రక్రియలోనే గుర్తించి వారి సమీపబంధువులకు అప్పగించారు. చాలా విస్తృత స్థాయి డిఎన్ఎ ప్రక్రియ కావడంతో మృతదేహాల అవశేషాల గుర్తింపు లో జాప్యం ఏర్పడింది. మృతులలో మరికొందరి అవశేషాల గుర్తింపు ప్రక్రియ మిగిలి ఉంది. ఇది కూడా పూర్తి చేసి బంధువులకు అప్పగించడం పూర్తి చేస్తామని అహ్మదాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ సూపరిటెండెంట్ డాక్టర్ రాకేష్ జోషి విలేకరులకు తెలిపారు. మిగిలిన ప్రక్రియను వేగవంతం చేస్తున్నట్లు వివరించారు.



## బద్దలైన అగ్నిపర్వతం.. వెనక్కి మళ్లిన ఎయిరిండియా విమానం

తూర్పు ఇండోనేసియా లోని లెవోటోబి లకిలకి అగ్నిపర్వతం బద్దలవ్వడంతో దానికి సమీపంలో బాలికి వెళ్లే ఎయిరిండియా విమానం వెనక్కి మళ్లింది. అక్కడి నుంచి తిరుగుపయనమైన విమానం బుధవారం ఢిల్లీకి సురక్షితంగా చేరుకున్నట్టు అధికారులు పేర్కొన్నారు. దీంతో భారత్, సింగపూర్, ఆస్ట్రేలియా వంటి దేశాల నుంచి బాలికి వచ్చే పలు అంతర్జాతీయ విమానాలను రద్దు చేసినట్టు తెలిపారు. అగ్నిపర్వతం విస్ఫోటనం కారణంగా ప్రయాణికుల భద్రతను దృష్టిలో పెట్టుకుని తూర్పు ఇండోనేషియా లోని నుసా టెంగారా ప్రావిన్స్ లోని విమానాశ్రయాన్ని మూసివేసినట్టు వెల్లడించారు. తూర్పు నుసా టెంగారా ప్రావిన్స్ లోని లెవోటోబి లకిలకి పర్వతం మంగళవారం విస్ఫోటనం చెందడంతో దాదాపు 11 కిమీ ఎత్తులో బూడిద ఎగసిపడినట్టు వోల్కనాలజీ అండ్ జియోలాజికల్ హజార్డ్ మిటిగేషన్ అధికారులు పేర్కొన్నారు. బుధవారం ఉదయం అగ్నిపర్వతంలో మళ్లీ విస్ఫోటనం సంభవించడంతో 1 కిమీ ఎత్తులో దట్టమైన బూడిద ఎగసిపడుతున్నట్టు తెలిపారు. ఈ విస్ఫోటనం కారణంగా అగ్నిపర్వతం సమీప గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించినట్టు స్థానిక విపత్తు నిర్వహణ సంస్థ అధికారి అవీ హల్లన్ తెలిపారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, మాస్కులు ధరించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చివరిసారిగా ఈ ఏడాది మేలో లకిలకి పర్వతం పలుమార్లు బద్దలయ్యిందని తెలిపారు.

## ఇరాన్ లొంగిపోయే ప్రసక్తి లేదు



ఇరాన్ లొంగిపోయే ప్రసక్తే లేదని సుప్రీం నాయకుడు ఆయతుల్లా అలీ ఖమేనీ నిర్ద్వంద్వంగా స్పష్టం చేశారు. అమెరికా సైనిక జోక్యం చేసుకునేపక్షంలో కోలుకోలేని విధంగా నష్టం కలిగించి తీరతామని అమెరికా ప్రెసిడెంట్ ట్రంప్ కు తీవ్ర హెచ్చరిక చేశారు. ఇజ్రాయెల్ తో వివాదం మధ్య ఇరాన్ బేషరతుగా లొంగిపోవాలని ట్రంప్ జారీచేసిన బెదిరింపు తర్వాత బుధవారం సుప్రీంలీడర్ ఖమేనీ టెలివిజన్ లో జవాబిచ్చారు. ఇరాన్ బలవంతంగా రుద్దిన యుద్ధాన్ని ధైర్యంగా ఎదుర్కొని ఇరాన్ నిలబడుతుందని ఆయన స్పష్టం చేశారు. ఇరాన్, ఇరాన్ చరిత్ర తెలిసిన ఎవరూ ఇలాంటి బెదిరింపులకు దిగరు. ఇరాన్ దేశం ఎవరికీ లొంగిపోదు. ఒకవేళ అమెరికా సైనిక జోక్యానికి దిగితే, నిస్సందేహంగా కోలుకోలేని నష్టాన్ని చవిచూడక తప్పదని అమెరికా తెలుసుకోవాలని సుప్రీంలీడర్ ఖమేనీ స్పష్టం చేశారు. ఇజ్రాయెల్ టెర్రరిస్ట్ యూదు ప్రభుత్వాన్ని కూడా ఆయతుల్లా అలీ ఖమేనీ హెచ్చరించారు. ఇరాన్ ను ఎవరూ శాసించలేరని, యుద్ధాన్ని కానీ, శాంతిని కానీ బలవంతంగా రుద్దలేరని ఆయన హెచ్చరించారు. ఇజ్రాయెల్ మొదలు పెట్టిన ఈ యుద్ధాన్ని ధైర్యంగా ఎదుర్కొని దీటుగా నిలబడతామని సుప్రీ నాయకుడు అన్నారు. ఇజ్రాయెల్ దాడిలో తమ సీనియర్ సైనిక నాయకులు, భద్రతా సలహాదారులను కోల్పోయినప్పటికీ, చెక్కుచెదరని ధైర్యంతో ఇజ్రాయెల్ దాడులను ఖండించారు. ఇరాన్ అణు కార్యక్రమాన్ని అణచివేసేందుకు ఇజ్రాయెల్ చేపట్టిన రైజింగ్ లయన్ సైనిక చర్యలో అమెరికా ఇప్పటివరకూ ప్రత్యక్షంగా పాల్గొనకపోయినప్పటికీ, ఇరాన్ విషయంలో తన సహనం సన్నగిల్లుతోందని ట్రంప్ తన హెచ్చరికల ద్వారా స్పష్టం చేశారు.

## 6వ రోజు ఇరాన్–ఇజ్రాయెల్ మధ్య భీకర దాడులు..



ఇరాన్–ఇజ్రాయెల్ మధ్య సైనిక వివాదం బుధవారం మరింత తీవ్రమైంది. వరుసగా ఆరో రోజు ఇరుపక్షాలు ఒకదానిపై ఒకటి భీకర క్షిపణి దాడులకు పాల్పడ్డాయి. ఇరుదేశాల వైమానిక దాడుల్లో ఇప్పటివరకు మొత్తం 609 మంది ప్రాణాలు కోల్పోగా వందల మంది పౌరులు గాయపడ్డారు. ఇరాన్‌లో 585 మంది మరణించగా.. ఇజ్రాయెల్‌లో 24 మంది వైమానిక దాడుల కారణంగా చనిపోయినట్లు నివేదికలు వెల్లడించాయి. ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ ఇజ్రాయెల్‌పై ఫట్టా–1 హైపర్‌సోనిక్ క్షిపణిని ప్రయోగించినట్లు తెలుస్తోంది. ఇజ్రాయెల్ తో దాడుల్లో ఈ క్షిపణిని ఇరాన్ మొదటిసారి ఉపయోగించినట్లు అంతర్జాతీయ నివేదికలు తెలిపాయి. ఈరోజు తెల్లవారుజాము నుండి.

. ఇజ్రాయెల్ రాజధాని టెల్ అవీవ్‌పై క్షిపణులతో ఇరాన్ విరచుకుపడింది. దాదాపు 400 క్షిపణులను ప్రయోగించిందని.. వాటిని ఇజ్రాయెల్ అడ్డుకున్నట్లు తెలుస్తోంది. మరోవైపు, అనుమానిత సైనిక మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ టెహ్రాన్ సమీపంలో వైమానిక దాడులు కొనసాగిస్తోంది. కాగా, ఇరాన్ అణు కేంద్రాలపై ఇజ్రాయెల్ చేస్తున్న దాడుల్లో చేరాలని డొనాల్డ్ ట్రంప్ ఆలోచిస్తున్నారని అమెరికా మీడియా నివేదించింది. దాంతోపాటు %+%7 శిఖరాగ్ర సమావేశం నుండి ట్రంప్ ఆకస్మికత్తుగా తిరిగి అమెరికా రావడంతో అమెరికా ఇజ్రాయెల్‌తో చేతులు కలుపుతుందనే ఊహాగానాలు మరింత బలపడ్డాయి. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో ట్రంప్ మంగళవారం ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహుతో ఫోన్‌లో మాట్లాడారని.. అమెరికన్ యుద్ధ విమానాలను రంగంలోకి దింపనున్నట్లు అమెరికా అధికారులు ధృవీకరించారు.

ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ ఎక్కడ దాకున్నాడో తమకు తెలుసని.. మర్యాదగా బయటకు వచ్చి లొంగిపోవాలని ట్రంప్ హెచ్చరించాడు. ఈ నేపథ్యంలో ఖమేనీ.. యుద్ధం ప్రారంభమైందని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఆ తర్వాత ఇరాన్, ఇజ్రాయెల్ పై దాడులకు దిగింది.



# చక్కని ఆరోగ్యం



## టీ ఎక్కువగా తాగుతున్నారా..?

ప్రస్తుత రోజుల్లో చాలా మందికి రోజు మొదలుపెట్టాలంటే ఒక కప్పు టీ కావాల్సిందే. ఉదయం లేవగానే లేదా సాయంత్రం విశ్రాంతి తీసుకునేటప్పుడు టీ తాగే అలవాటు చాలా మందిలో ఉంది. వాతావరణం ఎండగా ఉన్నా, వర్షం పడుతున్నా ఈ అలవాటు మాత్రం మారదు. కొంతమంది అయితే రోజుకు నాలుగు నుంచి ఆరు సార్లు కూడా టీ తాగుతుంటారు. చాలా సార్లు టీ తాగకపోతే పని చేయలేమన్న భావన వారిలో పెరుగుతుంది. ఈ అలవాటు ఆరోగ్యానికి ఎంత వరకు మంచిదో మనం ఆలోచించాలి. విద్యార్థులు, ఉద్యోగులు, ఇంటి పనులు చేసే వాళ్ళు.. టీ తాగితే ఉత్సాహం వస్తుందని అనుకుంటారు. దాంతో కొన్ని సమయాల్లో టీ తాగడం తప్పనిసరి అవుతుంది. కానీ దీని వల్ల కలిగే చెడు ఫలితాలు మాత్రం అంత మంచివిగా ఉండవు. పరిశోధనలు చెప్పినదాని ప్రకారం.. ఎక్కువ టీ తాగడం వల్ల మన మనసుపై ప్రభావం పడుతుంది. ప్రశాంతత కోల్పోవడం, ఆందోళనతో ఉండటం, నిద్ర పట్టకపోవడం లాంటి సమస్యలు ఈ అలవాటు ద్వారానే వస్తాయి. టీలో ఉండే కెఫిన్ మన నాడీ వ్యవస్థను ఎక్కువ ఉత్తేజాన్ని కలిగిస్తుంది. అంతేకాదు.. టీలో ఉండే టానిన్ అనే పదార్థం మన శరీరానికి అవసరమైన ఐరన్ సరిగా అందకుండా అడ్డుకుంటుంది. దీని వల్ల రక్తహీనత లాంటి సమస్యలు వచ్చే అవకాశం పెరుగుతుంది. ముఖ్యంగా ఆడవాళ్ళలో, పిల్లలలో ఇది మరింత ప్రమాదకరం. ఇంకా తీవ్రమైన విషయమేంటంటే.. క్యాన్సర్ చికిత్సలో ఇచ్చే కీమోథెరపీ మందులపై కూడా ఎక్కువ టీ తాగడం చెడు ప్రభావం చూపుతుంది. టీ తీసుకునేటప్పుడు కొన్ని రసాయన క్రియలు జరిగి చికిత్స తక్కువగా పనిచేసే పరిస్థితి ఏర్పడుతుంది. ఇవన్నీ చూస్తే రోజుకు ఒకటి లేదా రెండు కప్పుల టీ తాగడం మాత్రమే మనిషి శరీరానికి సరిపోయే మోతాదని నిపుణులు చెబుతున్నారు. దాన్ని మించి తాగితే శరీరంపై ఒత్తిడి పెరుగుతుంది. ముఖ్యంగా టీ మీద ఎక్కువ ఆధారపడటం ఒక మానసిక సమస్యగా మారి దీర్ఘకాలంలో ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది.సరైన సమయంలో, సరైన మోతాదులో మాత్రమే టీ తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది. టీ అనేది సహజమైనదే అయినా.. దీని వాడకంలో పరిమితి లేకపోతే అది ఒక మధురమైన విషంలా మారుతుంది. టీ తాగడం ఒక అలవాటు కావచ్చు.. కానీ అది ఒక బాధ్యతతో కూడిన అలవాటుగా ఉండాలి. ఎక్కువ టీ తాగడం వల్ల వచ్చే సమస్యలు ఆరోగ్యాన్ని పాడు చేయకుండా ఉండాలంటే.. రోజుకి 1 లేదా 2 కప్పులకే పరిమితం కావడం చాలా మంచిది.





## చాక్లెట్ తినడం వల్ల ఎన్ని లాభాలో..!

అయితే, మనం తినే సాధారణ చాక్లెట్స్ కంటే కూడా డార్క్ చాక్లెట్స్ చాలా మంచిదని నిపుణులు చెబుతున్నారు. ఈ డార్క్ చాక్లెట్లలో చక్కెర తక్కువగా ఉంటుంది. డార్క్ చాక్లెట్ తినటం వల్ల ఆరోగ్యానికి మేలు జరుగుతుందని పలు పరిశోధనలు కూడా వెల్లడించాయి. ఎప్పుడూ ఏదో ఒక చిరుతిండి తినాలని ఉన్న ఒక చిన్న చాక్లెట్ నోట్లో వేసుకోండి. ఇక అలాంటి పదార్థాల పైకి మనసు మళ్లదు. తద్వారా అధిక బరువు పెరగకుండా ఉంటారు. చాక్లెట్ అంటే ఇష్టపడని వారుండరు. చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ చాక్లెట్ తినేందుకు ఇష్టపడతారు. ముఖ్యంగా అమ్మాయిలైతే చెవి కోసుకుంటారు. చాక్లెట్స్‌లో చాలా రకాలు ఉన్నాయి. ఎన్నో బ్రాండ్స్ చాక్లెట్‌లు మార్కెట్లో అమ్ముతుంటారు. అయితే, చాక్లెట్ తినడం వల్ల నోటికి రుచి మాత్రమే కాదు.. ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయంటున్నారు నిపుణులు. మానసిక ఒత్తిడిని తగ్గించే అద్భుత గుణాలు చాక్లెట్‌లో ఉన్నాయని చెబుతున్నారు. మన మెదడులో సెరటోనిన్ హార్మోన్ స్థాయులను పెంచి ఆందోళనలను తగ్గిస్తుంది. మనసుకు ప్రశాంతాన్నిస్తుంది.చాక్లెట్‌లో 'ఎల్–ఆర్జినైన్' అనే అమైనో ఆమ్లం ఉంటుంది. చాక్లెట్‌లోని ఫ్లేవనాయిడ్స్ అతినీలలోహిత కిరణాల నుంచి చర్మాన్ని రక్షిస్తాయి. అలాగే చర్మానికి రక్తప్రసరణను మెరుగుపరిచి చర్మ ఆరోగ్యానికి దోహదం చేస్తాయి. గర్భిణిగా ఉన్నప్పుడు రోజూ 30 గ్రాముల చాక్లెట్ తీసుకోవడం వల్ల పిండం ఆరోగ్యంగా ఎదుగుతుందని నిపుణులు చెబుతున్నారు. అందుకే గర్భిణులు చాక్లెట్ తినాలని నిపుణులు చెబుతున్నారు. అయితే, మనం తినే సాధారణ చాక్లెట్స్ కంటే కూడా డార్క్ చాక్లెట్స్ చాలా మంచిదని నిపుణులు చెబుతున్నారు. ఈ డార్క్ చాక్లెట్లలో చక్కెర తక్కువగా ఉంటుంది. డార్క్ చాక్లెట్ తినటం వల్ల ఆరోగ్యానికి మేలు జరుగుతుందని పలు పరిశోధనలు కూడా వెల్లడించాయి. ఎప్పుడూ ఏదో ఒక చిరుతిండి తినాలని ఉన్న ఒక చిన్న చాక్లెట్ నోట్లో వేసుకోండి. ఇక అలాంటి పదార్థాల పైకి మనసు మళ్లదు. తద్వారా అధిక బరువు పెరగకుండా ఉంటారు.

## ఈ ఆకులు చిన్నగా ఉన్నా.. చేసే మేలు ఎంతో తెలుసా..?

మనం తినే ఆహారంలో సరైన మార్పులు చేసుకుంటే ఆరోగ్యం బాగు చేసుకోవడం పెద్ద కష్టం కాదు. అలాంటి మార్గాల్లో మెంతి ఆకులు ఒకటి. ఇవి పూర్తిగా సహజంగా దొరుకుతాయి. మన శరీరానికి కావాల్సిన పోషకాలను ఇవి అందిస్తాయి. మన పెద్దలు.. ముఖ్యంగా పల్లెల్లో ఉండేవాళ్ళు మెంతి ఆకుల గొప్పదనాన్ని చాలా ముందుగానే గుర్తించారు. అయితే ఈ రోజుల్లో నగరాల్లో ఉంటున్న వాళ్ళు ఆరోగ్యకరమైన ఆహారం కావాలని అనుకుంటున్నా.. ఈ చిన్న ఆకుల్లో ఉన్న ఆరోగ్య రహస్యాలను మర్చిపోతున్నారు. మెంతి ఆకులను పరోటాలు, కూరలు, పచ్చడి లాంటి వాటిలో వాడడం ద్వారా మనం వాటిని సులభంగా మన ఆహారంలో చేర్చుకోవచ్చు. ఈ ఆకుల్లో జీర్ణక్రియకు సహాయపడే గుణాలు పుష్కలంగా ఉన్నాయి. ఫైబర్, ప్రొటీన్లు ఎక్కువగా ఉండడం వల్ల శరీరంలో కొవ్వు పేరుకుపోకుండా జీర్ణక్రియలు సరిగా జరిగేలా చేస్తాయి. మధుమేహం ఉన్నవారికి మెంతి ఆకులు చాలా మంచి చేస్తాయి. వీటిలో ఉండే సహజ పదార్థాలు రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడతాయి.



ఇన్సులిన్ ఉత్పత్తిని పెంచి షుగర్ స్థాయిలను సమతుల్యం చేస్తాయి. ఇవి శరీరంలోని అనవసరపు కొవ్వును తగ్గించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయి. చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి మంచి కొలెస్ట్రాల్ ను పెంచడానికి తోడ్పడతాయి. దీని వల్ల గుండె సమస్యల నుంచి దూరంగా ఉండడానికి అవకాశం ఉంటుంది. మెంతులు ఆడవాళ్లకు ఎంతో మేలు చేస్తాయి. బిడ్డ పుట్టాక తల్లి పాలు ఎక్కువ రావడానికి ఇవి సహాయపడుతాయి. అలాగే అరుగుదల సమస్యలు, మలబద్ధకం, గ్యాస్ లాంటి సమస్యలను తగ్గించడంలో ఇది సహజమైన మందులా పనిచేస్తుంది. మగవాళ్ళ విషయంలో చూస్తే మెంతులు శరీర శక్తిని పెంచడంలో.. సహజ హార్మోన్ల సమతుల్యతను మెరుగుపరచడంలో తోడ్పడతాయి. మనసు ఉల్లాసంగా ఉండడమే కాక.. శరీరం దృఢంగా మారడానికి కూడా ఇవి సహాయపడతాయి. మెంతులు రోజువారీ ఆహారంలో భాగంగా తీసుకుంటే గుండె జబ్బుల నుంచి రక్షణ లభిస్తుంది. సరైన మోతాదులో రోజూ మెంతులను తీసుకోవడం వల్ల శరీరం ఆరోగ్యాన్ని పూర్తిగా బాగు చేసుకోవచ్చు. మెంతి ఆకులను వాడడం ద్వారా మనం మన ఆరోగ్య ప్రయాణంలో సహజ మార్గాన్ని ఎంచుకున్నట్లే.

## ఇలాంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకండి..

సోడియం, పొటాషియం తక్కువగా, ఫైబర్ అధికంగా ఉన్న ఆహారాన్ని తినడం చాలా ముఖ్యం. పోషకాలు నిండిన కూరగాయలు తినడం కిడ్నీలను కాపాడతాయి. కిడ్నీ సమస్యలు ఉన్నవారు ఉప్పు, ఆల్కహాల్, ప్రాసెస్ చేసిన ఆహారాలు తినకూడదు. రోజుకు రెండు నుండి 3 లీటర్ల నీటిని తప్పనిసరిగా తాగటం అలవాటు చేసుకోవాలి. మన శరీరంలోని కీలకమైన అవయవాలలో కిడ్నీలు ఒకటి. కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటేనే మనం ఆరోగ్యంగా ఉంటాం. ఇది శరీరం నుండి వ్యర్థాలు, విషాలను తొలగించి రక్తాన్ని శుద్ధి చేస్తుంది. అవి మన శరీరంలోని సహజ ఫిల్టర్లు. అన్ని అవయవాల మాదిరిగానే, మన మూత్రపిండాలను కూడా కాపాడుకోవాల్సిన అవసరం ఉంది. అవి హైడ్రేటెడ్‌గా ఉండేలా చూసుకోవాలి. ఈ మూత్రపిండంలో ఏదైనా సమస్య ఉంటే అది శరీరంలోని ఇతర భాగాలలో సమస్యలను సూచిస్తుంది. ఇలాంటి సమస్యలు చిన్నగా ఉన్నప్పుడే గమనించి పరిష్కరించుకోవాలి. లేకుంటే అవి తరువాత పెద్ద సమస్యగా మారి మూత్రపిండాల వైఫల్యానికి దారితీస్తాయి. మూత్రపిండాల వైఫల్య సంకేతాలు ఉంటే శరీరంలోని ఈ భాగాలలో సమస్యలు కనిపిస్తాయి.



మూత్రపిండాలకు సంబంధించిన సమస్య ఉంటే మొదటి లక్షణం నడుము కింది భాగంలో తీవ్రమైన నొప్పి వేధిస్తుంది. మూత్రాశయంలో వాపు పెరిగితే భవిష్యత్తులో అది తీవ్రమైన పరిణామాలకు కారణమయ్యే అవకాశం ఉంది. అలాగే, మూత్రపిండాల్లో రాళ్లు ఉంటే సాధారణంగా గజ్జ ప్రాంతంలో వాపు లేదా సున్నితత్వం అనుభూతి చెందుతుంది. పక్కటెముకల చుట్టూ నొప్పిగా ఉంటుంది. తరచూ వికారంగా ఉండడం, వాంతులు, ఆకలి లేకపోవడం వంటివి కూడా సంకేతాలు. అలాగే, పాదాలు, చీలమండ వద్ద వాపు, తక్కువగా శ్వాస తీసుకోవడం, నిద్రలేమి, ఎక్కువగా లేదా తక్కువగా మూత్రవిసర్జన వంటివి మూత్రపిండాల సమస్యలకు సంకేతం అంటున్నారు నిపుణులు. మూత్రపిండాల పనితీరులో ఏదైనా సమస్య ఉంటే, అది తీవ్రమైన కడుపు నొప్పిని కలిగిస్తుంది. కొన్నిసార్లు ఇది మూత్రపిండాల వైఫల్యానికి సంకేతం కూడా కావచ్చు. ఇటువంటి ప్రమాదకరమైన సమస్యలను నివారించడానికి కొన్ని సాధారణ ఇంటి చిట్కాలు, అలవాట్లను అనుసరించాలి. మీ మూత్రపిండాలు జాగ్రత్తగా ఉండాలంటే సరైన ఆహారం తినాలి. సోడియం, పొటాషియం తక్కువగా, ఫైబర్ అధికంగా ఉన్న ఆహారాన్ని తినడం చాలా ముఖ్యం. పోషకాలు నిండిన కూరగాయలు తినడం కిడ్నీలను కాపాడతాయి. కిడ్నీ సమస్యలు ఉన్నవారు ఉప్పు, ఆల్కహాల్, ప్రాసెస్ చేసిన ఆహారాలు తినకూడదు. రోజుకు రెండు నుండి 3 లీటర్ల నీటిని తప్పనిసరిగా తాగటం అలవాటు చేసుకోవాలి.

## నల్లనువ్వులతో ఎన్ని లాభాలో..

అంతే కాకుండా నిద్ర లేమి, నొప్పులు వంటివి కూడా తగ్గించేందుకు సహాయ పడుతుంది. నల్ల నువ్వులు తరచూ చర్మంపై ఉపయోగిస్తే మచ్చలు, ముడతల తొలగిస్తుంది. నల్ల నువ్వుల్లో మెగ్నీషియం, విటమిన్ బీ6 వంటి అనేక పోషకాలు ఉంటాయి. ఇవి మెదడు ఆరోగ్యాన్ని మెరుగు పరచడంలో సహకరిస్తాయి. నువ్వుల్లో జింక్, క్యాల్షియం అనేవి ఎక్కువగా ఉంటాయి. ఇవి ఎముకలను దృఢంగా మార్చడంలో సహాయపడతాయి. నువ్వులు.. సైజులో చాలా చిన్నవి..కానీ, పోషకాలలో మాత్రం అత్యంత శక్తితో నిండి ఉన్నాయి. తరచూ నల్లనువ్వులు తీసుకోవడం వల్ల నమ్మలేని ఆరోగ్య ప్రయోజనాలు పొందుతారని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. నువ్వుల్లో పోషకాలు, ఖనిజాలు, విటమిన్లు అనేవి ఎక్కువగా ఉంటాయి. కాబట్టి, శరీరంలో రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. నల్ల నువ్వుల నూనె రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. సీజనల్ ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి సహాయపడుతుంది. నల్ల నువ్వుల నూనె రక్త ప్రసరణ, ఆక్సిజన్ కణజాలాలకు అందించడంలో సహాయపడుతుంది. నల్ల నువ్వుల నూనెలోని యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్‌తో పోరాడతాయి. నల్ల నువ్వుల నూనెలో కీళ్ల నొప్పులు తగ్గించడంలో సహాయపడే శోథ నిరోధక లక్షణాలు ఉన్నాయి. నల్ల నువ్వుల్లో ఫైబర్ అనేది అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ సమస్యలను తగ్గించడంలో బాగా పని చేస్తాయి. దీంతో కడుపులో నొప్పి, ఉబ్బరం, గ్యాస్, అజీర్తి వంటి సమస్యలు ఉండవు. నువ్వుల్లో యాంటీ ఆక్సిడెంట్లు, పాలీ అన్‌శాచురేటెడ్ కొవ్వులు మెండుగా ఉంటాయి. ఇవి రక్తంలో చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించడంలో హెల్ప్ చేస్తుంది. దీని వల్ల ముఖ్యంగా గుండె జబ్బులు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. ఎముక ఆరోగ్యానికి నల్ల నువ్వులు ఎంతో ఆవశ్యకం. ఈ నూనె చర్మాన్ని హైడ్రేట్ చేసి పోషణ అందిస్తుంది. నల్ల నువ్వుల్లో ఉండే పోషకాలు ఒత్తిడి నుంచి ఉపశమనాన్ని అందిస్తాయి. నల్ల నువ్వులు తినడం వల్ల శరీరంలో సెరాటోనిన్ అనేది ఎక్కువగా ఉత్పత్తి అవుతుంది. ఇది ఒత్తిడి, ఆందోళనలను తగ్గిస్తుంది. అంతే కాకుండా నిద్ర లేమి, నొప్పులు వంటివి కూడా తగ్గించేందుకు సహాయ పడుతుంది. నల్ల నువ్వులు తరచూ చర్మంపై ఉపయోగిస్తే మచ్చలు, ముడతల తొలగిస్తుంది. నల్ల నువ్వుల్లో మెగ్నీషియం, విటమిన్ బీ6 వంటి అనేక పోషకాలు ఉంటాయి. ఇవి మెదడు ఆరోగ్యాన్ని మెరుగు పరచడంలో సహకరిస్తాయి. నువ్వుల్లో జింక్, క్యాల్షియం అనేవి ఎక్కువగా ఉంటాయి. ఇవి ఎముకలను దృఢంగా మార్చడంలో సహాయ పడతాయి.

## వాకింగ్ వల్ల హై బీపీ తగ్గుతుందా..?


ప్రస్తుత రోజుల్లో హై బీపీ చాలా సాధారణ ఆరోగ్య సమస్య అయింది. దీన్ని సరిగ్గా నియంత్రించకపోతే అది గుండెపోటు, బ్రెయిన్ స్ట్రోక్, కిడ్నీలు పాడవడం లాంటి ప్రమాదకర సమస్యలకు దారితీస్తుంది. ఈ నేపథ్యంలో వాకింగ్ వల్ల నిజంగా రక్తపోటు తగ్గుతుందా అనే సందేహం చాలా మందికి ఉంటుంది. నడక అనేది చాలా సులభమైన వ్యాయామం. దీనికి ప్రత్యేక పరికరాలు అవసరం లేదు. ఎక్కడైనా నడవొచ్చు. చిన్న స్థలంలో కూడా నడక చేయవచ్చు. ఇది శరీరానికి చాలా మంచి కార్డియో వ్యాయామం. ముఖ్యంగా గుండె, ఊపిరితిత్తులు, రక్తనాళాల పనితీరును మెరుగుపరచడంలో ఇది చాలా ఉపయోగపడుతుంది. మన గుండె రక్తాన్ని శరీరంలోని అన్ని భాగాలకు పంపేటప్పుడు రక్తనాళాల్లో ఏర్పడే ఒత్తిడిని రక్తపోటు అంటారు. కానీ ఇది ఎప్పుడూ ఎక్కువగా ఉంటే రక్తనాళాలపై ఒత్తిడి పెరిగి అవి గట్టిపడుతాయి. దీని వల్ల గుండెపోటు, కిడ్నీ దెబ్బతినడం, బ్రెయిన్ స్ట్రోక్ లాంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఉంటుంది.రోజూ నడిస్తే గుండె వేగంగా కొట్టుకుంటుంది. దీని వల్ల గుండె బలంగా మారుతుంది. బలమైన గుండె శరీరానికి అవసరమైన రక్తాన్ని సమర్థంగా పంపగలదు. ఫలితంగా రక్తనాళాల్లో ఒత్తిడి తగ్గుతుంది. అంతేకాకుండా నడక వల్ల రక్తనాళాలు సులభంగా నర్మంగా కదులుతూ ఉండడంతో రక్తప్రసరణ మరింత మెరుగవుతుంది. శరీర బరువు ఎక్కువగా ఉన్నప్పుడు గుండెపై ఒత్తిడి పెరుగుతుంది. అయితే రోజూ వాకింగ్ చేస్తే క్యాలరీలు ఖర్చవ్వడం ద్వారా బరువు అదుపులో ఉంటుంది. ఇది పరోక్షంగా హై బీపీని తగ్గించడంలో సహాయపడుతుంది.వాకింగ్ వల్ల మనసు ప్రశాంతంగా మారుతుంది. ఒత్తిడిని తగ్గించడం ద్వారా బీపీని కూడా తగ్గించే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా డయాబెటిస్ ఉన్నవారికి వాకింగ్ వల్ల ఇన్సులిన్ ప్రభావం మెరుగవుతుంది. దీని వల్ల రక్తంలోని చక్కెర స్థాయిలు తగ్గి రక్తపోటు పెరగకుండా కాపాడుతుంది. మొదటి రోజూ 10 నుండి 15 నిమిషాలు నడవడం మొదలుపెట్టాలి. తర్వాత నెమ్మదిగా ఆ సమయాన్ని 30 నిమిషాలకు పెంచుకోవచ్చు. నడిచేటప్పుడు శరీరం నిటారుగా ఉండేలా చూసుకోవాలి. తల వంచకుండా, నేరుగా చూస్తూ, చేతులను స్వేచ్ఛగా ఊపుతూ నడవడం మంచిది. వాకింగ్ చాలా సాధారణంగా కనిపించినా దాని ప్రయోజనాలు చాలా ఎక్కువ. ముఖ్యంగా హై బీపీ ఉన్నవారికి ఇది చాలా సురక్షితమైన, సహజమైన మార్గం. రోజూ కొంతసేపు నడవడం వల్ల రక్తపోటు అదుపులో ఉండటమే కాకుండా ఆరోగ్యకరమైన జీవనశైలికి కూడా దారితీస్తుంది.

# సినిమా

## కన్నప్పతో ఎంట్రీ... జీవితంలో మరిచిపోలేని జ్ఞాపకం!





మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా వస్తోన్న చిత్రం కన్నప్ప. ఈ సినిమాకు ముకేశ్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న కన్నప్ప జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో సందడి చేయనుంది. ఇప్పటికే ట్రైలర్ రిలీజ్ కాగా.. ఆడియన్స్‌లో అంచనాలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. రిలీజ్ తేదీ దగ్గర పడడంతో మేకర్స్ ప్రమోషన్స్ ప్రారంభించారు. తాజాగా మంచు విష్ణు తన కుమారుడి వీడియోను సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. తన కుమారుడు అవ్రామ్ కన్నప్ప మూవీతో అరంగేట్రం చేయడం సంతోషంగా ఉందంటూ మంచు విష్ణు సోషల్ మీడియా వేదికగా ఆనందం వ్యక్తం చేశారు. తను సెట్‌లోకి రావడం, మాటలు చెప్పడం, ఈ డ్రీమ్ ప్రాజెక్ట్‌లో నటించడం నా జీవితంలో అత్యంత భావోద్వేగ క్షణాల్లో ఒకటని తెలిపారు. ఒక తండ్రిగా నేను ఒకప్పుడు కలలు కన్న అదే ఆకాశం కింద మన బిడ్డ ప్రకాశించడం చూస్తే అంతకు మించింది ఏదీ ఉండదు..ఇది కేవలం అరంగేట్రం కాదు. ఇది జీవితాంతం గుర్తుండిపోయే జ్ఞాపకమని తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. మీరు ఎల్లప్పుడూ నాకు ఇచ్చిన అదే ప్రేమ, ఆశీర్వాదాలతో మీరందరూ నా కుమారుడిపై కూడా చూపిస్తారని నేను ఆశిస్తున్నా.. అవ్రమ్ ప్రయాణం ప్రారంభం.. అది కన్నప్పతో మొదలు కావడం చాలా సంతోషంగా ఉందంటూ మంచు విష్ణు సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. కాగా.. కన్నప్పలో రెబల్ స్టార్ ప్రభాస్ కూడా నటించారు. ట్వంటీ ఫోర్ ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ, అవా ఎంటర్టైన్మెంట్ బ్యానర్లపై మోహన్ బాబు నిర్మించారు. ఈ సినిమాలో మోహన్ బాబు, మోహన్ లాల్, అక్షయ్ కుమార్, శరత్ కుమార్, కాజల్ అగర్వాల్ లాంటి అగ్రతారలు నటించారు. వీరితో పాటు అర్పిత్ రాంకా, బ్రహ్మానందం, సప్తగిరి, ముఖేష్ రిషి, మధుబాల, ఐశ్వర్య భాస్కరన్, బ్రహ్మాజీ, దేవరాజ్, రఘు బాబు, శివ బాలాజీ కీలక పాత్రల్లో మెప్పించారు. కాగా.. ఈ సినిమాను ఇటీవలే సూపర్ స్టార్ రజినీకాంత్ వీక్షించారు. అద్భుతంగా ఉందంటూ కొనియాడారు.




## 'హరిహర వీరమల్లు'కి పోటిగా వస్తున్న విజయ్ 'కింగ్‌డమ్'.!

రౌడీ హీరో విజయ్ దేవరకొండ కథానాయకుడిగా వస్తున్న తాజా చిత్రం కింగ్‌డమ్. ఈ సినిమాకు గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తుండగా.. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ నిర్మిస్తున్నాడు. గత నెల మే 30న విడుదల కావాల్సి ఉన్న ఈ చిత్రం పలు కారణాల వలన వాయిదా పడుతూ వస్తున్న విషయం తెలిసిందే. ఫస్ట్ టైం పవన్ కళ్యాణ్ హరిహర వీరమల్లు వస్తుదంటూ పోస్ట్ పోన్ చేసుకున్నారు మేకర్స్ కానీ.. ఈ తేదీకి వీరమల్లు కూడా రాకపోవడంతో తేదీ వృధాగా పోయింది. ఆ తర్వాత ఇండియా పాకిస్థాన్ మధ్య పరిస్థితులు సరిగ్గా లేకపోవడంతో ఈ సినిమాను జూలై 04న తీసుకురాబోతున్నట్లు ప్రకటించారు. అయితే ఈ తేదీ కూడా క్యాన్సిల్ అవ్వడంతో తాజాగా మరో డేట్ ఆన్‌లైన్‌లో వైరల్‌గా మారింది. ఈ సినిమాను జూలై 25న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు సమాచారం. అయితే కింగ్‌డమ్ వచ్చే కంటే ఒకరోజే ముందే వీరమల్లు రాబోతుంది. హరిహర వీరమల్లుని జూలై 24న విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఒకవేళ ఇదే నిజమైతే రెండు సినిమాలకు గట్టి పోటి ఉండబోతుందని సమాచారం. కింగ్‌డమ్ మూవీని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఈ మూవీలో హీరోయిన్‌గా భాగ్యశ్రీ బోర్సే నటిస్తున్నది. సత్యదేవ్ కీలకపాత్రలో నటిస్తున్నాడు. అనిరుధ్ రవిచంద్ర మ్యూజిక్ అందిస్తున్నాడు. ఈ మూవీ షూటింగ్‌ను హైదరాబాద్, విశాఖపట్నం, కేరళ, శ్రీలంకలో చిత్రీకరించినట్లు సమాచారం.

## కీరవాణి నుంచి భీమ్స్ చేతికి విశ్వంభర?




తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ నుంచి వస్తున్న మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియన్ మూవీలలో విశ్వంభర ఒకటి. అగ్ర కథానాయకుడు మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ చిత్రంలో త్రిష కథానాయికగా నటిస్తుండగా.. వశిష్ఠ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం వీఎఫ్ఎక్స్ పనుల్లో బిజీగా గడుపుతుంది. సినిమా టీజర్‌పై విపరీతంగా ట్రోల్స్ రావడంతో గ్రాఫిక్స్‌పై మరింత కష్టపడుతున్నారు మేకర్స్. అయితే ఈ సినిమాలో స్పెషల్ సాంగ్‌కి సంబంధించి ఒక వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ సినిమాకు సంబంధించి షూటింగ్ పరంగా ప్రస్తుతం స్పెషల్ సాంగ్ ఒక్కటే బ్యాలన్స్ ఉందని సమాచారం. అయితే ఈ సాంగ్ ఇంకా ఒకే కాలేదని.. కీరవాణి సంగీతం అందించిన సాంగ్ చిరుకి నచ్చలేదని.. అందుకే.. కొత్త సంగీత దర్శకుడు భీమ్స్‌తో చిత్రయూనిట్ సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం. దీనికి సంబంధించి చిత్రబృందం అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. మరోవైపు అనిల్ రావిపూడి దర్శకత్వంలో చిరు ఒక సినిమా చేస్తున్నాడు. కామెడీ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రం తెరకెక్కుతుంది. సోషియో ఫాంటసీ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ సినిమాను యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై వంశీ, ప్రమోద్ విక్రమ్ తెరకెక్కిస్తున్నారు.



## వెండిమబ్బులలో అందాల జాబిలమ్మ

తెలుగు సినీరంగంలో హిట్స్ అందుకున్నప్పటికీ అవకాశాలు అందుకోని హీరోయిన్ ప్రగ్యా జైస్వాల్. ఈ అమ్మడు నటించిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ అయ్యాయి. కానీ ఇప్పటికీ ఈ బ్యూటీకి సరైన ఆఫర్స్ రాలేదు. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటూ నిత్యం ఏదోక పోస్ట్ చేస్తూ సందడి చేస్తుంది. తెలుగులో తొలి చిత్రంతోనే నటిగా ప్రశంసలు అందుకుంది ప్రగ్యా జైస్వాల్. అందం, అద్భుతమైన నటనతో ప్రేక్షకులను కట్టిపడేసిన ప్రగ్యా.. ఇప్పటివరకు సరైన బ్రేక్ అందుకోలేదు. అంతేకాదు.. స్టార్ హీరోల సరసన నటించినప్పటికీ ఈ బ్యూటీకి అంతగా క్రేజ్ రాలేదు. తెలుగులో పలు చిత్రాల్లో నటించి మెప్పించింది. టాలీవుడ్ ఇండస్ట్రీలో యంగ్ హీరోలతోపాటు పలువురు స్టార్స్ సరసన నటించిన ప్రగ్యా.. ఇప్పుడు ఇండస్ట్రీలో సైలెంట్ అయ్యింది. తాజాగా ఆమె ఉత్తమ నటిగా గద్దర్ అవార్డ్ అందుకుంది. వరుణ్ తేజ్ హీరోగా వచ్చిన కంచె సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. ఈ సినిమాలో అద్భుతమైన నటనతో కట్టిపడేసింది. కంచె సినిమాలో తన నటనకుగానూ ఉత్తమ నటిగా గద్దర్ అవార్డ్ అందుకుంది. అలాగే బాలకృష్ణ నటించిన అఖండ సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. ఈ మూవీతో తన నటనకు ప్రశంసలు అందుకుంది. ఈ సినిమా తర్వాత వరుసగా అవకాశాలు వస్తాయి అనుకున్నారు. కానీ ఆ అదృష్టం ఆమెకు కలిసిరాలేదు. ఈ సినిమా తర్వాత ప్రగ్యాకు అంతగా ఆఫర్స్ అంతగా రాలేదు. ప్రస్తుతం బాలయ్య నటిస్తోన్న అఖండ సీక్వెల్ అఖండ 2లో నటిస్తుంది. అలాగే సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. తాజాగా ఆమె సిల్వర్ చీరలో అందమైన జాబిలమ్మగా మెరిసిపోతుంది. వెండిమబ్బులలో మెరిసిన వెన్నెలమ్మగా కనిపిస్తుంది. ప్రగ్యా జైస్వాల్.. మధ్యప్రదేశ్ లోని జబల్ పూర్ లో జన్మించింది. పూణేలోని సింబయాసిస్ లా స్కూల్లో చదివింది. సింబయాసిస్ యూనివర్సిటీలో చదువుతున్న రోజుల్లోనే అందాల పోటీలలో పాల్గొంది. మోడలింగ్ రంగంలోకి అడుగుపెట్టిన ప్రగ్యా జైస్వాల్ ఫెమినా మిస్ ఇండ్షియ 2008లో పోటీల్లో పాల్గొని మిస్ ఫ్రెష్ ఫేస్ టైటిల్ గెలుచుకుంది.

# బనకచర్లను అడ్డుకోండి

-మొదటిపేజీ తరువాయి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు ప్రీ ఫీజుబిలిటీ రిపోర్ట్‌ను తిరస్కరించాలని జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. బనకచర్ల ప్రాజెక్టు విషయంలో గోదావరి జల వివాదాల ట్రైబ్యునల్-1980 (జీడబ్ల్యూడీటీ), ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం-2014లకు విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని కేంద్ర మంత్రికి వారు తెలియజేశారు. ఢిల్లీలోని శ్రమశక్తి భవన్‌లో జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్, ఆ శాఖ కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ, ఇతర ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గురువారం సమావేశమయ్యారు. బనకచర్ల ప్రాజెక్టు అనుమతుల విషయంలో కేంద్ర ఆర్థిక శాఖ, పర్యావరణ శాఖ వ్యవహరిస్తున్న తీరుతో తెలంగాణ ప్రజలు, రైతుల్లో ఆందోళనలు నెలకొన్నాయని కేంద్ర మంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. గోదావరి వరద జలాల ఆధారంగా బనకచర్ల ప్రాజెక్టు ప్రతిపాదిస్తున్నామని ఏపీ చెబుతోందని.. జీడబ్ల్యూడీటీ-1980లో వరద జలాలు, మిగులు జలాల ప్రస్తావనే లేదన్నారు. 2014 ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం ఏ రాష్ట్రంలోనైనా నూతన ప్రాజెక్ట్ నిర్మించాలనుకుంటే ముందు ఆ నదీ యాజమాన్య బోర్డు, కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ), జల్‌శక్తి మంత్రి అధ్యక్షతన రాష్ట్రాల ముఖ్యమంత్రులు సభ్యులుగా ఉండే ఎపెక్స్ కౌన్సిల్‌లో చర్చించి అనుమతి పొందాలని.. బనకచర్ల విషయంలో ఏపీ వీటన్నింటిని ఉల్లంఘిస్తోందని కేంద్ర మంత్రికి తెలియజేశారు. బనకచర్ల విషయంలో ఏ నిబంధనలు పాటించని ఆంధ్రప్రదేశ్ వరద జలాల ఆధారంగా ప్రాజెక్ట్ చేపడుతున్నామని చెబుతుండడం తీవ్ర అభ్యంతరకరమని జల్ శక్తి మంత్రితో సీఎం పేర్కొన్నారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం, జల్‌శక్తి మంత్రిత్వ శాఖ తక్షణమే జోక్యం చేసుకొని బనకచర్ల ప్రాజెక్ట్ ముందుకెళ్లకుండా చూడాలని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

సీడబ్ల్యూసీ పరిధిలోని సాంకేతిక సలహా మండలి నుంచి అనుమతులు పొందకుండానే వరద జలాల పేరుతో పోలవరం కింద పురుషోత్తపట్నం, వెంకటనగరం, పట్టిసీమ, చింతలపూడి ఎత్తిపోతల పథకాలను ఏపీ చేపట్టిందని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలియజేశారు. జీడబ్ల్యూడీటీ-1980 నిబంధనల ప్రకారం పోలవరం డిజైన్లు మార్పు చేసిందని, పర్యావరణ అనుమతులకు విరుద్ధంగా పనులు చేపడుతోందని.. తాము అభ్యంతరాలు లేవనెత్తినా పనులు



మాత్రం కొనసాగిస్తూనే ఉందని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు సీఎం వివరించారు. జాతీయప్రాజెక్టు అయిన పోలవరం విషయంలో ఎటువంటి నిబంధనలు ఉల్లంఘించకుండా కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. గోదావరిలో వరద జలాలున్నాయని నిజంగా ఏపీ భావిస్తుంటే పోలవరం-బనకచర్లకు బదులు కేంద్రం నిధులు ఇచ్చే ఇచ్చంపల్లి-నాగార్జున సాగర్ అనుసంధానం ద్వారా పెన్నా బేసిన్‌కు నీళ్లు తీసుకెళ్లే విషయంలో చర్చకు తాము సిద్ధమని కేంద్ర మంత్రికి సీఎం, రాష్ట్ర మంత్రి తెలిపారు. కృష్ణా జల వివాదాల ట్రైబ్యునల్-2 తీర్పు త్వరగా వెలువడేలా చూడాలని కేంద్ర మంత్రికి సీఎం, రాష్ట్ర మంత్రి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రయోజనాల విషయంలో తాము ఎట్టిపరిస్థితుల్లోనూ రాజీపడబోమని, అన్ని వేదికల ద్వారా సమస్యలు సామరస్యపూర్వకంగా పరిష్కారానికి ప్రయత్నిస్తామని సీఎం కేంద్ర మంత్రి పాటిల్ కు తెలియజేశారు. కేంద్ర స్పందన అనుకూలంగా లేకపోతే సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని కేంద్ర మంత్రికి సీఎం స్పష్టం చేశారు.

**మేం 1500 టీఎంసీలకు వాడుకునేలా అనుమతులు ఇవ్వండి....**

తెలంగాణకు గోదావరి నదిలో 1000 టీఎంసీలు, కృష్ణా నదిలో 500 టీఎంసీలు మొత్తంగా 1500 టీఎంసీల నీటి వినియోగానికి కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వ శాఖ, ఆంధ్రప్రదేశ్ నిరభ్యంతర పత్రం (ఎన్‌వోసీ) జారీ చేయాలని, దానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపాలని జల్ శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. 1500 టీఎంసీల నీటితో కోటిన్నర ఎకరాలకు నీరు అందుతుందని.. ఆ తర్వాత ఏపీ చేప్టటే ప్రాజెక్టుల అనుమతుల ప్రక్రియను పరిశీలిస్తే తమకు ఎటువంటి అభ్యంతరం లేదన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న ప్రాజెక్టులకు అనుమతుల ప్రక్రియలో సత్వరం స్పందిస్తూ తెలంగాణ ప్రాజెక్టుల విషయంలో మాత్రం అలసత్వం ప్రదర్శించడం తగదని జల్ శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ వైఖరితో ఇరు రాష్ట్రాల మధ్య పలు అపోహలు, ఇబ్బందికర పరిస్థితులు తలెత్తుతున్నాయన్నారు. పాలమూరు-రంగారెడ్డి, సమ్మక్క-సారక్క, తుమ్మిడిహెట్టి ప్రాజెక్టులకు నీటి కేటాయింపులతో పాటు అన్ని రకాల అనుమతులు వెంటనే మంజూరు చేయాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. గంగా, యమునా నదుల ప్రక్షాళనకు నిధులిచ్చినట్లే మూసీ పునరుజ్జీవనానికి నిధులు కేటాయించాలని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రితో సమావేశం అనంతరం రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకరులతో మాట్లాడారు. సుదీర్ఘంగా సాగిన సమావేశంలో తమ విజ్ఞప్తులకు కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని వెల్లడించారు. బనకచర్లకు సంబంధించిన డీపీఆర్ తమకు అందలేదని కేంద్ర మంత్రి తెలిపారని... త్వరలోనే ఎపెక్స్ కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తామని హామీ ఇచ్చారని రాష్ట్ర మంత్రి ఉత్తమ్ తెలిపారు. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ నీటి పారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్ రాజ్, రాష్ట్ర నీటి పారుదల శాఖ ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, కేంద్ర ప్రాయోజిత ప్రాజెక్టుల సమన్వయ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు.

## సాగు యోగ్యమైన భూములన్నింటికి రైతు భరోసా

-మొదటిపేజీ తరువాయి

రూ.6,404 కోట్లు విడుదల చేసినట్లు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. ఎకరాలతో సంబంధం లేకుండా సాగు యోగ్యమైన అన్ని భూములకు రైతు భరోసా సాయం అందిస్తామని చెప్పారు.

## నీళ్ల విషయంలో రేవంత్‌రెడ్డికి బాధ్యతలేదు..

-మొదటిపేజీ తరువాయి

విషయంలో రేవంత్‌రెడ్డిది బాధ్యతారాహిత్యమేనని మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి లెక్క తాము అడ్డదారిలో రాలేదు.. ఉద్యమం నుంచి వచ్చిన వాళ్లమని స్పష్టం చేశారు. రేవంత్‌రెడ్డి ఏపీ బనకచర్ల ప్రాజెక్ట్‌కి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని ఆరోపించారు. అఖిలపక్షా ఎంపీల సమావేశం పెట్టింది బనకచర్లను ఆపటానికా, కట్టుకోమని చెప్పటానికా అని ప్రశ్నించారు. గురువారం తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి హరీష్‌రావు మీడియాతో చిట్‌చాట్ చేశారు. గోదావరిలో 1000, కృష్టాలో 500 టీఎంసీలు ఇచ్చి మిగిలిన నీటిని ఆంధ్రప్రదేశ్ తీసుకెళ్లమని చెప్పటానికి రేవంత్‌రెడ్డి ఎవరని మాజీ మంత్రి హరీష్‌రావు నిలదీశారు. గోదావరి, కృష్ణా నీళ్లను ఏపీ వాడుకోమని ఎలా చెబుతారని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి ఆంధ్రప్రదేశ్‌కి దాసోహం అయ్యారని విమర్శించారు. నల్లమల ఏ జిల్లాల్లో ఉందో కూడా రేవంత్‌రెడ్డికి తెలియదని ఎద్దేవా చేశారు. గోదావరి, కృష్ణా బేసిన్‌ల మీద బేసిక్ నాలెడ్జ్ కూడా రేవంత్‌రెడ్డికి లేదని విమర్శించారు. ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలంగాణ పరువు తీశారని ధ్వజమెత్తారు. దేవాదుల ఏ బేసిన్‌లో ఉందో స్కూల్ పిల్లాడిని అడిగినా చెబుతాడని.. ఈ మాత్రం కూడా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి తెలియదా అని ప్రశ్నల వర్షం కురిపించారు. బనకచర్ల ఏ బేసిన్‌లో ఉందని రేవంత్‌రెడ్డి అధికారులను అడగటం సిగ్గుచేటని అన్నారు. రేవంత్‌రెడ్డి తెలికగా అబద్దాలు ఆడుతున్నారని ఫైర్ అయ్యారు మాజీ మంత్రి హరీష్‌రావు. ఉద్యమం చేయలేదు కాబట్టే.. రేవంత్‌రెడ్డికి నీటి విలువ తెలియదని మాజీ మంత్రి హరీష్‌రావు విమర్శించారు. పోతిరెడ్డిపాడుకు వ్యతిరేకంగా ఆరుమంత్రి పదవులకు రాజీనామా చేసిన చరిత్ర తమదని ఉద్ఘాటించారు. జగన్‌తో కేసీఆర్ మాట్లాడిన మాటలను రేవంత్‌రెడ్డి వక్రీకరించారని మండిపడ్డారు. నదీ మార్గం నుంచే నీళ్లు తేవాలని జగన్‌తో కేసీఆర్ చెప్పారని గుర్తుచేశారు. రెండు తెలుగు రాష్ట్రాలకు మేలు జరిగేలా మాట్లాడుకోవాలని మాత్రమే గతంలో కేసీఆర్ అన్నారని తెలిపారు. ఇరు రాష్ట్రాలకు ఉపయోగపడేలా ప్రణాళికలను రచించుకోవాలని మాత్రమే జగన్‌తో కేసీఆర్ చెప్పారని గుర్తుచేశారు. సముద్రంలో కలుస్తున్న 3వేల టీఎంసీల్లో తెలంగాణకు 1950 టీఎంసీలు కావాలని కేసీఆర్ డిమాండ్ చేశారని అన్నారు. సముద్రంలో కలిసే నీటిని ఆంధ్రప్రదేశ్ తీసుకోవాలని కేసీఆర్ ఎక్కడ చెప్పలేదని తేల్చిచెప్పారు మాజీ మంత్రి హరీష్‌రావు. తెలంగాణ అంగీకారం లేకుండా నీటిని తీసుకెళ్తామంటే తాము ఒప్పుకోమని కేసీఆర్ స్పష్టం చేశారని మాజీ మంత్రి హరీష్‌రావు తెలిపారు. వైఎస్ పెట్టిన జలయజ్ఞాన్ని ధనయజ్ఞం అని రేవంత్‌రెడ్డి గతంలో అనలేదా అని ప్రశ్నించారు. 19నెలల్లో ఒక్క ప్రాజెక్ట్ కూడా రేవంత్‌రెడ్డి ఎందుకు పూర్తి చేయలేదని నిలదీశారు. తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ ఒక్కటయ్యాయని ఆరోపించారు. రెండు జాతీయ పార్టీలు బీఆర్ఎస్‌ను ఇబ్బంది పెడుతున్నాయని ధ్వజమెత్తారు. రేవంత్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి వైఫల్యంతోనే ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్ట్ కుప్పకూలిందని ఆక్షేపించారు. తెలంగాణ హక్కుల కోసం చిత్తశుద్ధితో పోరాడితే రేవంత్ ప్రభుత్వానికి సహకరిస్తామని..లేకపోతే రైతుల పక్షాన సుప్రీంకోర్టుకు వెళ్తామని హరీష్‌రావు స్పష్టం చేశారు.

## రాహుల్ ఒత్తిడితోనే కేంద్రం కులగణనకు అంగీకరించింది



**హైదరాబాద్:** రాబోయే తరానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ దిక్సూచి అని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆయన ఒత్తిడి మేరకే కేంద్ర ప్రభుత్వం కులగణనకు అంగీకరించి గెజిట్ విడుదల చేసిందని చెప్పారు. రాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా గాంధీభవన్‌లో వేడుకలు నిర్వహించారు. మరో మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఎంపీ అనిల్‌కుమార్‌తో కలిసి పొన్నం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడారు. రాహుల్‌గాంధీ ఆలోచన మేరకే కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం తెలంగాణలో సీఎం రేవంత్‌రెడ్డి సర్కారు కులగణన చేసిందని పొన్నం అన్నారు. అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ దేశ ప్రజల కోసం కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీలో మాత్రమే బడుగు, బలహీనవర్గాలకు న్యాయం జరుగుతుందని చెప్పారు. బలహీనవర్గాలకు చెందిన మంత్రిగా పొన్నం, పీసీసీ అధ్యక్షుడిగా మహేశ్‌కుమార్ గౌడ్, దళిత మంత్రిగా తాను నిదర్శనమన్నారు. సామాజిక న్యాయంలో భాగంగా సామాన్య కార్యకర్త నుంచి మంత్రినయ్యానని చెప్పారు. మంత్రిగా రాహుల్‌గాంధీ పుట్టినరోజు వేడుకలకు హాజరుకావడం ఆనందంగా ఉందన్నారు.

## నటి రమ్యశ్రీపై దాడి

**హైదరాబాద్ :** టాలీవుడ్ నటి రమ్యశ్రీ, ఆమె సోదరుడిపై హైదరాబాదులో దాడి జరిగింది. సంధ్యా కన్వెన్షన్ పక్కన ఉన్న ఎఫ్సీఐ కాలనీ లేఔట్ కు సంబంధించి హైడ్రా మార్కింగ్ చేయడం వావాదానికి దారితీసింది. హైడ్రా అ ధికారులు మార్కింగ్ చేస్తుండగా వీడియో తీసిన రమ్యశ్రీ, ఆమె సోదరుడు ప్రశాంతపై దాడి జరిగింది. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో రహదారిని అనుకుని ఉన్న ఫర్టిలైజర్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఎంప్లాయిస్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లేఔట్ లో సంధ్య కన్వెన్షన్ ఆక్రమణలను హైడ్రా అధికారులు నెల రోజుల కిందట తొలగించారు. పర్మిషన్ లేకుండా నిర్మించిన ఒక మినీ హాల్ రెండు షెడ్లు, కొన్ని గదులను హైడ్రా కూల్చివేసింది. అయితే సంధ్య కన్వెన్షన్ ఓనర్ శ్రీధర్ రావు ఎఫ్ సి ఐ లేఔట్ లో రోడ్లు పార్కుల ఆనవాళ్లు లేకుండా చేశారని ప్లాట్ యజమానులు హైడ్రా కమిషనర్ రంగనాథ్ దృష్టికి తీసుకెళ్లారు.ప్లాట్ యజమానుల వినతి మేరకు శేరిలింగంపల్లి టౌన్ ప్లానింగ్ అధికారులు, హైడ్రా అధికారులు మంగళవారం నాడు ఎఫ్‌సీఐ లేఔట్లలో రహదారుల గుర్తింపు పనులు చేపట్టారు. లైన్లు మార్కింగ్ చేస్తుండగా లేఔట్‌లో ఓ ప్లాట్ యజమాని అయిన రమ్యశ్రీ, ఆమె సోదరుడు ప్రశాంత్‌తో కలిసి తమ ఫోన్లో వీడియో తీశారు. అనంతరం మధ్యాహ్నం లంచ్‌కు వెళ్తున్న సమయంలో రమ్యశ్రీ, ఆమె సోదరుడ్ని కొందరు అడ్డుకున్నారు. వీడియోలు ఎందుకు తీశారంటూ వారి వద్ద ఉన్న ఫోన్ లాక్కునేందుకు చూడగా, అడ్డుకున్న ప్రశాంత్‌ను నిందితులు కొట్టారు. ఏ తప్పు లేకున్నా తమపై దాడి చేసిన సంధ్య కన్వెన్షన్ యజమాని శ్రీధర్‌రావు అనుచరులపై చర్యలు తీసుకోవాలి గచ్చిబౌలి పోలీసులకు నటి రమ్యశ్రీ ఫిర్యాదు చేశారు. వీరి మధ్య గొడవపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించారు. పోలీసులు బందోబస్తు నడుమ అధికారులు లేఔట్ రోడ్ల మార్కింగ్ చేశారని, అధికారుల సమక్షంలో గొడవ జరగలేదని తెలిపారు.

# కలహాల కమలం?

-మొదటిపేజీ తరువాయి

రోజుకొక ప్రజా ప్రతినిధి అందుబాటులో ఉంటున్నారు. ఇక్కడి వరకు అంతా బాగానే ఉంది. కానీ బీజేపీ తల పెట్టిన ఈ కార్యక్రమంపై ఇప్పుడు అనేక విమర్శలు వస్తున్నాయట. గాంధీభవన్ వేదికగా ప్రజలకు అందుబాటులో ఓ మంత్రి. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన మంత్రులతో ముఖాముఖి సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతుంది. ప్రజా సమస్యలను తీర్చేందుకు వారంలో ఓ మంత్రి గాంధీభవన్ వేదికగా ప్రజలకు అందుబాటులో ఉంటూ, ఫిర్యాదులను స్వీకరిస్తున్నారు. వీలైన సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. అంతే కాదు తాజా ప్రజాప్రతినిధులతో పాటు, పార్టీ కీలక ప్రతినిధులు సైతం ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా రేవంత్ సర్కార్ ప్లాన్ చేస్తోంది. మరోవైపు పూలే భవన్ వేదికగా వారంలో రెండు రోజులు అంటే.. మంగళవారం, శుక్రవారం ప్రజా దర్బార్ నిర్వహిస్తూ ప్రజా సమస్యలపై ఫోకస్ చేస్తున్నారు. ఇప్పుడు బీజేపీపై వస్తున్న విమర్శలు ఏంటంటే.. కాంగ్రెస్ ప్రభుత్వం, పార్టీ చేస్తున్న కార్యక్రమాన్ని.. బీజేపీ కాపీ చేస్తోందని విమర్శిస్తున్నారు ఆ పార్టీ నేతలు. బీజేపీ భరోసాకు ప్రజలే కరువయ్యారనే చర్చ. అంతేకాదు బీజేపీ భరోసాకు ప్రజలే కరువయ్యారనే చర్చ మొదలైందట. ఫిర్యాదులు ఇచ్చేందుకు ప్రజలు బీజేపీ పార్టీ ఆఫీస్ మెట్లు ఎక్కడం లేదనే టాక్ వినిపిస్తోంది. రోజుకొక ప్రతినిధి పార్టీ కార్యాలయానికి చేస్తూ వెళ్తున్నారు. ఎన్ని ఫిర్యాదులు వచ్చాయో చెప్పలేని పరిస్థితుల్లో నాయకత్వం ఉందనే గుసగుసలు వినిపిస్తున్నాయట. తెలంగాణలోని అన్ని జిల్లాల నుంచి రైతులు, కార్మికులు, వివిధ వర్గాల నుంచి వేలాదిగా ఫిర్యాదులు వస్తున్నాయి అంటూ బుకాయింపులు తప్పితే బీజేపీ చేపట్టిన భరోసాలో ప్రజలు, ప్రజా సమస్యలపై ఫిర్యాదులు లేవనే కామెంట్లు ఇటు పొలిటికల్ సర్కిల్లో.. అటు కాంగ్రెస్ సర్కిల్లో వినిపిస్తున్నాయట. రియల్ ఎస్టేట్ దందాలకు సంబంధించిన సెటిల్‌మెంట్ అంశాలే ఎక్కువనే చర్చ. బీజేపీ భరోసా కార్యక్రమాన్ని ప్రారంభించింది రెండు వారాలు గడుస్తోంది. ఇందులో ప్రజా సమస్యలు కాకుండా రియల్ ఎస్టేట్ దందాలకు సంబంధించిన సెటిల్ మెంట్ అంశాలే ఎక్కువగా వస్తున్నాయనే గుసగుసలు వినిపిస్తున్నాయి. అంతేకాదు గత బీఆర్ఎస్ పార్టీ చేసిన ఆగడాలు మినహాయిస్తే? ప్రజా పాలనపై బీజేపీ తలపెట్టిన భరోసా కార్యక్రమానికి ఎలాంటి ఫిర్యాదులు ఇప్పటి వరకు రాకపోవడం ఆ పార్టీలో చర్చనీయాంశంగా మారిందట. కాంగ్రెస్ పాలనపై పొద్దున లేస్తే దుమ్మెత్తి పోయడమే పనిగా పెట్టుకున్న బీజేపీ నేతలకు ప్రజా పాలనపై క్లారిటీ వచ్చిందనే విమర్శలు కాంగ్రెస్ నుంచి వినిపిస్తున్నాయి. ముగియనున్న జీహెచ్‌ఎంసీ కౌన్సిల్ గడువు. త్వరలోనే స్థానిక సంస్థల



ఎన్నికలు రాబోతున్నాయి. అంతేకాదు 9 నెలల్లో జీహెచ్‌ఎంసీ కౌన్సిల్ గడువు కూడా ముగియనుండటంతో బీజేపీ రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పార్టీ సంస్థాగత బలం పెంచుకోవడానికి వ్యూహాలు పన్నుతోంది. పార్టీ కార్పొరేటర్లు ఉన్న డివిజన్లలో వారిని, కార్పొరేటర్లు లేని చోట డివిజన్ స్థాయి నాయకులు కాస్త ముందు నుంచే ప్రజల్లోకి వెళ్లాలని పార్టీ ఆదేశించినట్లు కాషాయ శ్రేణులు చెబుతున్నాయి. అందుకే కొత్త కొత్త కార్యక్రమాలతో ప్రజల్లో ఉండాలని చూస్తోంది. 2020లో జరిగిన గ్రేటర్ ఎన్నికల్లో 40కి పైగా సీట్లు సాధించిన బీజేపీ, మజ్లిస్ పార్టీకి ప్రత్యామ్నాయంగా ఎదిగేందుకు వ్యూహం రచిస్తున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే హైదరాబాద్ ప్రజలను అకట్టుకునేందుకు జీహెచ్‌ఎంసీ లోకల్ బాడీ ఎమ్మెల్సీ స్థానానికి పోటీ చేసి, హైదరాబాద్‌లో ఎంఐఎంను టార్గెట్ చేస్తూ హిందుత్వ ఎజెండాను సమర్థంగా వినిపించిందని, భవిష్యత్తులో తమకు కావలసిన మైలేజీని పెంచుకుందంటున్నారు. నేతల మధ్య అంతర్గత కుమ్ములాటలే మైనస్. తెలంగాణలో సంస్థాగతంగాపార్టీ బలోపేతమే లక్ష్యంగా కాషాయ పార్టీ అడుగులు వేస్తోంది. ఎమ్మెల్సీ ఎన్నికల జోష్‌ను కంటిన్యూ చేయాలనే ఆలోచనలో అధిష్టాన పెద్దలు ప్రణాళికలకు పదును పెడుతున్నారంట. కానీ రాష్ట్ర నేతల వ్యవహారం మాత్రం అందుకు భిన్నంగా కనిపిస్తుండటంతో అధిష్టానం తలలు పట్టుకుంటుందంటున్నారు.పార్టీలో ఉన్న నేతల మధ్య అంతర్గత కుమ్ములాటలు పార్టీ ఎదుగుదలకు మైనస్ అవుతున్నాయనే టాక్ వినిపిస్తోంది. వీటన్నింటిని కవర్ చేస్తూ కొత్త కొత్త కార్యక్రమాలను డిజైన్ చేస్తోంది కమలం పార్టీ. 11 ఏళ్ల పాలనపై ప్రజల్లోకి వెళ్లాలని బీజేపీ భావిస్తోంది. వరుసగా మూడుసార్లు అధికారంలోకి వచ్చి హ్యాట్రిక్ కొట్టడంతో పాటు ఈ 11 ఏళ్లలో తెలంగాణ అభివృద్ధికి కేటాయించిన నిధులు వంటి వివరాలను ప్రజలకు వివరించేందుకు కాషాయ దళం సిద్ధమవుతోంది. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిధులు, పథకాలపై చర్చలు. వికసిత్ భారత్ లక్ష్యానికి 11 ఏండ్లు అంటూ ప్రజల్లో మమేకం అయ్యేందుకు కసరత్తులు చేస్తున్నారు ఆ పార్టీ నేతలు. మరోవైపు తెలంగాణలో 8 ఎంపీ, 8 ఎమ్మెల్యేలు, 3 ఎమ్మెల్సీ లను కైవసం చేసుకున్న కాషాయా పార్టీ పూర్తి స్థాయిలో రాబోయే సమరానికి గ్రౌండ్ ప్రిపేర్ చేసుకుంటుంది. గెలిచిన వారంతా కూడా తమ తమ అసెంబ్లీ, పార్లమెంట్ సెగ్మెంట్ లకు తీసుకొచ్చిన నిధుల వివరాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంపై దృష్టిసారిస్తున్నారు. అందుకు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇటు రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలతో పాటు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్నా నిధులు, సంక్షేమ పథకాలపై మరిన్ని కార్యక్రమాలు చేపట్టి ప్రజల్లోకి విస్తృతంగా చొచ్చుకెళ్లి పార్టీకి మైలేజ్ వచ్చేలా ప్లాన్ చేస్తున్నారు. ప్రతి గ్రామానికి ఏమిచ్చాం? ఎంత మేరకు నిధులు కేటాయించామనే వివరాలు వారికి వివరించేలా బీజేపీ ప్రణాళికలు చేపడుతోందనీ పార్టీ వర్గాలు చెప్పుకొస్తున్నాయి. మొత్తానికి ఇటు తెలంగాణలో బీజేపీ భరోసా, అటు 11 ఏళ్ల మోడీ పాలనా భరోసా రాష్ట్ర బీజేపీకి ఏ విధంగా సహకరిస్తాయి అనేది చూడాలి.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020, Telangana. **Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: TELTEL/2000/00272. E-mail :** voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.